రాజశేఖర ప్రస్థానం

రాజశేఖర ప్రస్థానం



ఈవారం ప్రచురణ

విషయసూచిక

రాజన్నకో నూలుపోగు	5
ఇంటిపేరు - చిన్నకథ	7
రాజకీయ ప్రస్థానం	14
పాలనా ప్రస్థానం	18
ప్రతి ఒక్కరి ముఖంలో నవ్వు చూడాలి	23
ఎదిగిన కొద్ది ఒదుగుదాం . . .	28
హరితాంధ్రప్రదేశ్‌కు బాటలు	31
జీవితంలో వెలుగురేఖ - ఇందిరమ్మ	36
పావలా ప్రభంజనం	41
అభయ హస్తం	46
అందరికీ ఆరోగ్యం - రాష్ట్రం సుభిక్షం	52
రెండు రూపాయల కిలో బియ్యం	58
రాజీవుని బాటలో . . .	63
రాజీవ్ నగరబాట	67
రైతన్నలో విరిసిన చైతన్యం	72
పనికి హామీ - బతుకుకు ధీమా	75
పెట్టుబడిదారుల తుది మిజిలీ ఆంధ్రప్రదేశ్	81
భూ యజ్ఞం	84
భూభారతి	87

అడవి బిడ్డలకు భూ హక్కు	92
రాష్ట్రం సిగలో ధవళ కుసుమం	96
అర్చకుల ఆవేదనకు తెర	102
తెలుగు చిత్ర పరిశ్రమకు వై.యస్. సేవలు	104
ఎన్.డి.ఏ.లో రైతు వాణి	107
అగ్ర రాజ్యాధినేతకు హైదరాబాద్ ఆతిథ్యం	112
శాసన మండలి పునరుద్ధరణ	115
రాష్ట్ర శాసనసభ స్వర్ణోత్సవాలు	118
ఆంధ్రప్రదేశ్ స్వర్ణోత్సవాలు	122
ఏడిబి సమావేశాలకు హైదరాబాద్ వేదిక	125
ప్రవాసీ భారతీయ దివస్	129
వై.యస్. చెప్పిన అభివృద్ధి మంత్రం	132
కలెక్టర్లకు మార్గదర్శనం	136
డిస్టింక్షన్‌కి దిశా నిర్దేశం	140
బెస్ట్ ఛీఫ్ మినిస్టర్	144
ఇంకా సాధించాలన్న తపన	147
ప్రపంచ వ్యవసాయ సదస్సులో వై.యస్. వాణి	150
అసెంబ్లీలో చివరి ప్రసంగం	160
మీడియా మిత్రుడు	163

రాజన్నకో నూలు పోగు!

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే నాయకుడిని జన బాహుళ్యం శాశ్వతంగా గుర్తుంచుకుంటుంది. ప్రజాభిమానం మూట గట్టుకుని మరెన్నో ప్రజా ప్రయోజనకర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి 'రచ్చబండ' కు బయలు దేరిన మహానేత తిరిగిరాని లోకానికి తరలి వెళ్లిపోయినా, ఆయన మార్గదర్శకం వహించి రూపొందించిన పథకాలు, పాలసీలు ఆయనను గుర్తు చేస్తూనే ఉంటాయి. ఎవరు పాలనా పగ్గాలు చేపట్టినా, వేరెవరు 'పాలసీ మేకర్స్' అయినా దివంగత ముఖ్యమంత్రి, దార్శనికుడు, హరితాంధ్రప్రదేశ్ రూపశిల్పి, జలయజ్ఞ ప్రదాత డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి రూపొందించి, అమలు చేసిన ప్రజానేత పాలసీలను పక్కన పెట్టే సాహసం చేయలేదు. తాను ఉన్నా లేకపోయినా ప్రజల శ్రేయస్సు కోసం తాను రూపొందించిన 'జనహిత ప్రణాళిక' లు శాశ్వతంగా అమలు చేయడానికి, బంగారు బాట పరచిన డాక్టర్ వై.యస్.కు ఎలా నివాళి ఇవ్వగలం.

నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన నాయకుడికి, ప్రజల మనసెరిగి మెలిగే మహానేతగా ఆవిర్భవించిన ప్రజా నాయకుడికి, నిస్వార్థ, ప్రజా సేవకుడు, నిప్పును సైతం ప్రశ్నించే నిజాయితీకి మారుపేరైన మన వై.యస్.కు ఎలా అంజలి ఘటించాలి.

జీవితంలో ప్రతి అడుగు ఇతరులకు మార్గాన్ని బోధించే ప్రబోధకుడికి ఏమిచ్చి రుణం తీర్చగలం? రాజశేఖరుడి రుణం తీర్చుకో లేనిది.... ఉడుతా భక్తిగా, రాజన్నకో నూలు పోగులా.. ఈ అక్షర ఆణిముత్యాలను డాక్టర్ వై.యస్. స్మృత్యర్థం..

రాజకీయ సామాజికార్థిక వారపత్రికగా తెలుగుపాఠక జన హృదయంలో పదిలంగా ఉన్న 'ఈవారం' జనవార్త అర్పిస్తోంది.

వివిధ సందర్భాలలో డాక్టర్ వై.యస్. చేసిన ప్రసంగాలు వ్యాఖ్యలను సాక్షి టివిలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న సీనియర్ పాత్రికేయులు బి.ఎస్.రామకృష్ణ సంకలనం చేసి 'రాజశేఖర ప్రస్థానం' పేరిట రూపొందించిన ఈ అమూల్యమైన అక్షర నివాళి దివంగత మహానేత సేవల్ని కొనియాడడానికి మాత్రం కాదు, భావితరాలకు డాక్టర్ వై.యస్.ఆలోచనల్ని అమృతతుల్యంగా అందించడమే ఈ వారం ఉద్దేశం.

మనిషి జీవితాన్ని
అనుభవిస్తే అది
వినోదాంత నాటకం;
జీవితం మనిషిని
కబళించి, ఆనందిస్తే
అది విషాదాంత
నాటకం...

'ఆధ్యాత్మిక ఆణిముత్యాలు' పుస్తకంలో ఈ మాటలు చెప్పిన 'శ్రీరామ్', అదే అక్షర కరదీపికలో వై.యస్. అభిమానులు కోసమే అన్నట్టుగా మరో చోట అక్షరీకరించారు.....

కన్నీళ్లు మన జీవన
కమలం పైన ఉన్న
మంచు బిందువులు... అన్నారు 'శ్రీరామ్'.

ఆ మంచు బిందువులు కరిగిపోయినా, దివంగత నేత మహా వాక్కులు మనకు మన కర్తవ్యాన్ని ఎప్పుడూ, గుర్తు చేస్తూనే ఉంటాయి. 'హరితాంధ్రప్రదేశ్' ఆవిర్భావానికి వారు జలం ఒక యజ్ఞంగా మారి రాజన్న రైతన్న కోసం చేసిన కృషిని గుర్తు చేస్తూ ఉంటుంది. రైతు రారాజు కావాలన్న రాజన్న కల నెరవేరే రోజు కోసం ఎదురు చూద్దాం....

-కె. సత్యనారాయణ
ఎడిటర్,
'ఈవారం' వారపత్రిక

మార్చి, 2010
హైదరాబాద్

ఇంటి పేరు- చిన్న కథ

పంథొమ్మిదో శతాబ్ది చివరి రోజుల్లో కడప జిల్లా పులివెందుల తాలుకా బలపనూరు గ్రామంలో శ్రీ యెడుగూరి పుల్లారెడ్డి కుటుంబం ఉండేది. వీరి ఇల్లు ఒక సందులో ఉండేది. అక్కడికి వచ్చే వారంతా సందింట్లో ఉన్న ఇళ్లని గుర్తులు చెప్పేవారు. వ్యవహారంలో ఇదే సందింటి కాస్త ఇంటిపేరులోకి వచ్చింది. క్రమంగా వారి ఇంటిపేరు యెడుగూరు సందింటిగా మారిపోయింది.

1949 జులై 8న కడపజిల్లా బలపనూరులో శ్రీ రాజారెడ్డి, శ్రీమతి జయమ్మ దంపతులకు జన్మించిన డాక్టర్ రాజశేఖరరెడ్డి ఆరుగురు సంతానంలో రెండోవారు. చిన్ననాటినుండే నాయకత్వ లక్షణాలను కనబరిచిన డాక్టర్ వై.యస్. ప్రజాసేవ చేయాల్సిన ఆవశ్యకతను ఆనాడే గుర్తించారు.

విద్యాభ్యాసం

పులివెందులలో వెంకటప్ప ప్రాథమిక పాఠశాలలో ఎనిమిదో తరగతి వరకు చదువుకున్నారు వై.యస్. ఆ తర్వాత కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో మిషన్ హైస్కూల్లో విద్యాభ్యాసం పూర్తిచేశారు. విజయవాడ లయోలా కాలేజీలో పీయూసి చదివిన శ్రీ రాజశేఖరరెడ్డి మెడిసిన్ చదవాలని అభిలషించారు. కాలేజీలో సీటు వచ్చినా... మెడిసిన్ చదివేందుకు అవసరమైన వయసు చాలకపోవడంతో బళ్లారిలోనే బిఎస్సీలో చేరారు. ఏడాది తర్వాత మళ్లీ తనకిష్టమైన మెడిసిన్‌లో చేరారు. గుల్బర్గాలోని ఎమ్మార్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదివారు. ఆ తర్వాత ఎస్వీ మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్ పూర్తి చేశారు.

టీచర్ ప్రభావమే అధికం

వై.యస్. బాల్యంలో ఉన్నప్పుడు శ్రీ రాజారెడ్డి గారు ఇతర పనులపై బిజీగా ఉండేవారు. దీంతో చదువు కోసం వై.యస్. తన టీచర్ వెంకటప్పగారి ఇంట్లో ఉండేవారు. రాజశేఖరరెడ్డి గారి జీవితంపై

ఎక్కువ ప్రభావం చూపింది టీచర్ శ్రీ వెంకటప్పగారే. జీవితంలో చదువొక్కటే ముఖ్యం కాదని, చక్కటి వ్యక్తిత్వమే జీవితానికి అవసరమని వై.యస్. మనసులో బలంగా నాటిన గొప్ప మనిషి టీచర్ శ్రీ వెంకటప్ప. డాక్టర్ రాజశేఖరరెడ్డిగారి వ్యక్తిత్వంపై బలమైన ముద్ర వేసిన శ్రీ వెంకటప్ప... వై.యస్. వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో అపారమైన కృషి చేశారు. మాట తప్పని మనిషిగా, మడమ తిప్పని వ్యక్తిగా అనతి కాలంలో డాక్టర్ వై.యస్. ఎదగడంపై శ్రీ వెంకటప్ప సూచనలే ఎక్కువ.

తొలి ప్రస్థానం

బళ్లారిలో మెడిసిన్ పూర్తి చేసిన తర్వాత డాక్టర్ వై.యస్. కొంతకాలం మిషనరీ ఆస్పత్రిలో వైద్యునిగా పనిచేశారు. తర్వాత పులివెందులలో తండ్రి పేరిట ఆస్పత్రిని ప్రారంభించారు. వచ్చిన ఏ రోగి దగ్గర డబ్బులు తీసుకునేవారు కాదు. ఉచితంగా వైద్యం చేయడంతోపాటు తన

వ్యక్తిగత ప్రస్థానం

పూర్తిపేరు	:	యెడుగూరి సందింటి రాజశేఖరరెడ్డి
తల్లితండ్రులు	:	రాజారెడ్డి, జయమ్మ
జననం	:	8 జులై, 1949
మరణం	:	2 సెప్టెంబర్, 2009
జన్మస్థలం	:	కడప జిల్లా, సింహాద్రిపురం మండలం, బలపనూరు
సోదరులు	:	జార్జిరెడ్డి, వివేకానందరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి
సోదరి	:	విమలమ్మ
వివాహం	:	9 ఫిబ్రవరి, 1972
సతీమణి	:	విజయలక్ష్మి
పిల్లలు	:	కుమారుడు జగన్మోహన్‌రెడ్డి, కుమార్తె షర్మిల

దగ్గరున్న మందులు కూడా ఇచ్చేవారు. డాక్టర్ వై.యస్. హస్తవాసి మంచిదని పేరు రావడంతో పెద్ద ఎత్తున ప్రజలు రాజారెడ్డి ఆస్పత్రికి వచ్చేవారు. ఆరోగ్యానికి పరిశుభ్రత ఎంతో మంచిదని తరచుగా చెప్పే డాక్టర్ వై.యస్. ఆస్పత్రిలో ఎవరైనా పొగతాగితే మందలించేవారు.



వ్యక్తిగత అభిరుచులు

డాక్టర్ వై.యస్. అంటేనే గుర్తుకొచ్చేవి... తెలుగు తీవీ ఉట్టిపడే పంచెకట్టు. నగుమోము చేసే కనికట్టు. రాజకీయాల్లో విశ్వసనీయత ఎంతో ముఖ్యమని చెప్పే డాక్టర్ వై.యస్... మెడిసిన్ చదివినా... పల్లెలంటే ప్రాణమిచ్చేవారు. వ్యవసాయమన్నా.. పాడి పరిశ్రమలన్నా ఎంతో ఆసక్తి చూపేవారు. ఎంత బిజీగా ఉన్నా... తోటల పెంపకంలో కొంత సమయం వెచ్చించేవారు. ఇక డాక్టర్ వై.యస్.కున్న మరో ఆసక్తి క్రీడలు. ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఎంతో ఉపయుక్తమన్నది ఆయన నిశ్చితాభిప్రాయం.

ఆరోగ్యమే మహాభాగ్యం

60 ఏళ్లు వచ్చినా... ఆయనలో వయస్సు పైబడిన లక్షణాలు డాక్టర్ వై.యస్.లో ఏమాత్రం కనిపించేవి కావు. ఎప్పుడూ చిరునవ్వుతో ఉండే డాక్టర్ వై.యస్. ఆరోగ్య నియమాలు చక్కగా పాటించేవారు. క్రమం తప్పకుండా ట్రెడ్‌మిల్‌పై వాకింగ్‌తోపాటు ఇతరత్రా వ్యాయామాలు, యోగా ఆసనాలు రెగ్యులర్‌గా చేసేవారు. కాలేజీ రోజుల నుంచి బాడీ బిల్డింగ్ చేసేవారు. బహుశా ఈ స్ఫూర్తే ఆయనలో పట్టుదలను పెంచిందేమో. తలపెట్టిన ఏ పనిని కూడా పూర్తి చేయకుండా వదలని గొప్ప వ్యక్తిత్వం ఆయనది.

డాక్టర్ వై.యస్. వ్యక్తిగత విషయాల్లో చాలా ఖచ్చితంగా ఉండేవారు. సమయానికి భోజనం చేసే అలవాటు ఆయనది. పైగా మితాహారి. అల్పాహారంగా ఆయన కీరా దోసముక్కలే తీసుకునేవారు. తాను తినే సమయంలో ఎవరైనా వస్తే వాటిని తినిపించి ఆరోగ్యానికి మంచిదని చెప్పేవారు. తన వద్దకు వచ్చే నేతలు, ఎమ్మెల్యేలు ఎవరైనా లావుగా



కనిపిస్తే... తగ్గమని సలహాలిచ్చేవారు. పరిశుభ్రత విషయంలో పట్టింపు ఉన్న వ్యక్తి డాక్టర్ వై.యస్.ఆర్. ఏ పర్యటనకు వెళ్లినా... తన బట్టలను తానే ఇస్త్రీ చేసినట్టుగా మడత వేసుకునేవారు.

ఆప్యాయత - అనురాగం



కుటుంబమంటే డాక్టర్ వై.యస్. కు ఎంతో ఆప్యాయత. రాజకీయంగా డాక్టర్ వై.యస్. ఏ స్థాయికి వెళ్లినా... కుటుంబ బాధ్యతలను ఎప్పుడూ మర్చిపోలేదు. తల్లిదండ్రులు, భార్యాపిల్లలు, బంధువుల పట్ల అపారమైన అనురాగాలుండేవి. ముఖ్యమంత్రిగా ఎంత బిజీగా ఉన్నా... భార్యాపిల్లలకు తప్పనిసరిగా కొంత సమయం కేటాయిస్తున్నానని ఆయనే స్వయంగా పలు సందర్భాల్లో అసెంబ్లీలో చెప్పారు. తన కూతురు షర్మిల అంటే డాక్టర్ వై.యస్.కు ప్రాణం. ఆమెకు షర్మిల అన్న పేరు పెట్టడానికి ఓ కారణముందంటారు. యువకుడిగా ఉన్నప్పుడు బాలీవుడ్ నటి షరిమ్లా ఠాగూర్ సినిమాలు చూసేవారట. అందుకే ఆమెకు షర్మిల అని పేరు పెట్టారు. ఇక తన మనవడికి తండ్రిపేరు రాజారెడ్డి అని పెట్టుకున్నారు. కుమారుడు జగన్ అంటే వల్లమాలిన ప్రేమ.

ఆహ్వానం చాలు...

పెళ్లిళ్లు, పేరంటాలు, శుభకార్యాలు... ఏ ఆహ్వానం అందినా హాజరవడం డాక్టర్ వై.యస్.కు తెలిసిన ఏకైక విషయం. తెలిసినవారు ఎవరు ఆహ్వానించినా... వీలు చూసుకుని హాజరు కావడం ఆయన ఆనవాయితీ. ఒక్కో రోజు మూడు, నాలుగు వివాహాలకు కూడా హాజరయిన సందర్భాలున్నాయి. ఎవరైనా

దగ్గరివాళ్లు, ఎమ్మెల్యేలు అనారోగ్యం పాలయినా... వెళ్లి పరామర్శించి వచ్చేవారు. సెప్టెంబర్ 2న కూడా చిత్తూరు జిల్లా రచ్చబండ కార్యక్రమంతో పాటు బాల్య స్నేహితుడి కుమార్తె వివాహానికి హాజరవుతానని హామీ ఇచ్చారు.

ఇష్టమైన తోట ఇడుపులపాయ

ఏ పని కోసమైనా కానీ కడప జిల్లాకు డాక్టర్ వై.యస్. వచ్చారంటే... ఇడుపుపాయలో నందడి మొదలయినట్టే. శేషాచల కొండల మధ్య లోయ ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించుకున్న వ్యవసాయక్షేత్రం డాక్టర్ వై.యస్. అభిరుచికి అద్దం పడుతుది.

1970లో శ్రీ రాజారెడ్డి దీన్ని నిర్మించారు. టేకు, ఎర్ర చందనం చెట్ల మధ్య డాక్టర్ వై.యస్. రోజుకు దాదాపు 18 కిలోమీటర్లు నడిచేవారు. ఈ స్ఫూర్తే ఆయన్ను చేవేళ్ళ నుంచి ఇచ్ఛాపురం వరకు మండుటెండల్లో నడిచేలా చేసింది. ఇడుపులపాయలోని చెట్లంటే వల్లమాలిన ప్రేమ డాక్టర్ వై.యస్.కు. వచ్చిన ప్రతిసారి చెట్లు ఎంత పెరిగాయో తెలుసుకునేవారు. ఆవుల క్షేమ సమాచారంపై వాకబు చేసేవారు. అందుకే ఎంతో ఇష్టమైన తోటలోనే ఆయన శాశ్వత నిద్రకు ఉపక్రమించారు. రోజంతా చిరాకుగా గడచినా... సాయంత్రానికి ఇంటికి వచ్చాక మనవలు, మనవరాండ్రతో ముచ్చట్లాడి ఆ అలసటను మరిచిపోయేవారు.

అమ్మంటే ఎంతో ప్రేమ

డాక్టర్ వై.యస్.కు తల్లి శ్రీమతి జయమ్మ అంటే వల్లమాలిన అభిమానం. కాలేజి రోజుల నుంచే స్నేహితుల ఫీజులు కడుతున్నప్పుడు తండ్రి పోలిక అనుకున్నారు శ్రీమతి జయమ్మ. వై.యస్.ను డాక్టర్‌గా చూడాలనుకున్న శ్రీమతి జయమ్మ... కొడుకు రాజకీయాల్లోకి వస్తానంటే ఒప్పుకోలేకపోయారు. అయితే అమ్మను ఆప్యాయంగా అనునయించిన డాక్టర్ వై.యస్... ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వెళ్లాలన్నది తన తాపత్రయమని, దానికి అమ్మగా నీ ఆశీస్సులు కావాలని కోరారు. కొడుకు ఆశయానికి కరిగిపోయిన శ్రీమతి జయమ్మ తర్వాత ప్రజల కోసం నేనున్నానంటు డాక్టర్ వై.యస్. కదులుతుంటే... మురిసిపోయారు. పాదయాత్ర సమయంలో డాక్టర్ వై.యస్.ను కలిసిన శ్రీమతి జయమ్మ... కాళ్లకు బొబ్బలు, ముఖం నల్లబడిపోవడాన్ని చూసి ఆందోళనకు గురయింది. ఎందుకురా నీకీ అవస్థలు అంటూ నచ్చచెప్పింది. మంచినీళ్ళ కోసం కిలోమీటర్ల నడిచే ఆడబిడ్డల కష్టం ముందు నా కష్టమెంత అంటూ నచ్చజెప్పారు డాక్టర్ వై.యస్.

'విజయ' రహస్యం

సహధర్మచారిణి శ్రీమతి విజయలక్ష్మి భర్త చాటు భార్య. డాక్టర్ వై.యస్.మహాప్రస్థానంలో ఆమె అందించిన సహకారం అపూర్వం. మెడిసిన్ పూర్తయ్యాక 1972లో వీరి వివాహం జరిగింది. డాక్టర్‌గా సేవలందించిన సమయంలోనే రాజకీయ అడుగులు వేశారు డాక్టర్ వై.యస్. భర్త మనోభీష్టం గమనించిన శ్రీమతి విజయలక్ష్మి ఇంటి బాధ్యతల్లో, అతిథి మర్యాదల్లో భర్తకు చేదోడువాదోడుగా నిలిచారు. డాక్టర్ వై.యస్.కు భార్య అంటే ఎంతో ప్రేమ. 'విజయమ్మ' అని ఆప్యాయంగా పిలుచుకునే డాక్టర్ వై.యస్... మహిళలకు సంబంధించిన పథకాల్లో ఆమె అభిప్రాయాన్ని తప్పకుండా తెలుసుకునేవారు.

మానవత్వమే డాక్టర్ వై.యస్. మతం

ఎక్కడ ఉన్నా... క్రిస్మస్‌కు మాత్రం డాక్టర్ వై.యస్. పులివెందులకు చేరుకుని కుటుంబంతో కలిసి ప్రార్థనలు నిర్వహించేవారు. ఆయన వ్యక్తిత్వంలో మతం కేవలం వ్యక్తిగతం. మానవత్వమే ఆయన పాటించే మతం.

ఓసారి అసెంబ్లీలో కుల ప్రస్తావన వచ్చినప్పుడు డాక్టర్ వై.యస్.అన్న మాటలివి. 'కులమా నాకెక్కడుంది...? కడప జిల్లాలో మొదటిసారిగా దళిత వర్గాలతో వియ్యమొందిన ఘనత మా కుటుంబానికి ఉంది. క్రిస్టియానిటీని స్వీకరించినందుకు సొంత ఊరు బలపనూరు, పులివెందులలో సామాజిక ఇబ్బందులు వచ్చినా చలించలేదు'.

స్పందించే హృదయం

ఎవరు కష్టాల్లో ఉన్నా... స్పందించే గుణమాయనిది. ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే ఆయన పాదయాత్రతో రాష్ట్రమంతటా పర్యటించారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎవరు ఏ కష్టమొచ్చిందని వచ్చినా... కాదనలేకపోయేవారు కాదు. ముఖ్యంగా వైద్యానికి సంబంధించి విపక్ష సభ్యులకు ఎన్నోసార్లు తన సహాయనిధి నుంచి నిధులు ఇప్పించారు. లక్ష వరకు పరిమితి ఉన్నా ఒక్కోసారి 5 లక్షల వరకు సాయాన్ని మంజూరు చేశారు. ఏడాదికి వంద కోట్ల రూపాయల వరకు ఈ పథకానికి వెచ్చించారు. గుండె జబ్బుతో బాధపడ్డ చిన్నారులను చూసిన డాక్టర్ వై.యస్. చలించిపోయారు. ఏకంగా 1500 మందికి పైగా చిన్నారులకు హృద్రోగ శస్త్ర చికిత్సలకు ప్రభుత్వపరంగా ఆర్థికసాయం అందించారు. అందులోంచి పుట్టిందే 'రాజీవ్ ఆరోగ్యశ్రీ'. రాష్ట్రంలో ఈ పథకం ఎంతటి ఘన విజయం సాధించిందో ఏ ఇంటిని అడిగినా చెబుతారు.

స్నేహమేరా జీవితం

స్నేహం, అనుబంధాలపై నిజాయితీ నాన్న వద్దే నేర్చుకున్నానని చెప్పే డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి దానికి ప్రాణమిస్తారు. ఎవరికి ఇబ్బంది వచ్చినా... వారి వెనక నిలబడే తత్వం డాక్టర్ వై.యస్.ది. గుల్బర్గా మెడికల్ కాలేజీలో తనకు పరిచయమైన డాక్టర్ కెవిపి రామచంద్రరావుతో చివరివరకు కలిసే ఉన్నారు. 40 ఏళ్ల అనుబంధంలో డాక్టర్ వై.యస్... ఏ పదవిలో ఉన్నా... హోదాలతో నిమిత్తం లేకుండా స్నేహ బంధాన్ని కొనసాగించారు. 'కెవిపి నా ఆత్మ' అని ఘనంగా చెప్పుకునేవారు. డాక్టర్ కెవిపి కుమారుల పెళ్లిళ్ల అయినప్పుడు డాక్టర్ వై.యస్.తానొక ముఖ్యమంత్రిని అన్న విషయాన్నే మరిచిపోయారు. పెళ్లి మంటపంలో గంటల తరబడి గడిపి అతిథులను పలకరించారు. అపూర్వ స్నేహబంధం వారిది.

రాజకీయ ప్రస్థానం

రాష్ట్ర రాజకీయాలను ఇక ముందు ప్రస్తావించాలంటే... వై.యస్. పాలనకు ముందు, ఆ తర్వాత అని చెప్పుకోవాలేమో. రాష్ట్రాన్ని గతానికి భిన్నంగా అభివృద్ధి పథంలో నడిపించిన డాక్టర్ వై.యస్... దేశం గర్వించే అత్యంత శక్తిమంతుడైన నాయకులలో ఒకడిగా నిలిచారు. ప్రజాసేవలో ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తినిచ్చింది. నాయకుడు అంటే ఇలాగే ఉండాలి అని ప్రతి పార్టీ నేత అనుకునే జీవితం డాక్టర్ వై.యస్ రాజశేఖరరెడ్డిది. ఏ ఎన్నికల్లోనూ ఓటమి ఎరుగని రాజశేఖరుడు రాజకీయాల్లో మకుటాయమానంగా నిలిచారు.

ఒకే ఒక్కడు

ఒకే ఒక్కడు... రాష్ట్ర చరిత్రలో డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి ఒక్కడికే ఈ మాట చెల్లుతుంది. తన రాజకీయ జీవితంలో మడమతిప్పని నేతగా నిలిచిన డాక్టర్ వై.యస్. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం, ఎంత కష్టమొచ్చినా అనుకున్నది సాధించడం, నమ్ముకున్న వారికి న్యాయం చేయడం... ఇవీ ఆయన సహజగుణాలు.

ప్రస్థానంలో కీలకఘట్టాలు

- ★ 2003లో చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు 1476 కిలోమీటర్ల మేర పాదయాత్ర
- ★ 2004 ఏప్రిల్ 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 5500 కిలోమీటర్ల మేర ఎన్నికల ప్రచారం
- ★ ఆగష్టు 2000లో ప్రతిపక్షనేతగా విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా 14 రోజుల నిరాహార దీక్ష.

అడుగులు పడిందిలా...

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాల్ని అలవర్చుకున్నారు. గుల్బర్గా వైద్య కళాశాల విద్యార్థి సంఘ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలిచిన డాక్టర్ వై.యస్. ఆనాటి నుంచి పోటీ చేసిన ఏ ఎన్నికల్లోనూ ఓడిపోలేదు. నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేపట్టిన బ్యాంకుల జాతీయాకరణ డాక్టర్ వై.యస్.ను కాంగ్రెస్‌వైపు ఆకర్షితులయ్యేలా చేసింది. వైద్యవృత్తికి సెలవిచ్చిన డాక్టర్ వై.యస్, 1975లో కాంగ్రెస్‌లో చేరారు. నాటి యువనేత శ్రీ రాజీవ్‌గాంధీ నేతృత్వంలో పనిచేయడాన్ని గొప్పగా భావించేవారు డాక్టర్ వై.యస్. 1978లో ఎన్నికల రాజకీయాల్లోకి తొలిసారి అడుగుపెట్టారు. శ్రీ అంజయ్య మంత్రివర్గంలో తొలిసారి చోటు దక్కించుకుని డాక్టర్ వై.యస్... ఆ తర్వాత ఇరవయ్యేళ్లు అధికార పదవులకు దూరంగా ఉన్నారు. అటు పార్టీలోనూ, ఇటు ప్రజల్లోనూ నమ్మకం పెంచుకుంటూ పాతికేళ్లలో మేరునగధీరుడిగా ఎదిగారు.

అపజయమెరుగని నాయకుడు

- ★ గుల్బర్గా వైద్య కళాశాలలో విద్యార్థి సంఘం అధ్యక్షుడు
- ★ ఎస్వీ వైద్యశాలలో విద్యార్థి సంఘం నాయకుడు
- ★ 1975లో రాజకీయ రంగప్రవేశం
- ★ 1978లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నిక
- ★ ఆరుసార్లు పులివెందుల నుంచి ఎమ్మెల్యేగా ఎన్నిక
- ★ నాలుగుసార్లు కడప లోక్‌సభ నుంచి ఎంపీగా ఎన్నిక
- ★ 1983-1985, 1998-2000ల మధ్య రెండు పర్యాయాలు పీసీసీ అధ్యక్షుడు
- ★ 33 ఏళ్లకే పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన నేత
- ★ 1999-2004 మధ్య శాసనసభలో ప్రతిపక్ష నేత
- ★ రాష్ట్రమంత్రిగా మూడుసార్లు
- ★ 1980-1982లో గ్రామీణాభివృద్ధి మంత్రి
- ★ 1982లో, 1983లో విద్యాశాఖా మంత్రి
- ★ తొలిసారి ముఖ్యమంత్రిగా 14-05-2004న ప్రమాణం
- ★ రెండోసారి ముఖ్యమంత్రిగా 20-05-2009న ప్రమాణం

పాదయాత్రలో ప్రజల మనిషిగా

1476 కిలోమీటర్లు. బస్సులోనో, రైళ్లోనో అంటేనే ఆలోచనలో పడతాం. అంతటి సుదీర్ఘమైన ప్రస్థానాన్ని పాదయాత్రతో ప్రారంభించారు డాక్టర్ వై.యస్. మహాశయంతో ఆయన తలపెట్టిన యాత్ర పూర్తి చేస్తారా అని సందేహాలు వ్యక్తం చేసినవారు లేకపోలేదు. డాక్టర్ వై.యస్. పట్టుదల, మడమ తిప్పని వైనం... ఆయన్ను ముందుకు నడిపించింది.



చేవెళ్లతో ఆత్మీయానుబంధం

రాజశేఖరుడికి, చేవెళ్లకు విడదీయరాని అనుబంధం ఉంది. శ్రీమతి సబితా ఇంద్రారెడ్డిని ఆప్యాయంగా 'చెల్లెమ్మ' అని పిలుచుకునే డాక్టర్ వై.యస్, ఏ పని మొదలుపెట్టినా... చేవెళ్లనే ఎంచుకునేవారు. పాదయాత్రతో మొదలు అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు చేవెళ్ల నుంచే మొదలయ్యాయి. సబితమ్మ ఆప్యాయంగా తిలకం దిద్దితే ఆ పని కచ్చితంగా విజయవంతమవుతుందని నమ్మేవారు.

సక్సెస్‌ఫుల్ సిఎం

సాధారణంగా ప్రతి ఎన్నికల్లో కనిపించేది ప్రభుత్వ వ్యతిరేకత. అన్ని వర్గాలకు మేలు కలిగించే కార్యక్రమాలుఉన్నా... ఎక్కడో ఓ చోట అసంతృప్తి ఉంటుంది. అందుకే వరుసగా రెండోసారి ముఖ్యమంత్రి పదవి ఒక్కరే చేపట్టడం అసాధారణమైన విషయం. అదే కోవలోకి చేరారు డాక్టర్ రాజశేఖరరెడ్డి. వినూత్నమైన ప్రయోగాలతో యువతకు ప్రాధాన్యం ఇచ్చిన డాక్టర్ వై.యస్. 2009లో చరిత్ర సృష్టించారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం వల్ల వై.యస్. సర్కార్ అంటే ఓటర్లకు గట్టి నమ్మకం ఏర్పడింది.

ప్రజా ప్రస్థానం సాగిందిలా...

తొలివారం	:	2003 ఏప్రిల్ 9 నుంచి 15 వరకు రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో - 159 కిమీ
రెండోవారం	:	ఏప్రిల్ 16 నుంచి 22 వరకు మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో - 160 కిమీ
మూడోవారం	:	ఏప్రిల్ 23 నుంచి 29 వరకు నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో -181 కిమీ
4వ వారం	:	ఏప్రిల్ 30 నుంచి మే 6 వరకు కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో -170 కిమీ
5వ వారం	:	మే 7 నుంచి 13 వరకు ఖమ్మం, పశ్చిమగోదావరి జిల్లాల్లో - 166 కిమీ
6వ వారం	:	మే 21 నుంచి 20 వరకు ఉభయ గోదావరి జిల్లాల్లో - 103 కిమీ
7వ వారం	:	మే 21 నుంచి 27 వరకు తూర్పు గోదావరి జిల్లాల్లో -95 కిమీ
8వ వారం	:	మే 28 నుంచి జూన్ 3 వరకు తూర్పుగోదావరి, విశాఖ జిల్లాల్లో - 156 కిమీ
9వ వారం	:	జూన్ 4 నుంచి 10 వరకు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో - 166 కిమీ
10వ వారం	:	జూన్ 11 నుంచి 15 వరకు శ్రీకాకుళం జిల్లాలో - 114 కిమీ

పాలనా ప్రస్థానం

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి.

రాష్ట్ర యంత్రాంగం జ్ఞాపకాలలో చిరస్థాయిలో నిలిచిపోయిన వ్యక్తి. సాహసోపేతమైన నిర్ణయాలతో తనదైన ముద్ర వేసిన మహా నాయకుడు. ప్రజాశ్రేయస్సే అన్నింటికీ మూలమని చెప్పిన ముఖ్యమంత్రి. సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరయిన డాక్టర్ వై.యస్, వాటి అమలులో నిక్కచ్చిగా వ్యవహరించిన జననేత. ప్రభుత్వం ప్రజల కోసమేనన్న భావనను అందరిలోకి తీసుకెళ్లగలిగిన మహానాయకుడు. అందుకే సంక్షేమ కార్యక్రమాలు అనగానే గుర్తొచ్చే వారిలో అగ్రస్థానంలో ఉంటారు డాక్టర్ వై.యస్.

పాదయాత్రతో ప్రజల్లోకి

2003లో పాదయాత్ర చేపట్టిన డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి రాష్ట్రంలో ఉన్న సమస్యలపై పూర్తి అవగాహన తెచ్చుకున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులు, కరెంట్ లేక ఎండుతున్న పొలాలు, ఛిన్నాభిన్నమైన చేనేత, సాధికారికత లేని మహిళలు, కూడూ-గుడ్డ లేని సామాన్యులు... ఇవీ ఆయనను నిశ్చేష్టున్ని చేశాయి. 'ప్రజల్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలంటే మార్పు తప్పనిసరి... అయితే అది మానవీయ కోణంలోనుంచి రావాలి' - ఇదీ ఆనాడు ఆయన చెప్పిన మాట. అందుకే అధికారంలోకి రాగానే డాక్టర్ వై.యస్. విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో జనరంజకమైన పాలనను అందించారు.

2004లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక డాక్టర్ వై.యస్. చాలా వేగంగా కదిలారు. ప్రమాణం చేసిన వెంటనే రైతులకు 'ఉచిత విద్యుత్' ఫైలపై సంతకం చేసిన రాజశేఖరుడు, ఆ తర్వాత ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. బకాయిల రద్దుతో లక్షలాది మంది రైతులను అప్పుల ఊబిలోంచి బయటకు లాగిన డాక్టర్ వై.యస్. జలయజ్ఞం కార్యక్రమంతో అపర భగీరథుడయ్యాడు. భారీ స్థాయిలో సాగునీటి ప్రాజక్టుల నిర్మాణాన్ని ధైర్యంగా ఆయన ప్రారంభించిన వైనం చూసి యావత్తు దేశం ఆశ్చర్యపోయింది. చరిత్రలో నిలిచిపోయిన కాటన్‌దొరను ప్రజలు మళ్లీ గుర్తుకుతెచ్చుకునేలా చేసింది. సాగరంలో వృధాగా కలిసిపోతున్న నదీ జలాలను పంట చేలకు మళ్లించే బృహత్తర పథకాలను రూపొందించి రైతు గుండెలో చిరస్థాయిలో స్థానం సంపాదించుకున్నారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పేరిట ఆయన ప్రారంభించిన పథకమైతే ఒక విప్లవాన్నే సృష్టించింది.

మెరుపువేగం

ముఖ్యమంత్రిగా డాక్టర్ వై.యస్. జాప్యం లేకుండా నిర్ణయాలు తీసుకోవడంలో పెట్టింది పేరు. ఒక పథకాన్ని ఎంత వేగంగా రూపొందిస్తారో... అంతే వేగంగా జనంలోకి తీసుకెళ్లగల సామర్థ్యం ఉన్న నేత ఆయన. ఒకటి రెండు సమావేశాలతోనే కీలక నిర్ణయాలు తీసుకోవడంలో దిట్టగా నిలిచిన డాక్టర్ వై.యస్. పదే పదే సమీక్షలకు దూరంగా ఉంటారు. జనం నాడి పసిగట్టడంలో సమర్థుడిగా నిలిచిన డాక్టర్ రాజశేఖరరెడ్డి, ఎన్ని విమర్శలు వచ్చినా- ప్రజల కోసం చేపట్టిన పథకాల అమలులో ఏనాడూ వెనుకడుగు వేయలేదు.

'రెండు రూపాయల కిలోబియ్యం' పథకం ఆలోచన వచ్చిందే తడవుగా ఆ పథకాన్ని ప్రకటించి అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేశారు. ఇక 'అభయహస్తం' పథకానిది మరో ఆసక్తికరమైన కథ. ఎన్నికలకు ముందు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను పిలిచి మహిళలందరికీ ఉపయోగపడే కార్యక్రమం గురించి చర్చించారు. మరుసటి రోజే 'అభయహస్తం' పథకాన్ని ప్రకటించారు. కోటిమంది మహిళలకు ఉద్దేశించిన ఈ కార్యక్రమం అతి తక్కువ కాలంలో రూపుదిద్దుకోవడమే కాదు, ఆ వెంటనే అమలుకు నోచుకుంది.

ముక్కుసూటితత్వం

నమ్మిన సిద్ధాంతాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనైనా అమలుచేసే వ్యక్తి డాక్టర్ వై.యస్. ఒక నిర్ణయానికి వచ్చారంటే... నూరు ఆరైనా..., ఆరు నూరైనా... దాన్ని సాధిస్తారు.

జలయజ్ఞం రూపకల్పనలో కొందరు అధికారులు కొన్ని సందేహాలు వ్యక్తం చేశారు. నిధుల సమీకరణ కష్టమనీ, అనుమతులు రావనీ, పునరావాసం కల్పించలేమని బోలెడు సందేహాలు వ్యక్తం అయ్యాయి. డాక్టర్ వై.యస్. మాత్రం మొక్కవోని ధైర్యంతో, ముందడుగు వేశారు. కోట్లాది రాష్ట్ర రైతుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, బడుగు, బలహీన, అల్పాదాయ వర్గాల పిల్లలకు వృత్తి విద్యా కోర్సు ఫీజుల పూర్తి చెల్లింపు వంటివి డాక్టర్ వై.యస్.ను పేదల పక్షపాతిగా మార్చేశాయి. రాష్ట్ర బడ్జెట్‌ను లక్ష కోట్లకు తీసుకురావడం, తెలుగు భాషకు ప్రాచీన హోదా రాబట్టడం డాక్టర్ వై.యస్. ఘనతలే. ఫలానా పని చెయ్యాలనుకున్నాక విమర్శల్ని, కష్టనష్టాల్ని బేఖాతరు చేస్తూ ముందుకు సాగడమే ఆయన నైజం.

పారిశ్రామికరంగంపై ప్రజల ముద్ర

జనాకర్షణ నేతగా పేరుబడ్డ డాక్టర్ వై.యస్. రాష్ట్ర పారిశ్రామిక రంగంపై బలమైన ముద్ర వేశారు. మౌలిక సదుపాయాలు, స్థిరాస్తి, గనులు, సిమెంట్ పరిశ్రమలు గణనీయమైన పురోగతి సాధించాయి. వ్యవసాయ రంగానికే తన ప్రాధాన్యం అని చెప్పినా.. పారిశ్రామిక రంగాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. మౌలిక సదుపాయాల ప్రాజక్టులు పెద్దఎత్తున చేపట్టడంతో నిర్మాణ కంపెనీలకు ఇబ్బడిముబ్బడిగా ప్రాజక్టులు లభించాయి. నిపుణులతోపాటు ఈ రంగంలో ఉన్నవారందరికీ చేతినిండా పని దొరికింది. కార్పొరేట్ వాతావరణంలో కూడా ఖద్దరు దుస్తుల్లో సామాన్యుడిలానే వచ్చి నిర్ణయాలు తీసుకునే డాక్టర్ వై.యస్. చెప్పాలనుకున్న విషయాన్ని నిక్కచ్చిగా వివరించేవారు. ఒకసారి హామీ ఇస్తే కచ్చితంగా పూర్తవుతుందన్న నమ్మకం ఇండస్ట్రీలో నిలిచిపోయింది. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి రాష్ట్రానికి రప్పించిన ఎన్.టి.పి.సి, భెల్ ప్రాజెక్టు ప్రారంభాన్ని చూడకుండానే వెళ్లిపోయారు.

మహిళలే మహారాణులు

ఇంటి ఇల్లాలంటే బాధ్యతలే కాదు, మొత్తం కుటుంబ శ్రేయస్సు కూడా ఆమెపైనే ఉంటుందని చెప్పే డాక్టర్ వై.యస్. మహిళా చైతన్యం కోసం బోలెడు పథకాలను తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ఆడపడుచుని లక్షాధికారిని చేయాలన్నది ఆయన స్వప్నం. ఈ లక్ష్యంతోనే ప్రారంభించింది పావలా వడ్డీ పథకం. పదకొండు వందల కోట్ల రుణ వితరణ లక్ష్యంతో శ్రీకారం చుట్టారు. ఏటికేడాది గణనీయంగా పెంచుకుంటూ పోయారు. పొదుపు అనే నిశ్శబ్ద విప్లవం విస్తరించి కోటి మంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు డాక్టర్ వై.యస్. పింఛన్ ఇచ్చే అభయహస్తం, ఇందిరాక్రాంతి పథం అతివలకు ఎంతో ఆసరాను కల్పించాయి.

అవగాహన మెండు

కీలకాంశాలపై ఉపన్యసించాల్సినపుడు బాగా కసరత్తు చేసి, తగిన పరిజ్ఞానంతో వచ్చేవారు డాక్టర్ వై.యస్. శాసనసభలో మాట్లాడాల్సిన సమయంలో అన్ని అంశాలపై అవగాహన పెంచుకుని సిద్ధమయ్యేవారు. సభలో ఏ విషయంపైనైనా సాధికారికంగా మాట్లాడేవారు. కలెక్టర్లతో సమావేశమయినా, పోలీసు అధికారులతో భేటీ అయినా... చెప్పాలనుకున్న విషయాన్ని, అమలు చేయాలనుకున్న అంశాన్ని సూటిగా వివరించేవారు. అధికార యంత్రాంగం ఎన్ని అద్భుతాలు చేయగలదో... మాటల్లో కాక చేతల్లో చూపించిన గొప్ప వ్యక్తి ఆయన.

2004లో పాలనా పగ్గాలు చేపట్టినప్పుడు ముఖ్యమంత్రిగా ఎంతవరకు నెగ్గుకు రాగలరన్న విమర్శల్ని ఒక్క ఏడాదిలోనే విజయవంతంగా తిప్పిగొట్టగలిగారు. నిర్లక్ష్యాన్ని, అలక్ష్యాన్ని ఏ మాత్రం ఓర్వని ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు. సమర్థులైన అధికారులను ప్రోత్సహించడంతోపాటు కీలకమైన విభాగాలను వారికి అప్పగించారు.

పంచెకట్టుతో పక్కా పల్లెటూరి రైతును తలపించే డాక్టర్ వై.యస్. పాలనా వ్యవహారాల్లో ఎప్పుడూ పూర్తి అవగాహనతో వ్యవహరించేవారు. ఎంతటి బ్రహ్మపదార్థం లాంటి విషయాలైనా... పూర్తిగా చదివి అర్థం చేసుకునేవారు. సదస్సులు, సమావేశాలు ఉన్నాయంటే... వాటి గురించి పూర్తి స్టడీ చేసేవరకూ నిద్రపోయేవారు కాదు. ఆయన హయాంలో జరిగిన పలు అంతర్జాతీయ సదస్సులు, ప్రవాస భారతీయ దివస్, ఆసియా అభివృద్ధి సమావేశాలు, బిజినెస్ మీటింగ్స్‌తో పాటు సైన్స్ కాంగ్రెస్‌లాంటి సమావేశాల్లో చక్కగా ప్రసంగించారు. ఇక కాలచక్రంలాంటి ఆధ్యాత్మిక సమావేశాలయినా, ఆఫ్రో ఏషియన్ గేమ్స్ అయి-ఎనా పూర్తి విషయ అవగాహనతో సందేశాలిచ్చారు. అధికారులకు స్పష్టంగా సూటిగా సూచనలిచ్చేవారు. పాలనాపరమైన విషయాల్లో అధికారులు ఏ విషయాన్ని చెప్పినా ఆయన దగ్గర పూర్తి సమాచారం ఉండేది. అందుకే ఆయన ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకం కూడా విఫలం కాలేదు. ప్రజల్లోకి అనుకున్న స్థాయిలో తీసుకెళ్లగలగడంలో డాక్టర్ వై.యస్ పూర్తి విజయం సాధించారు.

ప్రతి ఒక్కరి ముఖంలో నవ్వు చూడాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా డాక్టర్ వై.యస్ రాజశేఖరరెడ్డి మే 14న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేశారు. వేలాదిమంది ప్రజలు, అభిమానులు, నాయకుల హర్షధ్వానాల మధ్య మే 14వ తేదీ మధ్యాహ్నం గం. 1.39 నిమిషాలకు డాక్టర్ రాజశేఖరరెడ్డితో రాష్ట్ర గవర్నర్ సుర్జీత్ సింగ్ బర్నాలా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎంతో ఉద్వేగభరితంగా, కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమం యావత్తూ రాష్ట్రంలో ఓ కొత్త ఆశను, విశ్వాసాన్ని తీసుకువచ్చింది.

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం డాక్టర్ రాజశేఖరరెడ్డి చేసిన ప్రసంగంలో కొన్ని ముఖ్యాంశాలు:

ప్రియమైన సోదర, సోదరీమణులారా...! ప్రియమిత్రులారా...!

ఈ రోజు మీరందరి ఆదరాభిమానాల మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేను చేస్తున్న ప్రమాణ స్వీకారోత్సవానికి వచ్చిన మీ అందరికీ హృదయపూర్వకంగా చేతులు జోడించి, సవినయంగా నమస్కరిస్తున్నా.

మిత్రులారా...

ఇవాళ రాష్ట్రంలో మీరందరూ ఇంత పెద్దఎత్తున కనబరుస్తున్న ఆదరాభిమానాలు చూస్తుంటే నిజంగా భయమేస్తుందని మనవి చేస్తున్నా. ఎంతో పెద్ద మెజారిటీతో గెలిపించారు. ఇంత పెద్ద ఎత్తున మీరు విశ్వాసం ఉంచారు. ఇవాళ మీరు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడానికి ఎంతగా కృషి చేయాలోనని ఆలోచిస్తే, ఎంత భయం ఉన్నా మా పట్ల విశ్వాసం గమనించినప్పుడు మీ ఆశలు అడియాశలు కావనీ, తప్పనిసరిగా ఈ రాష్ట్రానికున్న సమస్తమైన ఇబ్బందులను తీర్చడానికి నా శాయశక్తులా ప్రయత్నం చేయగలగుతానని నాకు సంపూర్ణమైన నమ్మకముందని మనవి చేస్తున్నా.

ప్రజల గుండె చప్పుడు

తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే వై.యస్. చేసిన ప్రసంగం సూటిగా, స్పష్టంగా సాగింది. మాట్లాడే ప్రతి మాటలో ఆత్మవిశ్వాసం కనిపించింది. ఇచ్చే ప్రతి హామీ వెనక కచ్చితంగా నెరవేరుస్తామన్న ధీమా వినిపించింది. ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావించిన రైతాంగానికి ఉచిత కరెంట్, విద్యుత్ బకాయిల మాఫీలకు సంబంధించిన ఫైళ్లపై ప్రమాణ స్వీకారంలోనే సంతకం పెట్టి కొత్త అధ్యాయానికి తెరలేపారు. ఆయన తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం ప్రజల్లో ఎనలేని విశ్వాసం కలిగించింది. అన్ని హామీలను తీర్చగలమన్న సంకేతం స్పష్టంగా వెళ్లింది. అవినీతి లేని స్వచ్ఛమైన పాలన ఇస్తామన్న ఆయన మాటలు ప్రజలకు ఎంతో ఊరట కలిగించాయి. ఎటువంటి సన్మానాలు, సత్కారాలు వద్దు... మీ ముఖాల్లో చిరునవ్వు చాలన్న మాటలు రాబోయే అయిదేళ్లలో ఆయన నడిచే తీరుకు అద్దం పట్టాయి. మహిళలు, మైనారిటీలు, బడుగు బలహీన వర్గాలకు ఆయన చేయాలనుకున్న పనులను విస్పష్టంగా వినిపించారు. మాకిచ్చింది అధికారం కాదు... మీకు సేవచేసే అవకాశం మాత్రమేనన్న డాక్టర్ వై.యస్. మాటలు ఎందరి మదినో పులకించేలా చేసింది. మొత్తానికి ముఖ్యమంత్రి రాజశేఖరుడి తొలి ప్రయాణం ఫైళ్లపై కాదు... ప్రజల గుండెలపై చెరగని అక్షరాలను సృష్టించింది.

ఈ రాష్ట్రానికి సంబంధించిన రూపురేఖ, మార్చగలిగిన దమ్ము, సాహసం మాకుందని ధైర్యంగా చెప్పగలుగుతున్నా మరొక్కసారి చేతులు జోడించి. రైతాంగం సమస్యలు చూడండి. వారి సమస్యల ను తీర్చడానికి ప్రత్యేకంగా మేము కృషి చేస్తాం. సేద్యపు నీటి రంగంలో ప్రతి పాజెక్టు నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన తీసుకోబడుతుంది. ప్రతి పాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని మనవి చేస్తున్నా. మరీ ముఖ్యంగా కరువు పీడిత ప్రాంతాలకు ప్రత్యేకమైన మేలు చేస్తాం. శాశ్వతంగా కృత్రిమంగా వర్షాలు కురిపించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం.

రాష్ట్ర రైతాంగానికి సంబంధించిన అన్ని సమస్యలు తీరుస్తామని సవినయంగా మనవి చేస్తున్నా. రైతులతోపాటు, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. చేనేత కార్మికుల ఆకలి చావులను ఆపేందుకు వారిని సంపూర్ణంగా ఆదుకుంటాం. మళ్లీ జనతా వస్త్రాలు ఇప్పిస్తాం. ఆప్కోను పూర్తిగా బలపరిచి బలోపేతం చేస్తాం. చేనేత కార్మికుల ఆత్మహత్యలు, ఆకలి చావులు లేకుండా చేసే బాధ్యత మాపై ఉందని మనవి చేస్తున్నా.

గ్రామాల్లో చేతి పని వృత్తుల పనివారున్నారు. వారందరికీ అనేక రకాల మేలు చేయడానికి ముందుకొస్తామని మనవి చేస్తున్నా. మహిళలను సాధికారికంగా బలోపేతం చేస్తాం. మాటలు చెప్పకుండా... వారికి అన్ని రకాలుగా మేలు చేయడానికి ముందుకొస్తామని మనవి చేస్తున్నా. వారి కాళ్లపై వారిని నిలబెట్టడానికి, వారు ఆర్థికంగా బలపడటానికి ప్రత్యేక కృషి చేస్తామని మనవి చేస్తున్నా. నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు లేక అల్లాడిపోతున్నారు. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. ప్రభుత్వానికి సంబంధించి ఖాళీగా ఉన్నా... ఆ ఉద్యోగాల భర్తీకి ఏర్పాట్లు చేయలేదు. అవన్నీ కూడా పూర్తి చేస్తామని మనవి చేస్తున్నా. స్వయం ఉపాధి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం.

ఈ రోజు మీ అందరి సమక్షంలో ఈ రాష్ట్రంలో రైతాంగానికి చేసిన వాగ్దానం అమలు చేయబోతున్నాం. అధికారంలోకి వచ్చిన తరువాత చేయబోయే మొదటి సంతకం ఈ రాష్ట్రంలోని రైతులకు ఉచితంగా కరెంటు ఇవ్వటమనే కార్యక్రమం కోసమే అని మనవి చేస్తున్నా. ఆ సంతకం మీ అందరి సమక్షంలో ఇప్పుడే పెడతానని మనవి చేస్తున్నా సవినయంగా. రైతాంగానికి ఉచితంగా కరెంట్ ఇవ్వడానికి సంవత్సరానికి 400 కోట్ల రూపాయలు అవుతుందని చాలామంది అన్నారు. 400 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతి సంవత్సరం ఈ రాష్ట్రంలోని రైతాంగానికి ఉచితంగా కరెంట్ ఇచ్చే ఫైల్‌పై మీ అందరి సమక్షంలో సంతకం చేస్తున్నాను. దీనితోపాటు 1100 కోట్ల రూపాయల మేరకు రైతాంగానికి సంబంధించిన కరంట్ బకాయిలు ఉన్నాయి. ఆ బకాయిలు కూడా రద్దు చేస్తూ సంతకం చేస్తున్నానని మనవి చేస్తున్నా. ఇంతటితో బకాయిలు అన్నీ రద్దయ్యాయి.

అన్ని విధాలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి. రాష్ట్రంలోని పేద ప్రజలు, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు మేలు జరగాలి. ఆ విధమైన కార్యక్రమాలు చేయడంలో మనమందరం ముందుకు పోదాం.

బలాన్నివ్వండి మాకు. మా అక్కల, చెల్లెళ్ల కళ్లలో కన్నీళ్లు కారుతున్నాయ్... ఆ కన్నీటిని తుడవడానికి మాకు అవకాశమివ్వండి. రైతన్నల ముఖాల్లో చిరునవ్వులు చూడాలి. వారి చిరునవ్వు కోసమే, వారి మేలు కోసమే మాకు శక్తినివ్వండి.

ఇంతవరకు మేము చేసిన ప్రతి కార్యక్రమంలో మీరు మా వెంట ఉన్నారు. పాదయాత్రల్లో, బస్సు యాత్రల్లో, జైత్రయాత్రల్లో మాతోపాటు ఉన్నారు. అఖండ విజయమిచ్చారు మీరు మాకు. అదే విధమైన విజయాన్ని ముందుకూడా ఇవ్వండి. మేమెప్పుడూ మీతోనే ఉంటాం. సరైన పద్ధతుల్లో ఆలోచనల ను చేస్తున్నాం.. మీ యొక్క సమస్యలతో పరిపూర్ణంగా మమేకమై ఉండేందుకై, ఎప్పుడు... ఎల్లవేళలా మీలో తిరుగుతుంటాం. మీ యొక్క మంచి, చెడులు చూసేందుకు ఎప్పుడూ మీ వెంటే ఉంటామని మనవి చేస్తున్నాం. ఆదరించండి కాంగ్రెస్ పార్టీని, ఆదరించండి మమ్మల్ననూ, ఈనాడు మనందరిపై బృహత్తరమైన బాధ్యత ఉంది. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి పైసా నమ్మకంగా వినియోగించకపోతే దానివల్ల సామాన్యుడికి ఇబ్బంది అవుతుంది. దయచేసి గమనించండి. మనం చేసే ప్రతి చర్య కూడా ఎలాంటి అపవాదులకూ అవకాశమివ్వకూడదని మనవి చేస్తున్నా.

ఈ రోజు ఈ స్టేజీపై నుండి మనవి చేస్తున్నా... మేము కానీ... మా శాసనసభ్యులు కానీ... మా పార్లమెంట్ సభ్యులు కానీ ఏ విధమైన ఆర్భాటాలు చేసుకోకుండా ఉంటామని మనవి చేస్తున్నా. ఆర్భాటాలే కాదూ... మాలో ఏ ఒక్కరు కూడా పూలదండలు కూడా వాడుకోవద్దని చెప్తున్నా. మాలో ఏ ఒక్కరికీ పూలదండలు తేవద్దండీ... మీ అందరి ముఖాల్లో చిరునవ్వులు ముఖ్యం కానీ... పూలదండలు కాదని మనవి చేస్తున్నా. పూలదండలు పూర్తిగా నిషిద్ధం. దయచేసి ఎక్కడా ఎవరూ పూలదండలు వేయవద్దని మనవి చేస్తున్నా. సన్మానాలు మాకొద్దండీ... శాసనసభ్యులు కానీ, పార్లమెంటు సభ్యులు కానీ, మంత్రులక్కానీ ఏ ఒక్కరి కీ సన్మానాలు చేయవద్దని కోరుతున్నాం. సన్మానాలు కాదు ముఖ్యం. మెరుగైన పాలన ఇద్దాం. అన్ని రకాలుగా అవినీతికి దూరంగా ఉండి, స్వచ్ఛంగా, నిజాయితీగా, పారదర్శకంగా పరిపాలిద్దాం. దానికి మీరు సహకరించండి. మాలో ఏ ఒక్కరు ఏ ఒక్క తప్పు చేసినా నిలదీయండి. అది మాత్రం తప్పుకాదని మనవి చేస్తున్నా. బాధ్యతలను గుర్తు చేయండి. మీ యొక్క ఆశలను నెరవేరుస్తాం.

రాష్ట్రం యొక్క రూపురేఖా స్వరూపాలను మారుస్తాం. రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి పథంలో తీసుకోపోతాం. రాష్ట్రంలోని దళితులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలకు అనేక ఇబ్బందులున్నాయి. ఆఖరికి రెండు పూటలా తినడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. చేయటానికి పనులు లేని పరి స్థితులు, వారు చనిపోతున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని బయటపడేలా ఒక మేలైన పరిపాలననిద్దాం. ఈ రాష్ట్రం యొక్క రూపురేఖా స్వరూపాలను మారుద్దాం. రాష్ట్రంలోని ప్రతి పేదవాడూ, ప్రతి సామాన్యుడూ, ప్రతి మధ్య తరగతి పౌరుడూ సరిగ్గా బతకటానికి అవకాశమిద్దాం. మైనారిటీ సోదరులకు పూర్తిగా మతపరమైన స్వేచ్ఛ ఉండాలి. వారికి కూడా ఉద్యోగపరమైన రిజర్వేషన్లు కల్పించాలి.

వారికి కావాల్సిన అన్ని రకాల భద్రతనివ్వాలి. అటువంటి కార్యక్రమాల్లో ఏ మాత్రం వెనుకాడకుండా ముందుకుపోదాం.

మీకు అన్ని విధాలుగా సేవ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. మాలో ఏ ఒక్కరూ స్వార్థం లేకుండా, కేవలం ఈ రాష్ట్రం యొక్క ప్రయోజనాలకు, మీ అందరి మేలు కోసం పాటుపడతామని, మమ్ములను ఆశీర్వదించమని కోరుతూ... ఇంత పెద్దఎత్తున తరలి వచ్చిన మీ అందరినీ మరొక్కసారి హృదయపూర్వకంగా అభినందిస్తూ... నమస్కరిస్తున్నా. ప్రతి స్థాయిలో నీతి, నిజాయితీ గల పరిపాలన ఇస్తాం. ప్రతి పేదవాడినీ, ప్రతి సామాన్యుణ్ణీ, ప్రతి మధ్యతరగతి వారిని ఆదుకుంటాం. అటువంటి రోజు కోసమై సహకరించమని మరొక్కసారి సవినయంగా నమస్కరి స్తూ సెలవు తీసుకుంటున్నా...

జైహింద్..

ఎదిగిన కొద్దీ ఒదుగుదాం . ..

ముఖ్యమంత్రిగా రెండోసారి ప్రమాణ స్వీకారం

జయహో... రాజశేఖరా...

రాష్ట్రంలో ప్రతి చేనుకు నీరు. ప్రతి చేతికి పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర 22వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తూ డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి హామీ ఇచ్చారు.

దైవసాక్షిగా ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి రాష్ట్ర రైతాంగానికి ఉచితంగా ఇస్తున్న విద్యుత్‌ను ఏడు గంటల నుంచి 9 గంటలకు పెంచుతున్నట్టు, పేదలకిస్తున్న రెండు రూపాయలకు కిలో బియ్యం కోటాను ఒక్కో కార్డుపై గరిష్ఠంగా 30 కేజీలకు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రసంగం మధ్యలోనే ఈ రెండు వాగ్దానాలకు సంబంధించిన ఫైళ్లపై ప్రజల సమక్షంలోనే సంతకం చేశారు.

హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో మే 20, 2009 సాయంత్రం ఆరున్నర గంటలకు ముఖ్యమంత్రిగా రెండోసారి ప్రమాణస్వీకారం చేశారు డాక్టర్ వై.యస్. అభిమానుల జయహో నినాదాల



మధ్య ప్రసంగించిన డాక్టర్ వై.యస్ మోములో ఆత్మవిశ్వాసం తొణికిసలాడింది. ఎంత ఎదిగామో అంతగా ఒదిగి ఉండాలని హితబోధ చేస్తూ సాగిన ఆయన ప్రసంగంలో ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

ఆయన చేసిన ప్రసంగంలో కొన్ని ముఖ్యాంశాలు:

"ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కొత్త పుటలు తీయబోతున్నాం. ఇంతకుముందే ఈ రాష్ట్ర గవర్నర్ శ్రీ నారాయణదత్ తివారీ గారు మీ అందరి సమక్షంలో... మీ అందరి అభిమానాలతో రానున్న అయిదు సంవత్సరాల్లో మంచి పరిపాలన అందించాలని ఆశీర్వదిస్తూ రాజ్యాంగబద్ధంగా నా చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

మీకు ఏం చేస్తే మీ రుణం తీర్చగలుగుతామో ? మీ రుణం తీర్చుకోవడం సులభసాధ్యం కాదనిపిస్తోంది.

అయిదేళ్ల పరిపాలన తర్వాత ప్రభుత్వ వ్యతిరేకత ఉంటుందనుకున్నారు. అయిదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ మరోసారి అధికారంలోకి రావడం అంత సులభసాధ్యం కాదన్నారు చాలామంది. పూర్తిస్థాయి మెజారిటీ రావడం దుర్లభం అన్నారు రాజకీయ విశ్లేషకులు.

ఏ ఒక్క రోజూ నేను దిగాలు పడలేదు. మరో అయిదేళ్లు పరిపాలించే అవకాశం ప్రజలు ఇస్తారని నాకు నమ్మకం ఉంది. నా నమ్మకం వమ్ము కాలేదు.

దేశం వెలిగిపోవడం అంటే... దేశంలో కొంతమంది ధనికులు వెలగడం కాదు, వ్యాపారవేత్తలో, పారిశ్రామికవేత్తలో వెలగడం కాదు. భారతదేశం వెలగడమంటే భారతదేశంలో ప్రతి సామాన్యుడికీ ప్రతి మేలూ చేయవలసిన అవసరం ఉందని నిర్ద్వంద్వంగా చాటి, దానికి తగ్గట్టుగా చాలా కార్యక్రమాలు అమలు చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసింది కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం. విప్లవాత్మకమైన చట్టాన్ని తీసుకువచ్చి అత్యంత పారదర్శకమైన పరిపాలన అందివ్వడానికి సమాచార హక్కు (రైట్ టు ఇన్ఫర్మేషన్) చట్టాన్ని తీసుకువచ్చింది. రైతాంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంటే భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎవరూ చేనంత గొప్ప పని రైతాంగానికి 70 వేల కోట్ల రూపాయల రుణాలను పూర్తిగా మాఫీ చేసింది కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం.

రాష్ట్రంలో ఎన్నికల్లో చెప్పిన ప్రతి వాగ్దానాన్ని పూర్తి చేశాం. 'ఆడిన మాట - తప్పలేదు. మడమ తిప్పలేదు'. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలే కాకుండా, ప్రజలకు ఏ అవసరం వచ్చినా వెనకడుగు వేయకుండా స్పందించాం. పేదవాడు సొమ్ముల్లేక క్యాన్సరో, మరే ఇతర జబ్బో వస్తే కాటికి కాళ్లు జాపకూడదని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టాం. ప్రతి చేనుకూ నీరు ఇవ్వాలి. ప్రతి చేతికీ పని ఇవ్వాలని ప్రాజెక్టులు చేపట్టాం. ప్రాజెక్టులు పూర్తిచేశాం. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా, ప్రతి అభ్యంతరాన్ని అధిగమించాం.

మీ అందరి ముందూ మీ ఆశీర్వాదబలంతోనే ఈ కార్యక్రమాన్ని చేయగలిగాం. మీ ఆశీర్వాదబలం లేకపోతే ఇన్ని రకాలుగా ఇన్ని మేళ్లు, అభివృద్ధి కానీ, సంక్షేమం గానీ గడిచిన ఐదేళ్ల కాలంలో చేయగలిగేవారం కాదు.

గడిచిన అయిదేళ్లుగా ఈ రాష్ట్రంలో ప్రతి నిత్యం కూడా ప్రతి పేదవాడి, ప్రతి సామాన్యుడి ప్రతి అవసరం తీర్చగలిగిన పరిపాలన సాగింది. కాబట్టే భగవంతుడు ప్రతి ఏటా మంచి వర్షాలను ఇచ్చాడు. ఏ ఒక్క రోజూ కరువు బారిన పడకుండా కాపాడాడు.

అటువంటి అనుగ్రహం మరింతగా ఉండాలని ఈ సమయంలో మనసారా భగవంతుడిని ప్రార్థిద్దాం. ఈ రాష్ట్రంలో చిత్తశుద్ధి కలిగిన పరిపాలన మరిన్ని సంవత్సరాలు ఉంటుంది. భగవంతుడి ఆశీర్వాదం, అనుగ్రహం ఈ రాష్ట్ర ప్రజలపై ఉంటుంది. మంచి వర్షాలు రావాలి, మంచి పంటలు పండాలి. అన్ని రకాలుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలని భగవంతుడిని ప్రార్థిద్దాం. ఈ సందర్భంగా అభిమానులకు మరొక్క విషయాన్ని మనవి చేస్తున్నా... ఏ చిన్న విషయంలోనైనా ప్రభుత్వంలో, కార్యాచరణలో, కర్తవ్య నిర్వహణలో, ప్రభుత్వ అధికారులు చేస్తున్న పనుల్లో ఎంత చిన్న పొరపాట్లు ఉన్నా వాటిని అత్యంత పారదర్శకతతో నిరోధించే ప్రయత్నం చేద్దాం.

అధికారం బాగా ఉంది కాబట్టి అధికార బలం ఉంది. కాబట్టి ఏ ఒక్కరం ఆ అధికారాన్ని దుర్వినియోగం చేయవద్దు. బలం పెరిగే కొద్దీ మనం ఒదగడం నేర్చుకోవాలని మనవి చేస్తున్నాం. అధికారం వచ్చింది కాబట్టి మనం అధికార గర్వానికి దూరంగా ఉండాలి.

మరింత మేలుగా, మరింత దగ్గరగా ప్రజలకు మరింత ఉపయోగపడే పనులు చేయాలి. ఎదిగేకొద్దీ ఒదగమని విజ్ఞప్తి చేస్తున్నా. ఇదే సమయంలో ప్రతిపక్ష పార్టీలకూ మనవి చేస్తున్నా... ఎన్నికలు అయిపోయాయి. ఎన్నికల్లో రకరకాలైన విమర్శలు రకరకాలుగా చేసుకున్నాం. ప్రతిపక్ష పార్టీలు కానీ, మిత్రపక్ష పార్టీలు కానీ చేసుకున్న విమర్శలను పక్కనపెట్టి, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి వచ్చే ఐదు సంవత్సరాలు నిర్మాణాత్మకమైన బలాన్ని ఇవ్వండి. అందరం కలిసి మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టుకుందాం. అన్ని రకాలుగా ముందుకు పోవడానికి ప్రయత్నం చేద్దాం.

ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం లభించేట్టు, ప్రతి విద్యార్థికి మంచి చదువు లభించేట్టు, ప్రతి రోగికీ పూర్తి స్థాయి వైద్యం ఇవ్వగలిగేటట్టు, ప్రతి రైతుకూ బాగా పంటలు పండేట్టు, ప్రతి రైతు కూలీకి చేతికి పని దొరికేట్టు, ప్రతి మహిళకు కావాల్సినంత డబ్బు పావలా వడ్డీకి వచ్చేట్టు, ప్రతి మహిళా లక్షాధికారి త్వరగా అయ్యేట్టు చేయడానికి నా అక్కలు, నా చెల్లెళ్లు, ప్రతి ఒక్కరూ సహకరించి ఆశీర్వదించమని కోరుతున్నా."

హరితాంధ్రప్రదేశ్‌కు బాటలు

"నూట యాభై ఏళ్ల క్రితం గోదావరిపై అద్భుతాలు సృష్టించిన సర్ ఆర్థర్ కాటన్ అడగుజాడల్లో ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి నేడు అద్భుతాలు సృష్టిస్తున్నారు" ఇది ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ ఇచ్చిన అభినందన. ముఖ్యమంత్రి పట్టుదలకు, సాగునీటి రంగానికి ఆయన చేస్తున్న బృహత్తర కార్యానికి అదొక ప్రతిస్పందన. దేశంలో రెండున్నర కోట్ల ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావాలని కేంద్రం భావిస్తుండగా.., అందులో కోటి ఎకరాలు ఒక్క మన రాష్ట్రంలోనే సాగులోకి వచ్చేలా చేస్తున్న ప్రయత్నం మనందరికి గర్వకారణమే.

జలయజ్ఞం ప్రధాన ఉద్దేశ్యం

2004 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో విస్తృతంగా పాదయాత్ర నిర్వహించిన రాజశేఖరరెడ్డి, క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రత్యక్షంగా గమనించారు. అందుకే అధికారంలోకి రాగానే, కరవు, కాటకాలకు శాశ్వత పరిష్కారం చూపించాలని తాపత్రయపడ్డారు. ఆయన ఆలోచనల మథనం నుంచి పుట్టిందే జలయజ్ఞం. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ పథకంతో ఆయన ఓ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు.

చరిత్ర మనకు ఆదర్శం

సర్ ఆర్థర్ కాటన్ మనకు స్ఫూర్తి అని చెప్పుకుంటాం. గోదావరి డెల్టా ప్రాంతాలు సస్యశ్యామలంగా ఉన్నాయంటే ఆ మహనీయుని కృషిగానే చెప్పుకుంటాం. ఆ స్ఫూర్తిని ఆశయంగా నిలుపుకున్న మన ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి రాష్ట్రమంతటిని సాగునీటితో నింపాలన్న ధృడసంకల్పానికి శ్రీకారం చుట్టారు. బంజరు భూములతో, కరవు కాటకాలతో

అలీ సాగర్

జలయజ్ఞం

జలయజ్ఞం ఆరంభం

పథకం పేరు	:	జలయజ్ఞం
ప్రారంభించింది	:	2004లో
తలపెట్టిన పనులు	:	26 సాగునీటి ప్రాజెక్టులు
అంచనా వ్యయం	:	46 వేల కోట్ల రూపాయలు

జలయజ్ఞం లక్ష్యం

- ★ కరవుకు శాశ్వత పరిష్కారం, రైతులుకు సాగునీటి కష్టాలు తీర్చడం
- ★ నదుల్లోని నీటిని సద్వినియోగం చేసుకోండం, సముద్రంలో కలిసే నీటిని రక్షించుకోవడం
- ★ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా నీటిని ఒడిసిపట్టడం, పొలాలకు అందేలా కాల్వల నిర్మాణం
- ★ 21.75 లక్షల ఎకరాల భూమికి సాగునీటిని అందించడం

జలయజ్ఞం విస్తరణ

2009 నాటికి ప్రాజెక్టుల సంఖ్య : 81

అంచనా వ్యయం : 1.76 లక్షల కోట్ల రూపాయలు

పెరిగిన లక్ష్యం : కోటి ఎకరాలకు సాగునీరు అందించడం

తాగునీరు : 192 మండలాల్లోని 6533 గ్రామాల్లో 2.54 కోట్ల మందికి తాగునీటి సౌకర్యం

ఇతర పనులు

- ★ 21 జిల్లాల్లో మూడు వేల చెరువుల పునరుద్దరణ
- ★ ఇందిరమ్మ చెరువు పథకం కింద 13 జిల్లాల్లో 11,445 చిన్న చెరువులకు మరమ్మత్తులు
- ★ స్థానిక సంస్థల ద్వారా 11,742 చెరువులకు మరమ్మత్తులు

ఝంఝావతి రబ్బర్ డ్యామ్

ఉన్న తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలను పసిడి పంటల లోగిళ్లుగా మార్చాలన్న దృఢచిత్తంతో ఆయన ముందడుగు వేశారు. లక్ష్యసాధనే వూపిరిగా ప్రపంచంలోని ఏ ప్రభుత్వమూ చేయని ఘనమైన కార్యక్రమానికి ప్రాణ ప్రతిష్ఠ చేశారు.

సాగునీటి పథకాల నిర్మాణ పనులను ప్రారంభించడమే కాకుండా త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యతనిచ్చి పనులు చేయిస్తున్నారు. అందుకు నిధుల కొరత ఎదురుకాకుండా రాష్ట్ర ప్రణాళికా నిధులనే నీటి పారుదల రంగానికి కేటాయిస్తూ వ్యయం చేస్తున్నారు. మొత్తం 172 ప్యాకేజీల పనులు జరుగుతున్నాయి.

ప్రాంతం	నిధులు	సాగులోకి వచ్చేది
తెలంగాణా	రూ. 8947 కోట్లు	33,79,000
కోస్తా	రూ. 4517 కోట్లు	20,17,000
రాయలసీమ	రూ. 3442 కోట్లు	15,34,000

ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాక మూడు రీజియన్లలో చేపట్టిన సాగునీటి పనులు

తెలంగాణకు మకుటాయమానం

శ్రీపాదరావు ప్రాజెక్ట్ (ఎల్లంపల్లి) నిర్మాణానికి ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి జూలై, 2004న శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తెలంగాణాలో శంకుస్థాపన చేసిన తొలి ప్రాజెక్ట్ ఇదే. ఎల్లంపల్లి బ్యారేజి ప్రాజెక్ట్‌గా పిలిచే ఈ ప్రాజెక్ట్ మొదటి దశ నిర్మాణ పనులకు రూ. 900 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టారు. గోదావరి నది పైన నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ వల్ల 91,771 చదరపు కిలోమీటర్ల ప్రాంతం ఉపయోగంలోకి రానుంది. 35 మీటర్ల లోతున ఉన్న ఈ నీటిని పైకి తీసుకురావడానికి ఎన్టీపీసీ నుంచి 7 మెగావాట్ల విద్యుత్‌తో 14 కిలోమీటర్ల పొడవు దూరానికి పంపింగ్ చేస్తారు.

డెల్టా ప్రజల చింత తొలగింది

దశాబ్దకాలంగా డెల్టా ప్రజలు కలలగన్న పులిచింతల ప్రాజెక్ట్‌కు అక్టోబర్ 15, 2004న ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి భూమి పూజ నిర్వహించారు. చిరకాలంగా డెల్టా వాసులు, కృష్ణా, గుంటూరు, నల్గొండ ప్రజల మనోవాంఛకు స్థిరరూపం ఈ పులిచింతల. దీనివల్ల ఈ జిల్లాల్లో భూగర్భ జలం విస్తృతంగా పెరుగుతుంది. కృష్ణా జిల్లా వజినేపల్లి, పులిచింతల మధ్య నెమలిపాలెం వద్ద నిర్మిస్తున్న ఈ రిజర్వాయర్ పొడవు 1150 మీటర్లు. భవిష్యత్‌తో 60 మెగవాట్ల విద్యుత్‌ను కూడా ఉత్పత్తి చేస్తుంది.

సీమ కలల సాకారం

కర్నూలు, కడప జిల్లాల రైతులకు జీవనాడి అయిన కెసి కెనాల్ ఆధునీకీకరణతో రాయలసీమ ఆర్థికవ్యవస్థకు వెన్నెముఖలా నిలిచింది. 1863-1870ల మధ్య డచ్ కంపెనీ నిర్మించిన కెసి కెనాల్ మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సాగునీటి కాల్వగా మారింది. రూ. 1107 కోట్లతో చేపట్టిన ఈ ఆధునీకరణ పనుల వల్ల 87,200 ఎకరాలకు సాగునీరు, 260 గ్రామాలకు తాగునీటి అవసరాలు తీరుతున్నాయి. ఆధునీకీకరణలో భాగంగా పురాతన సుంకేసుల ఆనకట్ట స్థానంలో 1.2 టిఎంసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతున్నారు. సెప్టెంబర్ 30, 2004న కర్నూలు జిల్లా పల్లెబాటలో భాగంగా ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి సుంకేసుల బ్యారేజీ, అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను ప్రారంభించారు. సుంకేసుల బ్యారేజీని కోట్ల విజయభాస్కరరెడ్డి బ్యారేజీగా నామకరణం చేసి నివాళులర్పించారు.

గడువు కన్నా ముందే పనులు

ప్రాజెక్టుల ద్వారా నీరు అందించే ఆయకట్టు భారీగా పెరుగుతోంది. ఇప్పటికే గడువు కన్నా ముందే 2007 జనవరి 1న జంఝావతి రబ్బర్ డ్యాంను ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. దీనివల్ల పది వేల ఎకరాలు సాగులోకి వచ్చాయి. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని ఈ ప్రాజెక్టు ద్వారా నిరూపణ అయ్యింది. దశాబ్దాలుగా అంతరాష్ట్ర వివాదంతో నిలిచిపోయిన ఈ పథకానికి పరిష్కారాన్ని చూపింది వై.యస్. ప్రభుత్వం.

జాతీయ గుర్తింపుతో ఎన్నో పరిష్కారాలు

ఒక ప్రాజెక్ట్ పూర్తి కావాలంటే నిధులొక్కటే కాదు. వేర్వేరు అనుమతులు కావాలి. ఆ ప్రాజెక్టులను కేంద్రం గుర్తిస్తే ఎన్నో సమస్యలకు అది పరిష్కారం చూపిస్తుంది. అందుకే ఏడు ప్రాజెక్టులకు జాతీయ గుర్తింపు కోసం డాక్టర్ వై.యస్. నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదించింది. పోలవరం, ప్రాణిహిత -చేవేళ్ల, దేవాదుల, కాంతనపల్లి సుజల స్రవంతి, ఎల్లంపల్లి శ్రీపాదసాగర్... ఈ ఏడు ప్రాజెక్టులకు జాతీయ గుర్తింపునివ్వాలని కోరింది.

మూడు ప్రాంతాల్లో ప్రాజెక్టులు

కోస్తా	రాయలసీమ	తెలంగాణా
వంశధార	తెలుగుగంగ	రాజీవ్ (భీమా)
తోటపల్లి	గాలేరు	మహాత్మాగాంధీ (కల్వకుర్తి)
జంఝావతి	నగరి	జవహర్ (నెట్టంపాడు)
పెద్దగడ్డ	హంద్రీనీవా	ఎవింఆర్‌పి
తారకరామతీర్థం	మైలవరం ఆధునీకరణ	శ్రీరామసాగర్ వరదకాల్వ
పోలవరం	యాడికి (పెన్నా అహోబిలం)	శ్రీపాదసాగర్ (ఎల్లంపల్లి)
పుష్కరం	గురురాఘవేంద్ర	శ్రీరాంసాగర్ రెండోదశ
తాడిపూడి	నరసింహరాయనగర్	అలీసాగర్
వెంకటనగరం	ఔకు	అరుగుల, రాజారాం గుత్ప
ముసురుమిల్లి	పులివెందుల	నీల్వాయి బ్రాంచి కాల్వ
కొవ్వాడ కాలువ	చిత్రావతి	ర్యాలీవాగు
యర్రకాలువ		గొల్లవాగు
పులిచింతల		జగన్నాథ్‌పూర్ పెద్దవాగు
గుండ్లకమ్మ		కొమురం భీం
వెలిగొండ		మోడికుంట వాగు
రామతీర్థం		కిన్నెరసాని
సోమశిల		పాలెంవాగు
తెలుగుగంగ (నెల్లూరు)		దుమ్ముగూడెం
స్వర్ణముఖి		ప్రాణహిత-చేవేళ్ల
దుమ్ముగూడెం గీ సాగర్ టెయిల్‌పాండ్		

జీవితంలో వెలుగు రేఖ - ఇందిరమ్మ

ఓ ఊరు...

ఆ ఊరిలో బడి ఉంది....

కాని దానికి పక్కా భవనం లేదు...

ఇంకో ఊరు...చాలా పెద్దది..

హాస్పిటల్ అవసరం ఉంది..కాని అది ప్రతిపాదన స్థాయిలోనే మిగిలి పోయింది.

కొన్ని మారుమూల గ్రామాలు.... రోడ్ల సౌకర్యం లేదు...

ఇంకొన్ని గ్రామాలు, స్కూళ్లు ఉన్నాయి... వాటికి పక్కా భవనాలు ఉన్నాయి, ఆస్పత్రి ఉంది, మహిళా సంక్షేమ కేంద్రం ఉంది. ప్రభుత్వపరంగా అన్ని సదుపాయాలు ఉన్నాయి. కానీ, మరుగుదొడ్డి వసతి లేదు. పొద్దున్నే ఊరిబయట కెళ్లే అభ్యాసం ఇంకా అక్కడే కొనసాగుతోంది.

ఇంటింటా వెలుగులు

పథకం పేరు : ఇందిరమ్మ

పూర్తి పేరు : ఇంటిగ్రేటెడ్ నావెల్ డెవలప్ మెంట్ ఇన్ రూరల్ ఏరియాస్ అండ్ మోడల్ మున్సిపల్ ఏరియాస్

తక్షణ లక్షణం : నిలువ నీడలేని నిరుపేదలకు సొంత ఇళ్లు

శాశ్వత లక్ష్యం : గుడిసెలు, మురికివాడలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడం

ప్రారంభించింది : ఏప్రిల్ 1, 2006

ఎక్కడ : తూర్పు గోదావరిజిల్లా ఆలమూరు నియోజకవర్గం పశ్చిమ కండ్రికలో

2004-09లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు : 40 లక్షలు

నిర్మాణంలో ఉన్న ఇళ్లు : మరో 28 లక్షలు

లక్ష్యంగా పెట్టుకున్నది : సంవత్సరానికి 20 లక్షల ఇళ్లు నిర్మించాలని

లబ్ధిదారులకు మంజూరు చేసిన మొత్తం : రూ. 466 కోట్లు

పథకం ప్రారంభంలో ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ : ఇంటికి రూ.25 వేలు

ఇందిరమ్మ పథకం విస్తరణ తర్వాత పెరిగిన సబ్సిడీ

పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ : రూ.43 వేలు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ : రూ. 31 వేలు

ఇళ్లలో కనీస మౌలిక సౌకర్యాల కోసం

మరుగుదొడ్డి నిర్మాణానికి : రూ. 3050

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కింద పునాదులు నిర్మించుకోవడానికి : రూ. 3200

గ్రామాల్లో ఒక్కో ఇంటికి ఖర్చు చేస్తున్న వ్యయం : రూ. 51,250

ఇందిరమ్మ అదనపు ప్రయోజనాలు

నిస్సహాయులకు పింఛన్ : నెలకు రూ. 75 చొప్పున

ఏప్రిల్ 2005 నుంచి : నెలకు రూ. 100 చొప్పున

ఏప్రిల్ 2006 నుంచి : నెలకు రూ. 200 చొప్పున

అర్హులు : వృద్ధులు, చేనేత కార్మికులు, వితంతవులు, వికలాంగులు, జోగిని స్త్రీలు

ఇదీ 2004 ఎన్నికలకు ముందు పాదయాత్రలో డాక్టర్ వై.యస్ రాజశేఖరరెడ్డి గమనించిన పరిస్థితి. గ్రామాల్లో కొన్ని వసతులుంటే, కొన్ని లేక, కొన్ని చోట్లా అసలేమి లేక చరిత్ర నడుస్తూనే ఉంది. గాంధీజీ కలలుగన్న నిజమైన గ్రామాభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు. నిజమైన అభివృద్ధి కనిపించాలంటే అన్ని వసతులు ఉండాలి కదా..! ఈ ఆలోచనతోనే డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి రూపొందించిన మహోన్నత పథకం ఇందిరమ్మ. గ్రామాల్లో, బస్తీల్లో అన్ని వసతులు సమకూరేలా చేయడానికి రూపొందించిన పథకమిది. అల్పాదాయ వర్గాలకు సొంత ఇంటి కల సాకారం చేసే మహోన్నత పథకం ఇది. పేద ప్రజలకు, వెనుకబడిన ప్రాంతాలకు వరప్రసాదంగా పరిగణిస్తున్న ఈ పథకం దేశం మొత్తమ్మీద మన రాష్ట్రంలోనే అమలు జరుగుతోంది.

"ఇంటిగ్రేటేడ్ నావెల్ డెవలప్‌మెంట్ ఇన్ రూరల్ ఏరియాస్ అండ్ మోడల్ మున్సిపల్ ఏరియాస్" ఇందిరమ్మ అన్న ఈ గొప్ప పథకం ఏప్రిల్ 1, 2006 నుంచి రాష్ట్రంలో అమలవుతోంది. దీన్ని ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి తూర్పుగోదావరి జిల్లా ఆలమూరు నియోజకవర్గం పశ్చిమ కండ్రిక గ్రామంలో ప్రారంభించారు. గ్రామాల్లో ప్రజల అవసరాలను తీర్చే మహోన్నత పథకంగా ఇందిరమ్మ రూపుదాల్చింది. ఈ పథకం వల్ల పల్లెల్లో కనీస సౌకర్యాల కల్పన వేగవంతమయింది. మౌలిక సౌకర్యాల కల్పనతో గ్రామాలు మోడల్ విలేజ్‌లుగా రూపాంతరం చెందుతున్నాయి.

ఇందిరమ్మ పథకం కింద అన్ని ప్రాంతాల్లో నిరుపేదలకు పక్కా ఇళ్లు, విద్య, వైద్య, విద్యుత్

సదుపాయం, రోడ్లు, డ్రైనేజీ, వ్యక్తిగత మరుగుదొడ్లు, అర్హులైన వారందరికి పెన్షన్ సదుపాయం కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ప్రతి గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పించడం ద్వారా సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నది ధ్యేయం.

పల్లెలు పచ్చగా ఉంటేనే అభివృద్ధన్నది ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి మాట. అందుకోసం రూపొందించిన ఇందిరమ్మ పథకం ద్వారా అది సాధ్యమవుతుందని అంటారు. మూడేళ్లలో ఇందిరమ్మ ద్వారా పల్లెసీమల రూపురేఖలు మార్చాలన్నది ఆయన కల. వేల కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందించిన ఈ పథకం అమలుకు గట్టిగా కృషి చేయాలని కలెక్టర్లనూ ఆదేశించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయాలకనుగుణంగా పేదరికాన్ని నిర్మూలించాలనే ప్రధాన లక్ష్యంతో చేపడుతున్న ఈ పథకం సక్రమంగా అమలు చేసే బాధ్యత జిల్లా యంత్రాంగానిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం అమల్లో అవకతవకలకు చోటివ్వరాదని అన్నారు.

నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా పేదలందరికి ఇళ్లు నిర్మిస్తోంది. నిలువ నీడలేని అభాగ్యులందరికీ గూడు ప్రసాదిస్తోంది. ఇల్లు కట్టుకునే స్థోమత లేక ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పూరి గుడిసెల్లో అష్టకష్టాలు అనుభవించే పేద ప్రజలకు ప్రభుత్వం ఆలంబనగా నిలించి పక్కా గృహాలు నిర్మించడంతో ఏ కాలంలోనైనా చీకూచింత లేకుండా తమ జీవితం గడుపుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భావించి సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవడంతో జిల్లాల్లో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 47 లక్షల మంది, పట్టణ ప్రాంతాల్లో 13 లక్షల మంది ఇళ్లు లేని పేదలున్నారని గణాంకాలు చెబుతున్నాయి. వీరందరికి ఇందిరమ్మ కార్యక్రమంలో భాగంగా శాశ్వత గృహ సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని విధంగా, పెద్ద ఎత్తున గృహనిర్మాణ కార్యక్రమం చేపట్టింది. గృహనిర్మాణానికి అవసరమైనంత భూమి సేకరించడానికి జిల్లా కలెక్టర్లకు విశేషాధికారాలు అప్పగించి రాష్ట్ర ప్రభుత్వం. ఇందిరమ్మ కార్యక్రమం కింద రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన లక్షలాది గృహాల నిర్మాణంలో ఏ విధమైన అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకంగా ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

ఇందిరమ్మ అదనపు ప్రయోజనాలు

ఇందిరమ్మలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 66 లక్షల మంది నిస్సహాయిలకు ప్రతి నెల రెండు వందల రూపాయల చొప్పున పెన్షన్లు చెల్లిస్తోంది. నేరుగా లబ్ధిదారులకే పింఛన్ అందేలా ఏర్పాట్లు చేసింది. గతంలో 75 రూపాయలు ఉన్న ఈ పింఛన్ ఏప్రిల్ 2005 నుంచి వంద రూపాయలకు పెరిగింది. ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి కృషితో ఈ మొత్తం ఏప్రిల్ 2006 నుంచి 200 రూపాయలకు పెరిగింది.

ప్రతీ నెల ఒకటో తేదీన వృద్ధులకు, చేనేత కార్మికులకు, వితంతువులకు, వికలాంగులకు, జోగిని స్త్రీలకు పింఛన్ అందుతుంది.

ఇందిరమ్మ జీవిత బీమా

గ్రామీణ ప్రాంతాల్లోని భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు బీమా కల్పించేందుకు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి సంకల్పించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టానికి అనుగుణంగా గ్రామాల్లోని నిరుపేద కూలీలకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. దీని కింద కూలీలు చెల్లించాల్సిన రూ. 200 ప్రీమియంను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం భరిస్తున్నాయి. రాష్ట్రంలో 22 జిల్లాల్లో జిల్లా సమాఖ్యల ద్వారా కాల్‌సెంటర్లు ఏర్పాటు చేశారు. కాల్‌సెంటర్లో రిజిస్ట్రేషన్ జరిగిన 24 గంటల్లోపు 'బీమా మిత్ర' బృందం బాధిత కుటుంబాన్ని కలుస్తుంది. సత్వర సాయం కింద రూ. 5 వేలు చెల్లిస్తుంది. ఇందిర జీవిత బీమా పథకంలో సభ్యుడు మరణిస్తే అతని పిల్లలకు 9 నుంచి 12వ తరగతి వరకు ఉపకార వేతనాలను ప్రభుత్వం ఎల్ఐసీ ద్వారా అందిస్తుంది.

ఇందిర ప్రభ

రాష్ట్రంలో గత పేదలకు పంచిన భూములు ఎక్కడెక్కడయితే సాగుకు యోగ్యంగా లేవో, ఆ భూములను సమగ్రంగా అభివృద్ధి చేసి వ్యవసాయకంగా ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడం కోసం ఇందిర ప్రభ పథకాన్ని రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఈ పథకానికి రూ. 350 కోట్ల నిధులను విడుదల చేసింది. నిరుపేదలకు కేటాయించిన భూములను వ్యవసాయ యోగ్యంగా తీర్చిదిద్దడానికి ఇప్పటివరకు రూ. 312 కోట్లను వ్యయం చేసింది. తద్వారా 3.40 లక్షల ఎకరాల భూమిసాగులోకి వచ్చింది.

పావలా ప్రభంజనం

పావలా నాణెం వాడుకనుంచి కనుమరుగైనా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పావలా వడ్డీ పథకం సంచలనాలు సృష్టిస్తోంది. దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన పావలా వడ్డీ రాష్ట్రంలోని గ్రామీణ మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని ఆరు లక్షలకు పైగా మహిళా స్వయం సహాయక సంఘాలు పావలా పథకం ద్వారా ఆర్థిక సాధికారికత సాధిస్తూ ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.

“గ్రామీణ ప్రాంత నిరుపేద మహిళలు తమ కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడేందుకు ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. చాలా కుటుంబాలలో పురుషుల కంటే ఎక్కువగా ఆహర్నిశలు కష్టపడుతున్నారు. అలాంటి మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించి మహిళా సాధికారికత సాధించడానికి మా ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తోంది.”

మహిళా సాధికారికతను గొప్పగా చెప్పిన ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి మాటల్లో కాకుండా చేతల్లో చూపించారు. డ్వాక్రా గ్రూపులు, మహిళా స్వయం సేవక సంఘాలు తీసుకున్న రుణాలపై బ్యాంకులు ఎంత వడ్డీ నిర్ణయించినా లబ్ధిదారులు పావలా వడ్డీని మాత్రమే చెల్లిస్తారు. మిగతా వడ్డీని ప్రభుత్వం భరిస్తుంది. కరువుతో సతమతమవుతున్న గ్రామీణ పేద కుటుంబాలకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. పేద రైతుల ఆత్మహత్యలకు కారణమవుతున్న చక్రవడ్డీల బంధనాల నుంచి రైతులను విముక్తి చేయడానికి ఈ పావలా వడ్డీ పథకం ఎంతగానో ప్రయోజనం చేకూర్చుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పావలా వడ్డీ పథకం ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ఆశయాలకు ప్రతిరూపం.

పావలావడ్డీ రుణాలు

పథకం : **పావలా వడ్డీ**

లబ్ధిదారులు : 80 లక్షల మంది డ్వాక్రా మహిళలు

అమలు : జులై 1, 2004

కేటాయించిన నిధులు : రూ. 150 కోట్లు

ప్రయోజనం : మహిళ సాధికారికత

విశిష్టత : దేశంలో ఎక్కడా అమలులో లేని వినూత్న పథకం

పావలా వడ్డీ విస్తరణ

ఎవరికి : రైతులకు, చేనేత కార్మికులకు, ఇతర అల్పాదాయ వర్గాలకు

ఎప్పటినుంచి : 2008-09 నుంచి

కేటాయించిన నిధులు : రూ. 310 కోట్లు

లబ్ధిదారులు : 50 లక్షల మంది రైతులు, మరో 50 లక్షల మంది ఇతర వర్గాలు

రుణం ఎలా : తీసుకున్న రుణాలకు బ్యాంకులు 7-9 శాతం వడ్డీ నిర్దేశిస్తాయి. ఇందులో కేవలం పావలా వడ్డీ మాత్రమే రైతులు చెల్లిస్తారు. మిగతా మొత్తం ప్రభుత్వం చెల్లిస్తుంది.

పావలా వడ్డీ పూర్వాపరాలు

2004 శాసనసభ ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని అపద్ధర్మ ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 1న ఓ ఉత్తర్వు జారీ చేసింది. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను వడ్డీతో సహా తీర్చిన డ్వాక్రా సంఘాలకు వడ్డీలో 50 శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. కరువు కాటకాలతో మలమలమాడుతున్న గ్రామీణ పేదలకు ఆ కాస్తంత రాయితీలు ఏ మాత్రం ఊరటనివ్వవని, తాము అధికారంలోకి వస్తే నామమాత్రంగా కేవలం పావలా వడ్డీ (ఏడాదికి 3 శాతం)కి రుణాలందిస్తామని డాక్టర్ రాజశేఖరరెడ్డి అప్పట్లో ప్రకటించారు. అధికారంలోకి వచ్చాక మంత్రివర్గ సహచరులతో ఈ అంశంపై అనేకసార్లు చర్చించి, అధికారులు, ఇతర నిపుణులను సంప్రదించి పావలా వడ్డీ పథకాన్ని సెప్టెంబర్ 25, 2004న ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రయోజనం

ఈ పథకం వల్ల రాష్ట్రంలోని ఆరు లక్షలకు పైగా డ్వాక్రా గ్రూపుల్లోని సుమారు 80 లక్షల నుంచి కోటి మంది మహిళలు లబ్ధి పొందుతున్నారు. ప్రభుత్వానికి ఈ పథకం వల్ల 150 కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని అంచనా.

ప్రతి మహిళా లక్షాధికారి

ప్రారంభంలో కేవలం గ్రామీణ ప్రాంతాలకే ఈ పథకాన్ని పరిమితం చేసినా 2007 నుంచి దీన్ని పట్టణ ప్రాంత మహిళలను పథకం పరిధిలోకి చేర్చారు. ఈ పథకం ద్వారా గ్రామీణ మహిళలు లబ్ధి పొందడంతో పాటు, మహిళా స్వావలంబన దిశగా మహిళా సంఘాలు సాధించిన ప్రగతిని గమనించిన ప్రభుత్వం పట్టణ ప్రాంత మహిళలకు ఈ ప్రయోజనాన్ని అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాన్ని అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా ఎదగగలుగుతున్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నది ముఖ్యమంత్రి ఆశయం.

నేడు మహిళా సంఘాలు పావలా వడ్డీ అండతో రైతు ముంగిటకే వెళ్లి ధాన్యం, మొక్కజొన్న, ఇతర వ్యవసాయోత్పత్తులను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నాయి. రైతు ముంగిటకే వచ్చి మహిళా సంఘాలు వ్యవసాయోత్పత్తులు కొనుగోలు చేస్తుండడంతో రైతులకు రవాణా ఖర్చులు మిగలడంతో పాటు గిట్టుబాటు ధరలు లభిస్తున్నాయి. తాము అమ్మిన ఫలసాయానికి సక్రమంగా చెల్లింపులు జరుగుతుండటంతో రైతాంగానికి ఎంతో మేలు చేకూరుతోంది.

2004-05లో స్వయం సహాయక సంఘాలకు రూ.1,100 కోట్లు మాత్రమే రుణాలుగా అందించారు. 2005-06లో ఈ మొత్తాన్ని రెట్టింపు చేస్తూ రూ. 2,100 కోట్లకు పెంచారు. ఆ తర్వాత సంవత్సరం దీన్ని రూ.3,500 కోట్లకు పెంచారు. 2007-08 సంవత్సరంలో రైతులకు, స్వయం సహాయక సంఘాలకు రూ.7000 కోట్ల వరకు ఆర్థిక సాయం అందించారు. 2008-09 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 12,500 కోట్ల రూపాయలు పావలా వడ్డీ కింద రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది.

మారుతున్న గ్రామీణాంధ్రప్రదేశ్ రూపురేఖలు

ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ఆశయాలకు ప్రతిరూపంగా నిలిచే పావలా వడ్డీ పథకం గ్రామీణ మహిళల స్థితిగతులను పూర్తిగా మార్చేసింది. డ్వాక్రా సంఘాల్లో చేరిన మహిళల కుటుంబాలు ఎన్నో విధాల లాభాలు పొందుతున్నాయి. ప్రతి సభ్యురాలి వార్షిక ఆదాయం 1500 రూపాయల నుంచి 3000 రూపాయలకు పెరిగింది. రుణాల కోసం వడ్డీ వ్యాపారుల పై ఆధారపడడం బాగా తగ్గిపోయింది. సంఘ సమావేశాల్లో ఆరోగ్య సూత్రాలు తెలుసుకుంటున్న మహిళలు తమ పిల్లలకు క్రమం తప్పకుండా నూటికి నూరు శాతం మంది పిల్లలకు టీకా మందులు వేయిస్తున్నారు. బాల కార్మికుల సంఖ్య గణనీయంగా టీకా తగ్గింది. బడికెళ్లే ఆడపిల్లల సంఖ్య బాగా పెరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలను చైతన్యవంతులుగా చేయడం వల్ల బాల్యవివాహాలు, వరకట్నం వంటి దురాచారాలు బాగా తగ్గాయి.

పావలా వడ్డీ పథకం విస్తరణ

పావలా వడ్డీ పథకాన్ని విజయవంతంగా అమలు చేసి అద్భుత ఫలితాలు సాధించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని విస్తరించింది. రైతులకు, చేనేత కార్మికులకు, మైనారిటీలకు, ఇతర వెనుకబడిన వర్గాలకు, అల్పాదాయ వర్గాలకు కూడా విస్తరించింది. వ్యవసాయానికి పెట్టుబడులు బాగా పెరిగాయి. బ్యాంకులు, సహకార సంస్థలు ఎంత విరివిగా రైతులకు రుణాలిస్తున్నా ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి కూడా అధిక వడ్డీకి రుణాలు తీసుకోకతప్పడం లేదు. పంట చేతికొచ్చే సమయానికి ఈ వడ్డీ తడిసి మోపెడవుతుంది. ఈ అధిక వడ్డీలు చెల్లించలేక రైతాంగం పడుతున్న బాధలను చూసిన ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి ఈ వడ్డీ భారాన్ని తగ్గించాలని నిర్ణయించారు.

నిజానికి వ్యవసాయ రుణాలపై జాతీయ బ్యాంకులు వడ్డీ భారాన్ని 9 శాతం నుంచి 7 శాతానికి తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం 2006లోనే చర్యలు చేపట్టింది. ఈ భారాన్ని 3 శాతానికి తగ్గించాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యం. ఇందులో భాగంగానే 2008 నుంచి రాష్ట్రంలో పావలా వడ్డీ పథకాన్ని రైతులకు వర్తింపజేశారు. దీనివల్ల రాష్ట్రంలోని లక్షలాది మంది రైతాంగానికి ఎంతో మేలు చేకూరుతోంది.

స్వల్పకాలిక పంటరుణాలుగా వాణిజ్య బ్యాంకులు, సహకార నుంచి రుణాలు తీసుకున్న రైతులందరికీ ఈ పావలా వడ్డీ పథకం వర్తిస్తుంది. ఈ పథకం కింద స్వల్పకాలిక పంట రుణాలకు సకాలంలో ఆయా బ్యాంకులు, సహకార సంస్థలకు తిరిగి చెల్లించే ప్రతి రైతూ లబ్ధి పొందుతాడు. రైతు ఆయా బ్యాంకు, సహకార సంస్థకు చెల్లించాల్సిన వడ్డీ చెల్లించాక, ఆ వడ్డీ పరిమాణంలో మూడు శాతాన్ని అతని అక్కౌంటుకు ప్రభుత్వం జమ చేస్తుంది. వ్యవసాయ రంగ చరిత్రలో చారిత్రాత్మక పరిణామమైన ఈ వినూత్న పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం 2008-09 ఆర్థిక సంవత్సరంలో రూ. 310 కోట్లు కేటాయించింది.

"ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించాలంటే వ్యవసాయ, దాని అనుబంధ రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకు రుణ పరపతి సదుపాయాన్ని మరింతగా అందించడం చాలా అవసరం. అలా అందించే రుణాలు కూడా సాధ్యమైనంత తక్కువ వడ్డీభారం ఉండేలా రైతులకు అందించాలి. ఈ విధంగా వ్యవసాయ రంగానికి తమ వంతు చేయూతను నాబార్డ్, తదితర ఆర్థిక సంస్థలు అందించాలన్నదే నా సూచన. స్థూల జాతీయాదాయాన్ని పెంపొందించాలంటే వ్యవసాయ రంగానికి విరివిగా రుణాలు అందించడం తప్పనిసరని ఆర్థిక సహాయ సంస్థలు గుర్తించాలి."

వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు నాబార్డ్ రజతోత్సవాల్లో జులై 3, 2007న ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి చేసిన ఈ సూచన ఆర్థిక సహాయ సంస్థలను ఆలోచింపజేసింది.

అభయహస్తం

ఐదేళ్ల తర్వాత పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి ఆ దిశగా కీలకమైన ముందడుగు వేశారు. రాష్ట్రంలో విజయవంతంగా అమలయిన పావలావడ్డీ పథకానికి కొనసాగింపుగా అభయహస్తం పథకానికి రూపకల్పన చేశారు. దేశంలోనే వినూత్న పథకంగా పేరు తెచ్చుకున్న ఈ పథకంలో మహిళలకు బీమా, పింఛను సౌకర్యం కల్పిస్తుండడం విశేషం.

రూపాయి. . ఈ రోజుల్లో తక్కువ మొత్తం. దీంతోనే మహిళల జీవితాల్లో భద్రత తీసుకురావాలని సంకల్పించారు ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డిగారు. సింధువు, సింధువు కలిస్తే సాగరంగా మారినట్టు రోజుకు రూపాయి మదుపుతో ఇందిరాక్రాంతి సభ్యుల జీవితాల్లో కాంతి నింపడానికి సంసిద్ధులయ్యారు. పూర్తి పారదర్శకత, సభ్యుల చేతిలోనే నియంత్రణ, సరళమైన విధానం వెరసీ. . మహిళలకు అద్భుతమైన అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చింది రాష్ట్రప్రభుత్వం.

అభయహస్తం పథకాన్ని ఫిబ్రవరి 6, 2009న ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయం ఆవరణలో జరిగిన సభలో వేలాది మంది మహిళల హర్షధ్వానాల మధ్య అభయహస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడికక్కడే కొంతమంది లబ్ధిదారులకు పింఛన్ చెక్కులను పంపిణీ చేశారు.

"ఇవ్వాళ రాష్ట్ర మహిళలకు నిజంగా హోళీ పండుగ. వారు చిరకాలం గుర్తుంచుకునే శుభ సందర్భమిది. వృద్ధాప్యంలో కొడుకులు, కోడళ్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా సంపూర్ణ

స్వాతంత్ర్యం పొందిన రోజు" అని ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి కొనియాడారు. "అభయహస్తం మీ నేస్తం, మీ కష్టాలను తీరుస్తుంది" అని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

బీమాతో ధీమా - పింఛనుతో రక్షత

అభయహస్తంతో మహిళా సాధికారతలో సరికొత్త శకం ప్రారంభమయింది. స్వశక్తితో అభివృద్ధిలో కీలక భాగస్వాములవుతున్న ఆడపడుచులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో నెలవారీ పింఛను పథకం అమల్లోకి వచ్చింది. రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లోని కోటీ 25 లక్షల మంది 'ఇందిరా క్రాంతి పథం' సంఘాల మహిళలకు జీవితాంతం బాసటగా నిలిచే అపూర్వమైన పింఛను

మహిళల జీవితాల్లో కాంతి

రోజుకు రుపాయి : జీవితమంతా హాయి

పథకం పేరు : అభయహస్తం

ప్రారంభమైంది : ఫిబ్రవరి 6, 2009

సభ్యత్వ నమోదు : మార్చి 1, 2009

లక్ష్యం : మహిళలక బీమా కల్పించడంతో పాటు పింఛన్ సౌకర్యం

ఎంత ఖర్చు : కేవలం రోజుకు ఒక్కొక్కరికి రూపాయి మాత్రమే

మిగిలిన డబ్బు : ప్రభుత్వం అదనంగా ఒక్కో రూపాయి జత చేస్తుంది

బీమా: సహజ మరణానికి రూ.35 వేలు, ప్రమాదవశాత్తు మరణానికి రూ.75 వేలు

పథకానికి అర్హులు : రాష్ట్రంలో ఇప్పటివరకు కోటి 20 లక్షల మంది

పింఛన్ ఎప్పటినుంచి : 60 ఏళ్లు నిండిన నుంచి ప్రారంభమవుతుంది

పింఛన్ ఎంత : ఒక్కో మహిళకు నెలకు కనీసం రూ.500 తక్కువ కాకుండా

అదనపు ప్రయోజనాలు : సభ్యురాలికి పిల్లలకు ఉపకారవేతనం

పర్యవేక్షణ : ఎల్ఐసి, ప్రావిడెంట్ ఫండ్ అథారిటీ

ప్రత్యేకతలు : కోటి మందికి ఒకే రోజు బీమా కల్పించాలని ప్రణాళిక చేసుకున్నారు. నవంబర్ 1న ఈ కార్యక్రమం చేపట్టడం ద్వారా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో నమోదు అయ్యే అవకాశం ఏర్పడింది.

మరియు జీవితభీమా కల్పించే అభయ హస్తం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. తక్కువ పెట్టుబడి, ఎక్కువ ప్రతిఫలం కల్పించే ఈ పథకంలో రోజుకు రూపాయి సభ్యులు చెల్లిస్తే - అంతే మొత్తం ప్రభుత్వం జత కలుపుతుంది.

ఆర్థిక స్వావలంభనకు తోడు చేయూత

స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరిన మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ, అభివృద్ధిలో క్రియాశీల భాగస్వాములను చేయడం పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రాన్ని సుసంపన్నం చేయడంతో గణనీయమైన పాత్రను పోషిస్తున్న మహిళలకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పింఛను మరియు జీవిత బీమా సౌకర్యం కల్పించాలన్న ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి గారి ఆశయానికి అనుగుణంగా ఈ పథకం రూపొందించారు. అక్షరక్రమంలో అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను యావత్‌దేశానికే మార్గదరిశ్గా నిలిపే విప్లవాత్మకమైన ఈ పథకంలో భాగమయ్యే ప్రతి మహిళకు 60 ఏళ్లు దాటగానే కనీసం రూ. 500 తక్కువ కాకుండా పింఛను లభిస్తుంది.

ఒక్క రోజే కోటి మందికి ఖాతాలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ అభయహస్తం పథకానికి జూన్ 22 నుంచి సభ్యత్వ నమోదు ప్రారంభమయింది. జూన్ 22న ప్రారంభమయిన ఈ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం జూలై 21 వరకు కొనసాగింది. దరఖాస్తుల పరిశీలన, కంప్యూటరీకరణ సెప్టెంబర్ పది కల్లా పూర్తి చేస్తారు. అక్టోబర్ 10 నుంచి సభ్యుల పథకం అమల్లోకి వస్తుంది. నవంబర్ ఒకటిన కోటి 20 లక్షల మంది మహిళలకు

పెన్షన్ బాండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఒక్క రోజే ఇంత మంది వ్యక్తిగత బీమా ఖాతాలు తెరవనుండడం గిన్నీస్ పుస్తకంలో ఓ రికార్డుగా నమోదు కానుంది.

కనీస అర్హతలతో గరిష్ట మొత్తం

అభయహస్తం పథకంలో చేరాలనుకున్న మహిళలు కచ్చితంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారయి ఉండాలి. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండి పొదుపు చేయడానికి సిద్ధంగా ఉన్నవారికి అభయహస్తం పథకంలో సభ్యత్వం కల్పిస్తారు. ఈ పథకానికి కేవలం రోజుకు రూపాయి మాత్రమే చాలు. చెల్లించింది రూపాయే అయినా ప్రయోజనాలు మాత్రం తక్కువ కావు. అర్హులైన మహిళలను గ్రామసంఘం ధృవీకరించి అభయహస్తం పథకంలో సభ్యురాలిగా నమోదు చేయడానికి సిఫారసు చేస్తుంది. పథకానికి సంబంధించిన అన్ని వివరాలు కంప్యూటర్‌లో నిక్షిప్తం చేస్తారు. బ్యాంకుల భాగస్వామ్యంతో పూర్తి పారదర్శకంగా పథకాన్ని నిర్వహిస్తారు. అన్నింటికంటే మిన్నగా రాష్ట్ర ప్రభుత్వమే మహిళల జీవితానికి బాధ్యత వహిస్తుంది.

రోజుకు రూపాయి - జీవితమంతా హాయి

అభయహస్తం పథకంలో నమోదయిన సభ్యురాలు కనీసం రోజుకు ఒక రూపాయి చెల్లిస్తే చాలు. నెలకు ఒక్కసారి రూ.30 లేదా, మూడు నెలలకు ఒకేసారి రూ. 90 చెల్లించినా ఫరవాలేదు. స్వయం సహాయక సంఘమే బ్యాంకులోని అభయహస్తం ఖాతాలో డబ్బు చెల్లించి సమాఖ్య కంప్యూటర్‌లో వివరాలను నమోదు చేయిస్తుంది. సభ్యురాలి వాటా ధనానికి అదనంగా ప్రభుత్వం కూడా నెలకు రూ.30 చొప్పున సభ్యుల ఖాతాకు చెల్లిస్తుంది. ఆదాయమును బట్టి వాటాధనమును రోజుకు రెండు, మూడు, లేదా నాలుగు వరకు పెంచుకోవచ్చు. ఎంత ఎక్కువ చెల్లించే వారికి అంత ఎక్కువ పింఛను పొందే అవకాశం ఉంటుంది.

మహిళలకు ప్రయోజనాలెన్నో. .

60 ఏళ్లు నిండగానే. . చాలా మంది మహిళలకు పని చేసే శక్తి ఉండదు. కుటుంబ సభ్యులు లేదా మరొకరిపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇటువంటి ఇబ్బందుల నుంచి ఈ పథకం కాపాడుతుంది. ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి ఆలోచనల నుంచి వచ్చిన అభయహస్తం. . మహిళల పాలిట కల్పతరువు. అభయహస్తం పథకంలో చేరిన సభ్యుల వయస్సు 60 ఏళ్లు నిండగానే. . ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతి నెలా కనీసం రూ. 500 తగ్గకుండా పింఛను ఇస్తారు. జమ చేసిన మొత్తం అధికంగా ఉంటే పింఛను అధికంగా వస్తుంది. సభ్యురాలి మరణానంతరం జమ చేసిన వాటాధనానికి అదనంగా



ప్రభుత్వ వాటా మరియు అన్నింటికీ వడ్డీతో సహా నామినీకి చెల్లించబడుతుంది. 18 సంవత్సరాలకే పథకంలో చేరి 60 సంవత్సరాల వయస్సు వరకు డబ్బు చెల్లించిన మహిళలకు నెలకు రూ. 2118 వరకు పింఛను వస్తుంది. ఏవైనా కారణాలతో మధ్యలో వైదొలగిన సభ్యులకు జమ జేసిన మొత్తాన్ని వడ్డీతో కలిపి చెల్లిస్తారు.

జీవితానికి బీమా - కుటుంబానికి భీమా

అభయహస్తం పథకంలో కీలకమైన అంశం జీవిత భీమా. ఇంటికి ఆసరాగా ఉండి హఠాత్తుగా మరణిస్తే కుటుంబం దిక్కులేనిదవుతుంది. ఇలాంటి పరిస్థితి రాకుండా. . అభయహస్తం కాపాడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అండతో పథకంలో చేరినవారికి బీమా సౌకర్యం కల్పిస్తుంది. పింఛను పథకంలో నమోదయిన 18 నుంచి 59 ఏళ్లలోపు వయస్సు కలిగిన సభ్యులకు జీవిత బీమా సౌకర్యం వర్తింపజేస్తారు. సామాజిక భద్రత ప్రయోజనాలు కల్పిస్తారు. సహజ మరణానికి గురయితే రూ. 35 వేలు, ప్రమాదవశాత్తు మరణమయితే రూ.75 వేలు చొప్పున కుటుంబ సభ్యులకు బీమా మొత్తం ప్రభుత్వం చెల్లిస్తుంది.

అభయహస్తంతో అదనపు ప్రయోజనాలు

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అభయహస్తంలో అదనపు ప్రయోజనాలూ ఉన్నాయి. ఒక్క పింఛన్, బీమానే కాదు. . పిల్లలు చదువుకోడానికి ఆసరా కూడా కల్పిస్తోంది ఈ పథకం. ఇద్దరు పిల్లలకు విద్యకు సాయం చేసేలా రూపకల్పన చేశారు. పింఛను పథకంలో నమోదయిన సభ్యురాలి యొక్క ఇద్దరు పిల్లలు 9వ, 10వ తరగతి లేదా ఇంటర్మీడియట్ మరియు ఐటిఐ చదువుతుంటే వారికి నెలకు రూ.100 చొప్పున సంవత్సరానికి రూ.1200 ఉపకారవేతనం ప్రభుత్వం అందిస్తుంది. ఈ మొత్తం నేరుగా బ్యాంకుల్లో జమ చేస్తారు. అంటే అభయహస్తంలో చేరిన మహిళలకు తమ బతుకు మీదే కాదు, పిల్లల భవిష్యత్తు మీద కూడా భరోసా కలుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం సదుద్దేశంతో మొదలు పెట్టిన ఈ పథకంలో చేరడానికి ఇప్పటికే లక్షలాది మహిళలు ఆసక్తి చూపుతున్నారు. తమ జీవితంలో వెలుగులు పంచే ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యులు కావడానికి ముందుకొస్తున్నారు. సమసమాజ స్థాపనకు, పేదరిక నిర్మూలనకు తోడ్పడడంతో పాటు. . భవిష్యత్‌పై ఆశలు రేకేత్తించే ఈ పథకం రాష్ట్రానికే గర్వకారణం. అభయహస్తం పథకంతో దేశ యపనికపై రాష్ట్రానికి ప్రత్యేక స్థానం వస్తుందనడంలో అతిశయోక్తి లేదు. ఆ మైలురాయికి రాష్ట్రం చేరిన రోజు డాక్టర్ వైయస్ కల నెరవేరినట్టే.

అందరికీ ఆరోగ్యం - రాష్ట్రం సుభిక్షం

ఆరోగ్యమే మహాభాగ్యం,హెల్త్ ఈజ్ వెల్త్, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రమైన, దేశమైన ప్రగతిబాటలో నడుస్తుంది. స్వయంగా డాక్టర్ అయిన ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ. అందుకే దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో వైద్య శాఖకు ముగ్గురు మంత్రులున్నారు.

నిరుపేదల సంజీవని రాజీవ్ ఆరోగ్యశ్రీ

అనారోగ్యం ఎవరికైనా ఒకే విధమైన బాధ కలిగిస్తుంది. దురదృష్టవశాత్తు పేదల ఆరోగ్యభద్రత గురించి ఇంతవరకు ఎవరూ పెద్దగా పట్టించుకోకపోవడం వల్ల బీద, బిక్కి, అనారోగ్యం పాలైతే ఆదుకునే నాథుడు

కరువయ్యాడు. ఒక డాక్టర్‌గా రోగి బాధ తెలిసిన డాక్టర్ రాజశేఖరరెడ్డి పేదలకు ఆరోగ్య భద్రతపై శ్రద్ధపెట్టి 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పేరిట బీదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుబాటులోకి తెచ్చారు.

రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుపేదలకు అపర సంజీవనిగా నిలిచి ప్రాణదానం చేస్తోంది 'రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం'. పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం పేదల పాలిట వరమని చెప్పడంలో అతిశయోక్తి ఏ మాత్రం లేదు. ఈ పథకం ద్వారా నిరుపేదలకు ధనవంతులతో సమానంగా కార్పొరేటు స్థాయి ఆస్పత్రులలో ఉచితంగా వైద్య సౌకర్యాలు అందుతున్నాయి. క్యాన్సర్, గుండెపోటు, కిడ్నీ సంబంధిత వ్యాధులున్నవారికి కోరుకున్న ఆస్పత్రులకు తరలించి ఉచితంగా ఖరీదైన వైద్యంతో పాటు భోజన వసతి, రానుపోను ఖర్చులు అందజేస్తున్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పథకం నిరుపేదలకు ప్రాణదానం చేస్తోంది. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని దుర్భరస్థితిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు "నేనున్నా"ంటూ కొండంత భరోసా ఇస్తోంది 'రాజీవ్ ఆరోగ్యశ్రీ". దీర్ఘకాలిక, ప్రమాదకర వ్యాధులకు ఖరీదైన వైద్యం ఇప్పుడు నిరుపేదలకు 'ఆరోగ్యశ్రీ' పుణ్యమా అని అందుబాటులోకి వచ్చింది.

పథకం రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108

ప్రారంభం : ఏప్రిల్ 2007 (మూడు జిల్లాలో ప్రయొగాత్మకంగా అమలు)

రాష్ట్రవ్యాప్తంగా అమలు : జులై 17, 2008

లక్ష్యం : రాష్ట్రంలోని నిరుపేదలందరికి ఉచితంగా వైద్యం, ఆరోగ్య సేవలు

ప్రీమియం : ఒక్కో కుటుంబానికి రూ. 219

చెల్లించేది : రాష్ట్ర ప్రభుత్వం

బీమా మొత్తం : రూ.1,50,000 అవసరమైతే అదనంగా మరో 50 వేలు

'ఆరోగ్యశ్రీ' పథకం తమ జీవితాల్లో కొత్త వెలుగు తెచ్చిందని, పేదల పాలిట పెన్నిధిగా ఈ పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి అజన్మాంతం రుణపడి ఉంటామని చెప్పుకునే వారి సంఖ్య రాష్ట్రంలో అసంఖ్యాకం.

రాష్ట్రంలోని నిరుపేదలందరికి ఉచితంగా వైద్య, ఆరోగ్య సేవలందించే లక్ష్యంతో రూపొందించిన పథకం 'రాజీవ్ ఆరోగ్య శ్రీ'. 2007 ఏప్రిల్‌లో శ్రీకాకుళం, అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పథకం కింద లక్షా 50 వేల రూపాయల వరకు బీమా సదుపాయం లభిస్తుంది. అవసరమైతే మరో 50 వేల రూపాయల వరకు చెల్లింపులు జరుపుతారు. ఒక్కో కుటుంబంపై ప్రభుత్వం 219 రూపాయలు ప్రీమియం చెల్లిస్తోంది.

పేదల పాలిట ప్రాణదాతగా నిలిచిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుపేదలందరి కి ప్రస్తుతం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుతున్నాయి. రాష్ట్రంలోని తెల్లకార్డులున్న నిరుపేద కుటుంబాలలోని సుమారు 6.55 కోట్ల మందికి 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' ద్వారా ఆరోగ్య బీమా సదుపాయం లభిస్తోంది.

ఈ పథకం గురించి పూర్తి వివరాలు అందించడానికి, తగిన సాయం చేయడానికి 'ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్' టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1800-425-7788 ఏర్పాటు చేసింది.

ప్రయోజనాలు

తెల్ల రేషన్ కార్డు (తెలుపు, అన్నపూర్ణ, అంత్యోదయ) కలిగి ఉన్న కుటుంబాల వారందరూ ఈ పథకానికి అర్హులే. తెల్లకార్డు కలిగిన కుటుంబాల వారందరికి హెల్త్ కార్డు వర్తింపు. కుటుంబానికి ల క్షన్నర రూపాయల బీమా.

☆ ఆస్పత్రుల్లో పైసా చెల్లింపు లేకుండా ఆధునిక శస్త్రచికిత్సలు/చికిత్సలు

☆ మోటార్ వాహన చట్టపరిధిలో వచ్చే గాయాలకు కూడా పథకం వర్తింపు

☆ ఖర్చు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది.

☆ సలహాలు, సూచనలు ఇచ్చేందుకు 'ఆరోగ్యమిత్ర'ల నియామకం

☆ ఆస్పత్రుల్లో ప్రత్యేక కౌంటర్లు, ప్రాధాన్యత సేవలు

☆ అవసరమైన చోట శస్త్ర చికిత్స అనంతర సేవలు ఉచితం (సలహాలు, పరీక్షలు, మందులు)

పథకం వర్తింపు కోసం తెల్లరేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకుంటారు. రేషన్ కార్డుపై ఫొటోలు ఉన్న వారంతా లబ్ధిదారులంతా ఈ పథకానికి అర్హులే. ఈ పథకం వర్తింపుకు వయస్సుతో పనిలేదు.

ఆరోగ్యశ్రీ పథకం కింద 2008 నవంబర్, డిసెంబర్ మాసాల్లో 45 వేల మందికి ఆపరేషన్లు జరిగాయి. ఇది ప్రపంచ రికార్డు. ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. చిత్తశుద్ధితోనే ఇది సాధ్యమైందన్నది కాదనలేని సత్యం.

ఆరోగ్యశ్రీ సేవలు పొందడం ఎలా?

గ్రామీణ రోగులు మొదట దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తారు. అక్కడ 'ఆరోగ్య మిత్ర' కార్యకర్తల సాయంతో సంబంధిత నెట్‌వర్క్ ఆస్పత్రికి వెళ్తారు.

ఒకవేళ వ్యాధిగ్రస్తులు నేరుగా నెట్‌వర్క్ ఆస్పత్రికి వెళ్తే 'ఆరోగ్య మిత్ర' కార్యకర్తలు రిఫరల్‌కార్డు, రేషన్‌కార్డు తనిఖీ చేసి, రోగ నిర్ధారణ పరీక్షల నిమిత్తం తోడ్పాటు అందిస్తారు. రోగనిర్ధారణ జరిగాక ఆస్పత్రిలో రోగిని చేర్చుకొని 'ముందస్తు అనుమతి పత్రం' కోసం బీమా సంస్థకు, ట్రస్టుకు దరఖాస్తు పంపుతారు.

షరుతులన్నీ పూర్తయితే బీమా సంస్థ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు అధికారులు ముందస్తు అనుమతి పత్రం జారీ చేస్తారు. రోగికి నెట్‌వర్క్ ఆస్పత్రిలో ఉచితంగా శస్త్రచికిత్స లేక చికిత్స అందిస్తారు. చికిత్స చేశాక నెట్‌వర్క్ ఆస్పత్రి వారు రోగిని డిశ్చార్జి చేసి. ఫీజు వివరాలు, సంబంధిత పత్రాలను బీమా కంపెనీకి పంపుతారు.

ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన రోగిని అవసరాన్ని బట్టి ఏడాది పాటు ఉచితంగా మందులు అందజేస్తారు.

104, 108 సేవలు

గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలందించేందుకు అత్యవసర సేవల నిర్వహణ మరియు పరిశోధనా సంస్థ (ఎమర్జెన్సీ మెడికల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ EMRI) సేవలతో పాటు 108 (అంబులెన్స్) సేవలతో పాటు 104 హెల్ప్‌లైన్ (ఫోన్) ద్వారా సేవలందిస్తోంది.

ఆపదలో ఆపన్న హస్తం 108

రోడ్డు ప్రమాదం, గుండెపోటు, కష్టకాన్పు, మూర్ఛవ్యాధి, అగ్ని ప్రమాదం, ఇలా ఏ ఆపద ముంచుకొచ్చినా వెంటనే వైద్యం అందితేనే ప్రాణం దక్కుతుంది. ఇటువంటి సదుపాయాన్ని 108 అత్యవసర అంబులెన్స్ వల్ల లభిస్తుంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరిగినా 108కి ఫోన్ చేస్తే చాలు, ఆఘమేఘాల మీద అంబులెన్స్ ప్రమాదస్థలానికి వచ్చి వెనువెంటనే వైద్య సేవలు అందిస్తూ రోగులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి ప్రాణాపాయస్థితి నుంచి రక్షిస్తుంది. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉచిత వైద్య సేవలతో పాటు నిత్యం ఎన్నో ప్రాణాలను కాపాడుతోంది 108.

అత్యవసర వైద్య సేవలందించేందుకు వీలుగా అంబులెన్స్‌లో ఆక్సిజన్, వెంటిలేటర్, డిఫిబ్రిలేటర్, మానిటర్, ఇసిజి వంటి పరికరాలతో పాటు వైద్యరంగంలో శిక్షణ పొందిన సిబ్బంది ఉంటారు 108 వాహనంలో.

108 నంబర్‌కు ఫోన్ చేస్తే ఎలాంటి బిల్లు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఈ నెంబర్‌కు ఎవరైనా, ఎప్పుడైనా ఫోన్ చేయవచ్చు.

108 కి ఫోన్ చేస్తే చాలూ క్షణాల్లో 'కుయ్యి కుయ్యి' అంటూ దేవదూతలా వాలుతుంది అంబులెన్స్ వాహనం. యమధర్మరాజును దూరం దూరమంటు తోసేస్తుంది. సంజీవని పర్వతమంటారు గ్రామీణులు.

నడిచే వైద్యశాల 104

సమాజంలోని అట్టడుగు వర్గాలు, దారిద్ర్యరేఖకు దిగువనున్న వారికి కూడా మెరుగైన నాణ్యమైన ఆరోగ్య సంరక్షక సేవలందించే ఉదాత్త లక్ష్యంతో ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ప్రారంబించిన సేవ 104. కుగ్రామాలు, తండాల్లోని పేదలకు వారి ముంగిట్లోనే ఉచితంగా ఆరోగ్య సేవలందించే మొబైల్ ఆస్పత్రి 104.

పారామెడిక్స్, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్లతో కూడిన '104' సంచార వైద్యవాహనం వివిధ సేవలు అందిస్తుంది. నెలనెలా నిర్ణీత రోజున ఈ వాహనాలు వివిధ గ్రామాలకు వెళతాయి. ఇందులోని సిబ్బంది గర్భవతులకు వైద్యపరీక్షలు జరిపి మందులిస్తారు. వారి ఎత్తు, బరువు వంటి కొలతలు తీసుకుంటారు. తల్లీబిడ్డలకు అవసరమైన పోషకాహారం అందిస్తారు. అలాగే అధిక రక్తపోటు, మధుమేహం, ఉబ్బసం, క్షయ, మూర్ఛ, రక్తహీనత వంటి దీర్ఘకాలిక రోగాలతో బాధపడే గ్రామస్తులకు నెలకు సరిపడా మందులు కూడా ఇస్తారు.

అందరికి ఆరోగ్యం

అందరికి ఆరోగ్యం అనే ప్రభుత్వ లక్షసాధనకు 104 వాహనాలు తోడ్పాటు నందిస్తున్నాయి. వైద్య సేవల్లో భాగంగా ప్రజలకు ఆరోగ్య సేవలందించేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ సెంటర్. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక సలహా కేంద్రం రాష్ట్రంలోని కోట్లాది మందికి 24 గంటలు సేవలందిస్తోంది. 104 నంబర్‌కు ఫోన్ చేస్తే చాలు ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషల్లో సమాచారం ఇస్తారు. ఈ నంబరుకు ఫోన్ చేస్తే ఎటువంటి ఛార్జీ పడదు.

రెండు రూపాయలకు కిలో బియ్యం

కిలో రూ. 2 కే బియ్యం. ఇది ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం. రాష్ట్రంలో పేద వర్గాల జీవనస్థాయిని పెంచేందుకు దోహదం చేసే ప్రక్రియ. తట్టతో మట్టి మోసినా, చెమటలు కక్కుతూ రిక్షా లాగినా, ఎయిర్ కండిషన్డ్ కారులో ప్రయాణం చేసినా అందరూ తినేది అన్నమే. అయితే పేదరికం శాపం వల్ల చాలా మందికి కడుపు నిండా అన్నం తినే అదృష్టం లేకుండాపోయింది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న డాక్టర్ రాజశేఖరరెడ్డి పేదల పాలిట కల్పతరువుగా ఉండే రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించారు.

రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, మిల్లర్లను ఎగుమతులకు అనుమతిస్తూండే వాతావరణంలో బియ్యం ధర కిలో రూ. 15కి తక్కువ లేకుండా పోయింది. అంటే నలుగురు సభ్యులుండే పేద కుటుంబానికి బియ్యం మీద అయ్యే వ్యయం రూ. 500 నుంచి రూ. 1000 దాకా పడుతుంది. "ఈ కష్టం నుండి బయట పడేదేలా.." అన్న

అప్పుడు - ఇప్పుడు

పథకం పేరు	:	**రూ. 2 కేజీ బియ్యం**
లబ్ధి ఎవరికి	:	అల్పాదాయ వర్గాలకు, పేదలకు
ప్రారంభించింది	:	ఏప్రిల్ 9, 2008
ఎక్కడ	:	మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో
లబ్ధిదారులు	:	తెల్లరేషన్ కార్డులున్న కోటి 73 లక్షల మంది
బడ్జెట్ ఏడాదికి	:	రూ. 1940 కోట్లు
పంపిణీ	:	రాష్ట్ర వ్యాప్తంగా 41,943 చౌక ధరల దుకాణాల ద్వారా

అనుబంధ పథకాలు

★ అభ్యుదయ అన్న యోజనం పథకం కింద 14,48,859 మందికి రూ. 2 కేజి బియ్యం

★ అన్నపూర్ణ పథకం కింద 56,221 కుటుంబాలకు ఉచితంగా బియ్యం సరఫరా

★ నాలుగు వేల మంది చేనేత కార్మికులకు కూడా ఉచితంగా బియ్యం సరఫరా

గతంలో

★ 1982లో శ్రీ విజయభాస్కరరెడ్డి సీఎంగా ఉన్నప్పడు రూ. 1.90 పైసలకే కేజీ బియ్యం

★ 1983లో శ్రీ ఎన్టీ రామారావు సీఎంగా ఉన్నప్పడు రెండు రూపాయలకే కిలో బియ్యం

★ 1982-83లో బహిరంగ మార్కెట్లో కిలో బియ్యం ధర రూ. 3 మాత్రమే

ప్రస్తుతం

★ 2008లో డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా రూ. 2 కేజీ బియ్యం పథకం

★ 2008లో బహిరంగ మార్కెట్లో కిలో బియ్యం ధర రూ.16- రూ.18 మధ్య

★ ఏటా రూ. 2 కేజీ బియ్యంపై ప్రభుత్వం ఖర్చు చేస్తున్న మొత్తం రూ. 2000 కోట్లు

ప్రశ్నకు డాక్టర్ రాజశేఖరరెడ్డి మదిలో మెదిలిన ఆలోచనే ఈ రెండు రూపాయల కిలో బియ్యం పథకం. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 88 లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నారు. దీనికి గత ఏడాది బడ్జెట్‌లో 1940 కోట్ల రూపాయలు కేటాయించారు.

రాష్ట్రవ్యాప్తంగా 41,943 చౌక ధరల దుకాణాల ద్వారా ఈ బియ్యం అందించేందుకు ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో బియ్యం పథకాన్ని ప్రారంభించారు. తెల్లరేషన్ కార్డులున్న కోటి 73 లక్షల మందితో పాటు అభ్యుదయ అన్నయోజన పథకం కింద అర్హులైన 14 లక్షల 48 వేల 859 మందికి కిలో బియ్యం రెండు రూపాయలకే అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏప్రిల్, 2008 నుంచి 2,97,295 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందజేస్తున్నారు.

రెండు రూపాయల కిలో బియ్యం పథకం వల్ల ఖజానాపై రూ. 1980 కోట్ల భారం పడుతోంది. 2004కు ముందు బిపిఎల్ కార్డుల సంఖ్య తక్కువగా ఉన్నందున భారం ఎక్కువగా పడలేదు. అప్పటిక, ఇప్పటికి కార్డుల సంఖ్య బాగా పెరిగిపోవడంతో భారం కూడా భారీగా ఉంది. అయితే పేదల ప్రయోజనాల ను దృష్టిలో పెట్టుకుని ఈ పథకాన్ని ఎలాగైనా అమలు చేయాలని డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి నిర్ణయించారు. దీంతో పాటు అన్నపూర్ణ పథకం కింద 56,221 మందికి ఉచితంగా బియ్యం సరఫరా చేస్తున్నారు. నాలుగు వేల మంది చేనేత కార్మికులకు కూడా ఉచితంగా బియ్యం ఇస్తున్నారు.

రెండు రూపాయల కిలో బియ్యం బోగస్ లబ్ధిదారులకు చేరకుండా, అక్రమార్కుల పంచన చేరకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. బియ్యం పక్కదారి పట్టకుండా ముమ్మరంగా తనిఖీలు చేయడంతో పాటు, గ్రామాల్లో ప్రతీ నెల సోషల్ ఆడిట్ చేస్తున్నారు. ఈ తనిఖీ కూడా ప్రజల సమక్షంలోనే జరుగుతుంది. ఇక కార్డుదారులే నేరుగా వస్తేనే బియ్యం ఇస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజన సహకార సంస్థ సాయాన్ని తీసుకుటంటున్నారు. జిల్లాల వారీగా కలెక్టర్లతో ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. మండల స్థాయిలో బియ్యం నిల్వ కేంద్రాలను సీనియర్ అధికారి ఒకరు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. బియ్యం రీసైక్లింగ్ జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయంలో భారత ఆహార సంస్థ

(ఎఫ్‌సీఐ) ఏరియా మేనేజర్లను అప్రమత్తం చేశారు. రాష్ట్రంలో నుంచి ఇతర ప్రాంతాలకు సబ్సిడీ బియ్యం తరలి వెళ్లకుండా చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు ఉధృతం చేయాలని నిర్ణయించారు.

మార్కెట్‌లో బియ్యం ధర రూ. 18లకు చేరుకుంది. కష్టజీవుల ఆందోళనను, వారు పడుతున్న ఇబ్బందిని ప్రభుత్వం గుర్తించింది. అందుకే కిలో బియ్యం రెండు రూపాయలకు పేదలందరికి అందజేయాలని డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించింది. ఏప్రిల్ 9, 2009 న ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

ఈ పథకం రాష్ట్రంలోని తెల్లరేషన్ కార్డులున్న కోటి 85 లక్షల కుటుంబాలన్నింటికి మేలు చేకూరుస్తుంది. దాదాపు 80 శాతం నిరుపేదలకు రెండు రూపాయలకు కిలోబియ్యం లభిస్తోంది. ఒక్కో కుటుంబానికి నెలకు 20 కిలోల చొప్పున కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందిస్తోంది ప్రభుత్వం.

పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించారు డాక్టర్ రాజశేఖరరెడ్డి "1982లో శ్రీ విజయభాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కిలో రూ. 1.90 పైసలకే పేదలకు బియ్యం సరఫరా చేసే పథకాన్ని ప్రవేశపెట్టారు. 1983లో ఎన్టీ రామారావు ప్రభుత్వం రెండు రూపాయలకే కిలో బియ్యం అందించే కార్యక్రమం ప్రారంభించింది. అయితే ఆ రోజులలో బహిరంగ మార్కెట్లో కిలో బియ్యం ధర మూడు రూపాయలే ఉండేది. కానీ ఈ రోజు పరిస్థితి వేరు. మార్కెట్లో కిలో బియ్యం రూ. 16 నుంచి రూ. 18 వరకు ఉంది. అయినా రెండు రూపాయల కే కిలో బియ్యం అందించి పేద కుటుంబాలకు కడుపు నిండా అన్నంపెట్టాలని మా ప్రభుత్వం ఆశిస్తోంది. అందుకోసం భారమే అయినా 2000 కోట్ల రూపాయలు ఏటా ఖర్చు చేయాలని సంకల్పించాం".

"గతంలో కిలో బియ్యం సరఫరా చేసిన సమయంలో అప్పటి జనాభాలోని 30 శాతం మందికి మాత్రమే ప్రయోజనం లభించింది. ఇప్పుడు మా ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం వల్ల 85 శాతం మంది పేదలు లబ్ధిపొందుతున్నారు. ఈ విధంగా ఎన్టీఆర్ సారథ్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాటి కంటే మా ప్రభుత్వం ఇప్పుడు అమలు చేసిన నిర్ణయం మరింత సాహోసోపేతమైనది."

"రెండు రూపాలయకే కిలో బియ్యం పథకం ద్వారా కోటి 58 లక్షల కుటుంబాలకు బియ్యం అందజేయడానికి ముందుకు కదిలాం. పేద కుటుంబాలకు నిత్యావసరమైన సరుకులు కూడా తక్కువ ధరలకే అందించాలనేది మా ప్రభుత్వ సంకల్పం. సబ్సిడీ ధరలపై కందిపప్పు, వంటనూనెలను సరఫరా చేయడానికి నిర్ణయించాం. అది కూడా అమలు చేస్తే అయిదుగురు సభ్యులున్న ఒక్కో కుటుంబానికి అవసరమైన నిత్యావసర సరుకులను తక్కువ ధరకే అందించగల

ాగుతాం. కందిపప్పు కిలో 35 రూపాయలకు, పామాయిల్ లీటర్ 45కు సమకూర్చడానికి సన్నాహాలు చేస్తున్నాం."

"తెల్లరేషన్ కార్డులు పొందడానికి ఇంతవరకు ఆదాయం ప్రాతిపదికగా తీసుకుంటున్నాం. ఏడాదికి 24,000 రూపాయల వరకు వార్షిక ఆదాయం ఉన్న వాళ్లంతా అర్హులేనంటున్నాం. ఆ పరిమితికి దగ్గర్లో ఉన్న అల్పాదాయ వర్గాల వారికి కూడా ఊరట కల్పించడం కోసం వారికి కూడా రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రయోజనం అందజేయాలనేదే నా ఆశ. అందుకే ఆదాయ పరిమితిని 36,000 రూపాయలకు పెంచాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది."

తెల్లరేషన్ కార్డులకు ఆదాయ పరిమితి పెంపు

ఆదాయ పరిమితికి లోబడి ఉన్న వారికి మే, 2008 నుంచి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డుకు గతంలో ఉన్న రూ. 20 వేల పరిమితిని రూ. 60 వేలకు పెంచారు. ఇక పట్టణాల్లో రూ. 24 వేల ఆదాయ పరిమితిని రూ. 75 వేలకు పెంచారు. అదనంగా తెల్లరేషన్ కార్డులు జారీ చేయడం వల్ల అదనంగా సుమారు 300 కోట్ల రూపాయల వరకు సబ్సిడీ భారాన్ని ప్రభుత్వం భరిస్తోంది. వీరందరికి నెలకు రూ. 110లకే నిత్యావసరాలను ఇవ్వాలని నిర్ణయించింది.

రాజీవుని బాటలో . . .

దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు- రైతే వెన్నెముక. వరుసగా కరువు 2004 వరకు రావడంతో రైతులు కష్టాలతో కన్నీళ్ళు పెట్టుకున్నారు. పల్లెలు అలక్షమయ్యాయి. ఈ నేపథ్యంలో రైతాంగాన్ని ఓదార్చి, వారిలో ధైర్యాన్ని నూరిపోసే లక్ష్యంతో ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి రాజీవ్ పల్లెబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.



రంగారెడ్డి జిల్లా చేవేళ్లలో జూన్ 13, 2004 ఆదివారం నాడు ప్రారంభమైన ఈ పల్లెబాట కార్యక్రమానికి అనూహ్య స్పందన, అపూర్వ ఆదరణ లభించింది. చేవేళ్ల, షాబాద్, శంషాబాద్, మహేశ్వరం, కందుకూరు, యాచారం, ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్ మండలాల్లోని 43 గ్రామాల్లో ముఖ్యమంత్రి సుమారు 11 గంటల పాటు అవిశ్రాంతంగా పర్యటించారు. పదహారణాల రైతు బిడ్డగా కనిపించే తమ ప్రియతమ ముఖ్యమంత్రికి దారి పొడవునా రైతులు, గ్రామీణులు నిండు మనసుతో నీరాజనాలందించి తమ సమస్యలు నివేదించుకున్నారు.

హరితాంధ్రప్రదేశ్ లక్ష్యం

వ్యవసాయరంగానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చి, రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా మారుస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు. ''ఈ ప్రభుత్వం రైతులది- రైతులకు

రాజీవ్ పల్లెబాట

కార్యక్రమం	:	రాజీవ్ పల్లెబాట
ప్రారంభించింది	:	జూన్ 13, 2004
ఎక్కడ	:	రంగారెడ్డి జిల్లా చేవెళ్ల
లక్ష్యం	:	రైతులకు ఓదార్పు నివ్వడం, ధైర్యాన్ని నూరిపోయడం
పర్యటన ఉద్దేశ్యం	:	ప్రభుత్వ పథకాలను వివరించడం, ఆత్మహత్యలను నివారించడం
నిధుల సమీకరణ	:	రైతులకు సాయం చేసేందుకు నిధులు సేకరించడం
పర్యటించింది	:	రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో

పల్లెబాటలో కార్యాచరణ

★ రైతుల సమస్యలు తెలుసుకోవడం, దరఖాస్తులు స్వీకరించడం

★ పల్లెబాటలో స్వీకరించిన దరఖాస్తులు నెలలోగా పరిష్కరించడం
జిల్లా అధికారులతో సమస్యలకు అక్కడిక్కడే పరిష్కారం ఆలోచించడం

★ లబ్ధిదారులకు అక్కడిక్కడే రుణాల పంపిణీ

★ వలసలు నిరోధించడం, సొంత గ్రామాల్లోనే ఉపాధి కల్పించడం

తీసుకున్న ప్రధాన నిర్ణయాలు

★ డ్వాక్రా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు

★ పలు సాగునీటి ప్రాజెక్టులకు, అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు

★ ఆంధ్ర-తెలంగాణాలను కలిపే వారధి నాగార్జునసాగర్‌లో ప్రారంభం

★ యువతకు ఉపాధి కల్పించే రాజీవ్ స్వయంశక్తి ప్రారంభం

★ డీఎస్సీలో అభ్యర్థుల వయోపరిమితి 45 ఏళ్లకు పెంపు

★ పేదలకు భూపంపిణీ చేయాలని పల్లెబాటలోనే నిర్ణయం, ప్రకటన

★ నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ బాధిత గ్రామాలకు చేయూత

★ పేదల ఆరోగ్యానికి నామమాత్రపు ప్రీమియంతో బీమా

★ ప్రజాదరణ పొందిన ఆరోగ్యశ్రీ పథకానికి పల్లెబాటలోనే అంకురార్పణ

★ ప్రతి మండలానికి కోటి రూపాయల నిధుల మంజూరు

అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో 46 వేల కోట్ల రూపాయల ఖర్చుతో జలయజ్ఞం ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదనంగా 65 లక్షల ఎకరాలకు నీరిచ్చి సాగుభూమిగా మారుస్తామని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీ ఇచ్చి రైతుల ను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, అదుపు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని, రైతు ఉత్పత్తులకు గిట్టుబాటైన మద్దతు ధర అందిస్తామని తెలిపారు. "ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఉచిత విద్యుత్ ఫైలుపై సంతకం చేసి, 1192 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిల ను మాఫీ చేశాం. మిగిలిన హామీలు కూడా నెరవేరుస్తాను, నన్ను నమ్మండి." అని డాక్టర్ రాజశేఖరరెడ్డి చెప్పారు.

కరువు ప్రాంతాల్లో బయోడీజిల్ ప్లాంట్లు

వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్ర కరవు తాండవిస్తున్న ప్రాంతాల్లో బయోడీజిల్ ప్లాంట్లను ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. "ప్రత్యామ్నాయ ఇంధన వనరులుగా ఉపకరించు అడవి ఆముదం, కానుగ వంటి చెట్లను పెంచి ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు. ఇందుకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం. గ్రామాల్లో నిరాదరణకు గురవుతున్న కులవృత్తుల వారిని ప్రోత్సహిస్తాం. పావలా వడ్డీకి రుణాలిచ్చి మహిళలను, చేతివృత్తుల వారిని ఆదుకుంటాం. ఈ ఏడాది ఆరు లక్షల ఇళ్లను నిర్మించి పేదలకు ఇస్తాం. మైనారిటీలకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం."

ఆత్మహత్య ఆలోచనే వద్దు

"సమస్యలకు చావు పరిష్కారం కాదు, ఆత్మహత్య చేసుకోవాలనుకునే ఆలోచనే దరి చేరనీయకండి. ఇలాంటి నిర్ణయం తీసుకునే ముందు ఒక్కక్షణం మీ భార్యబిడ్డల గురించి ఆలోచించండి. మీ నిర్ణయంతో వారిని అనాథలుగా చేసి, మరిన్ని కష్టాలు పెట్టకండి. మా ప్రభుత్వం రైతులకు,

మహిళలకు, దళితులకు, చేతివృత్తుల వారికి, చేనేతలకు అన్ని వేళల్లో అండగా ఉండి ఆదుకుంటుంది. రుణాలకు సంబంధించి రైతులపై ఎవరయినా ఒత్తిడి తెస్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి. అధికారులకు మీ ఇబ్బందులు తెలియజేయండి. నిర్బంధ రుణ వసూళ్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం."

రైతన్నలూ ధైర్యంగా ఉండండి, అండగా మేముంటాం. వ్యవసాయానికి సాగునీరు, త్రాగునీరు కల్పనకు మరియు గ్రామీణ ఉపాధి హామీ అంశాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తామని ముఖ్యమంత్రి వివరించారు.

ప్రజల మధ్య ప్రజల మనిషి

రాజీవ్ పల్లెబాట కార్యక్రమంలో ముఖ్యమంత్రి అధికార హోదాను పక్కనబెట్టి ప్రజలతో కలిసిపోయారు. పల్లెప్రజలను ఆప్యాయంగా పలకరించి, మైక్ ఇచ్చి మరీ సమస్యలను చెప్పమన్నారు. రైతన్నలు చద్దికూడు తిన్నట్టుగానే మధ్యాహ్నం వేళ తాను కూడా పొలంగట్టునే భోజనం చేశారు. నిర్విరామంగా గంటల కొద్ది మైళ్ల దూరం పర్యటించినప్పటికి అలుపు, సొలుపు లేక ఆహ్లాదంగా కనిపించారు. స్థానిక సమస్యలకు తక్షణమే స్పందించి తగు చర్యలు కోసం హామీ ఇచ్చారు. దారి పొడవునా పార్టీ పతకాల రెపరెపలు, బాణసంచాతో స్వాగతం చెప్పిన గ్రామీణులకు ఆత్మస్థైర్యాన్ని నూరిపోసి, కార్యక్రమ లక్ష్యాన్ని సాధించారు.

రాజీవ్ నగరబాట

ప్రజాపక్షపాతిగా మరోసారి రుజువు చేసుకున్నారు ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి. రాజీవ్ పల్లెబాట నుంచి అంకురార్పణ చేసిన నగరబాటతో పట్టణ ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నించారు డాక్టర్ వై.యస్.. బస్తీల్లోకి నేరుగా వెళ్ళి సమస్యలు తెలుసుకోవడం, అక్కడికక్కడే పరిష్కారమార్గం చూపడం, నెలరోజుల్లోగా శాశ్వతంగా పరిష్కరించడం ఇదీ నగరబాట లక్ష్యం. ఉద్యమ స్ఫూర్తితో ప్రారంభించిన ఈ పథం పట్టణాలు, నగరాల్లో గొప్ప మార్పు తీసుకువచ్చింది. ఎన్నడూ అధికారులను చూడని బస్తీ వాసులు తమ వద్దకే ప్రతినిధులంతా రావటంతో సంతోషం వ్యక్తం చేశారు.

పట్టణాల సమస్యలకు పరిష్కారమార్గం

నగరాలు, పట్టణాలలో పౌర సమస్యల పరిష్కారానికి చుక్కానిగా అనదగిన రాజీవ్ నగరబాట కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి జనవరి 9, 2005న ప్రారంభించారు. ప్రజా మన్ననలు

పొందిన రాజీవ్ పల్లెబాటకు అంకురార్పణ జరిగిన రంగారెడ్డి జిల్లానే రాజీవ్ నగరబాట కార్యక్రమానికి వేదకయింది. పల్లెబాట తరహాలోనే నగరాల్లోనూ సమస్యల పరిష్కారానికి కృషి చేసేదే రాజీవ్ నగరబాట.

ప్రజలతో మమేకం

కార్యక్రమం పేరు : రాజీవ్ నగరబాట

లక్ష్యం : నగర ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం

ఏమి చేస్తారు : పట్టణాలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, పేదల బస్తీల అభివృద్ధి, పక్కా ఇళ్ళ నిర్మాణం, ఉపాధి కల్పన, శిక్షణ, ఇతర మౌళిక సదుపాయాలు

ప్రారంభం : జనవరి 9, 2005న ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి ప్రారంభించారు

ఎక్కడ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నియోజకవర్గం రాజేంద్రనగర్ మున్సిపాలిటీలో

పరిధి : రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, పట్టణాలు, నగరాలలో ఉంటుంది

ఎలా సాగుతుంది : వీలైనన్ని చోట్ల ముఖ్యమంత్రి పర్యటన - ఇతర చోట్ల మంత్రులు, జిల్లా అధికారులు, రాష్ట్ర బృందాలతో పాటు, మున్సిపల్ కమీషనర్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్ అధికారులు

అనుబంధ పథకాలు : నగరబాటలో భాగంగా రాజీవ్ గృహకల్ప పథకం

లక్ష్యం : పట్టణ సామాన్యులకు సొంతింటి కల నెరవేర్చడం

ఎలా : ప్రభుత్వ సబ్సిడీతో ఇళ్ళ నిర్మాణం, అద్దెకు చెల్లించే మొత్తంతో రుణవాయిదా

అర్హులు ఎవరు : సంవత్సరానికి రూ.36 వేల లోపు ఆదాయం ఉన్నవారు

ఎన్ని ఇళ్ళు : రాష్ట్ర వ్యాప్తంగా ఐదేళ్ళలో 15 లక్షల ఇళ్ళు

రాజీవ్ గృహకల్ప

మురికివాడలను పేదల బస్తీలుగా పరిగణించాలని సూచించిన ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి రాజీవ్ నగరబాటలో పట్టణ ప్రజల వసతి కల్పనకు వినూత్న పథకాన్ని ఆవిష్కరింపజేసారు. పట్టణాలలో నెలవారీ అద్దె మొత్తాన్ని రుణ వాయిదాలుగా చెల్లించడం ద్వారా సొంతింటివారుగా మారడానికి వీలు కల్పించే రాజీవ్ గృహకల్ప పథకాన్ని ప్రారంభించారు.

గ్రామాలలోని బడుగు, బలహీన వర్గాల వారి గృహకల్పన కోసం ఇందిరా ఆవాస్ యోజన అమలవుతుండగా..., ఇప్పుడు పట్టణాలలో ఉన్న అల్పాదాయ వర్గాల వారికి (సంవత్సరానికి రూ.36 వేల ఆదాయంలోపు) రాజీవ్ గృహకల్ప పథకాన్ని ప్రత్యేకించారు. అద్దె ఇళ్ళలో ఉంటూ సొంతింటి కోసం కలలుగనే అల్పాదాయ కుటుంబాల వారికి సహాయం చేయడానికి ఈ పథకం ఉపకరిస్తుంది.

చేవెళ్ళ నియోజకవర్గంలోని రాజేంద్రనగర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభమైన రాజీవ్ నగరబాట కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రాజీవ్ గృహకల్ప పథకానికి శంకుస్థాపన చేశారు. రంగారెడ్డి జిల్లాలోని పది మున్సిపాలిటీలలోని పట్టణ పేదలకు ఈ పథకం ద్వారా లక్ష ఇళ్ళను కట్టించి ఇస్తారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో ప్రయోగాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల పరిధిలో వచ్చే ఐదేళ్ళలో 15 లక్షల ఇళ్ళు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించామని ముఖ్యమంత్రి తెలిపారు.

అడుగడుగునా ప్రజానీరాజనం

రాజేంద్రనగర్‌లోని గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్‌డి)లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం రాజీవ్ నగరబాటకు వేదికయింది. ఈ కార్యక్రమంలో నగరబాట జ్యోతి వెలిగించిన ముఖ్యమంత్రి లాంఛనంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఐదు గంటల పాటు సాగిన ముఖ్యమంత్రి తొలి రాజీవ్ నగరబాట కార్యక్రమంలో రాజేంద్రనగర్ మున్సిపాలిటీలో ఆరుకోట్ల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. పట్టణాలలో పేదరికం, నిరుద్యోగం, రక్షిత మంచినీరు, గృహ నిర్మాణానికి సంబంధించిన సమస్యలను ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. వాటి పరిష్కారానికి సకల చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దశలవారీగా చేపట్టబోయే ప్రణాళికను నగర ప్రజలకు వివరించారు.

సమస్యలతో సతమతమవుతున్న పేదలకు పదేపదే వారి దుర్భర పరిస్థితులను గుర్తు చేసే విధంగా వారి కాలనీలను మురికివాడలుగా పిలవడం బాగోలేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక నుంచి ఈ కాలనీలను పేదల బస్తీలుగా పరిగణించాలని అధికారులకు సూచించారు. పట్టణాల సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేకించి రాపిడ్ అసెస్‌మెంట్ అండ్ ఫీడ్‌బ్యాక్ ఆఫ్ టౌన్స్ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

రాజేంద్రనగర్‌లో పలు వార్డుల్లో పర్యటించిన ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి ప్రజల నుంచి విజ్ఞాపనలను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారిని అడిగి తెలుసుకున్నారు. జనవరి 19న ముఖ్యమంత్రి రాజీవ్ నగరబాట కార్యక్రమాన్ని పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించారు. తాడేపల్లిగూడెం, భీమవరం మున్సిపాలిటీల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రతి పట్టణంలో యువత ఉపాధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, ఒక్కో పట్టణంలో రెండు వేల మంది యువతకు కంప్యూటర్ శిక్షణ ఇప్పించి వారికి కార్పొరేట్ సంస్థల్లో ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. నెలకు కనీసం మూడు వేల వేతనం పొందేలా వారికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

జనవరి 24, 2005న విశాఖపట్నం జిల్లాలో నగరబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. వంశధార, జంఝావతి నదులపై చేపట్టిన ప్రాజెక్టులను, పోలవరం ఎడమకాలువ పనులను సకాలంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీకే రుణాలిస్తామని, ఒక్క విశాఖ జిల్లాలోనే రూ.100 కోట్ల రుణాలు ఇప్పిస్తున్నామని తెలిపారు.

పట్టణాలలో చెత్త కుళ్ళిపోయి పలు ఆరోగ్య సంబంధిత సమస్యలకు కారణమవుతుండడంతో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కుళ్ళిన చెత్తను వర్మీ కంపోస్ట్‌గా మార్చు ప్రక్రియ ప్రభుత్వం చేపట్టిందని, ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరిస్తారని తెలిపారు.

పట్టణాలలో యాచకుల బెడద పెరిగిందని, వారి పునరావాసానికి బెగ్గర్ హోమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యాచకుల పట్ల సానుభూతితో వ్యవహరిస్తామని, వారికి తగిన పని కల్పిస్తామని ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి చెప్పారు.

నెలరోజుల్లో పరిష్కారం

రాజీవ్ నగరబాటలో సేకరించే దరఖాస్తులకు నెల రోజుల్లో పరిష్కారం చూపించాలని ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి అధికారులను సూచించారు. పట్టణాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి, మౌళిక సదుపాయాల మెరుగుదలకు దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల నుంచి అందే ప్రతి దరఖాస్తు, ఫిర్యాదును కంప్యూటర్‌లో నమోదుచేసి వాటి స్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి ఉద్దేశించిన రాఫ్ట్ బృందాలను ప్రతి పట్టణంలోనూ ఏర్పాటు చేసి పట్టణ సమస్యలు, అవసరాలను అధ్యయనం చేయాలని, నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. రాఫ్ట్ బృందాలతో కలెక్టర్లు నియమించిన ప్రత్యేక అధికారులు, సంబంధిత మున్సిపల్ కమీషనర్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగాల ఉన్నతాధికారులు ఉంటారు.

రైతన్నలో విరిసిన చైతన్యం

ఆంధ్రప్రదేశ్‌ను హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రైతాంగ సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం మరో విప్లవాత్మక కార్యక్రమాన్ని అమలు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా నేలను నమ్ముకుని బతుకుతున్న లక్షలాది మంది వ్యవసాయదారుల కోసం ఏప్రిల్ 25, 2005 నుంచి మే 15, 2005 వరకు రైతు చైతన్యయాత్రను నిర్వహించింది. స్వయంగా రైతు అయిన మన ఆదర్శ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖరరెడ్డి మదిలో మెదిలిన ఆలోచనకు అక్షరరూపం ఈ రైతు చైతన్యయాత్ర.

పంట ఖర్చును తగ్గించుకుని, దిగుబడిని పెంచే వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరించడానికి ఉద్దేశించిన ఈ రైతు చైతన్యయాత్రలలో వ్యవసాయ శాఖతో పాటు అన్ని అనుబంధ రంగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రైతాంగాన్ని చైతన్యవంతులను చేయడానికి కృషి చేశారు. రాష్ట్రంలో 49,905 గ్రామాల్లో రైతు చైతన్యయాత్రలను దిగ్విజయంగా నిర్వహించారు.

రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ శాసనసభ నియోజకవర్గం కొత్తపల్లిలో ఏప్రిల్ 25, 2005న ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి రైతు చైతన్యయాత్రను లాంఛనంగా ప్రారంభించారు. రైతుల పరిస్థితిని

గమనించి, వారికి మేలు జరిగే కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

సాగు పద్ధతులలో ఆధునిక విధానాల గురించి, పంట మార్పిడి పద్ధతుల గురించి, గిట్టుబాటు ధర లభించే పంటలు వేయవలసిన అవశ్యకత గురించి రైతులకు వివరించడానికి ఉద్ధేశించిన చైతన్యయాత్రలలో గ్రామగ్రామాన రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చైతన్యయాత్రలు ప్రారంభం కాకముందే సంబంధిత శాఖల సిబ్బందిని సమాయత్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ రఘువీరారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి చైతన్య యాత్రల ఉద్దేశాలను, సిబ్బంది రైతాంగానికి మార్గదర్శకత్వం వహించవలసిన తీరును ప్రత్యేకంగా వివరించారు. వ్యవసాయ సంబంధిత అంశాలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు తక్కువ పెట్టుబడి అధిక నాణ్యమైన ఉత్పత్తులను సాధించే దిశగా రైతులను చైతన్యపరచడానికే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు.

ప్రభుత్వ పరంగా రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న విధానాలను వివరించడంతో పాటు బ్యాంకుల ద్వారా రుణాల సహాయం పొందని రైతుల జాబితా రూపొందించి, రాబోయే ఖరీఫ్ -2005

రైతురాజ్యం

కార్యక్రమం : రైతు చైతన్య యాత్ర

లక్ష్యం : హరితాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం

ఎవరికోసం : రాష్ట్రంలోని రైతన్నలందరి కోసం

ప్రారంభించింది : ఏప్రిల్ 25, 2005న

ఎక్కడ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నియోజకవర్గం కొత్తపల్లిలో

ఎన్ని గ్రామాల్లో : రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 49,905 గ్రామాల్లో

ఎప్పటివరకు : మే 15వ తేదీ వరకు

ఎంతమంది రైతులకు సందేశం : కోటి మంది రైతులకు సందేశం

ప్రయోజనం : దిగుబడి పెంచుకోవడం, పంట ద్వారా అధిక ప్రయోజనం పొందడం; కొత్త తరహా సాగు పద్ధతులు నేర్వడం, క్షేత్రస్థాయి సమస్యలకు పరిష్కారం

ఎవరెవరు పాల్గొంటారు : వ్యవసాయ, అటవీ, విద్యుత్, మత్స్య, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖల అధికారులు, మంత్రులు, పట్టు పరిశ్రమ, వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రతినిధులు, బ్యాంకుల ప్రతినిధులు, అధికారులు

ఎలా జరుగుతుంది : పల్లెల్లోనే రైతులతో భేటీ, అక్కడికక్కడే సమస్యలకు పరిష్కారం



పంట కాలానికి సకాలంలో రుణాలు ఇప్పించడానికి అధికారులు ఈ యాత్రలలో భాగంగా ప్రత్యేక శ్రద్ధ వహించారు. అలాగే విత్తనాలు, ఎరువులు, ఎరువులు, ప్రత్యామ్నాయ పంటలు, నీటి యాజమాన్యం అంశాల గురించి వచ్చే ఖరీఫ్ కోసం పంట ప్రణాళిక సిద్ధం చేయడానికి అనుబంధ సంస్థల అధికారుల ద్వారా సమగ్ర అభివృద్ధి పథకాల రూపకల్పన కోసం రైతాంగం సలహాలు తీసుకున్నారు.

వ్యవసాయ శాఖతో పాటు బ్యాంకులు, సామాజిక అటవీశాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం, విద్యుత్ శాఖ, మత్స్యశాఖ, మార్కెటింగ్ శాఖ, పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ చైతన్య యాత్రలకు హాజరయ్యారు. రైతాంగాన్ని చైతన్యవంతం చేయడంతో పాటు రైతులు ఇచ్చిన సలహాలను స్వీకరించారు.

రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలో రైతు చైతన్యయాత్రను ప్రారంభించిన తర్వాత బహిరంగసభలో ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి మాట్లాడారు.

"2004-05లో 9 లక్షల మంది రైతులకు పంట రుణాలు ఇప్పించాం. ఈ సంవత్సరం మరో 12,27,784 మంది రైతులకు పంట రుణాలు ఇస్తున్నాం. 2003-04లో రూ.7,902 కోట్ల పంట రుణాలు పంపిణీ చేస్తే 2004-05 సంవత్సరంలో రూ.10,285 కోట్ల రుణాలు మంజూరు చేశాం. రాష్ట్రంలో 2003-04 వరకు మొత్తం 22 లక్షల మంది రైతులు రుణ సహాయం పొందితే, ఒక్క ఏడాది (2004-05)లోనే 9 లక్షల మందికి పంట రుణాలు ఇచ్చాం. ప్రభుత్వం రైతు సంక్షేమం పట్ల తన చిత్తశుద్ధిని చాటుకున్నదనడానికి ఇంతకన్నా పెద్ద రుజువు ఏముంటుంది? ఆర్భాటాలకు పోకుండా సాగు పద్ధతులపై రైతన్నలో చైతన్యం తీసుకురావడమే ఈ రైతు చైతన్యయాత్రలకు రూపకల్పన చేశాం."

"రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్ది, రైతాంగంలో నూతన ఉత్తేజాన్ని, మనోస్థైర్యాన్ని నింపడానికి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. రైతన్నలకు అన్ని రకాల మేలు జరుగుతుంది. అన్ని విషయాల్లో వారిని ఆదుకుంటాం."

పనికి హామీ - బతుకుకు ధీమా

ఒక చిన్న ఆలోచన . . . కోట్లాది మంది జీవితాల్లో మహోన్నత మార్పు ఎలా తెచ్చిందో చెప్పడానికి ఉపాధి హామీ పథకం చక్కటి ఉదాహరణ. వర్షాధార వ్యవసాయంపై ఆధారపడ్డ మనదేశంలో నిరుద్యోగ సమస్య నివారించడానికి యూపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీగారి మదిలో మెదిలిన ఈ ఆలోచనే జాతీయ ఉపాధిహామీ చట్టంగా మారింది. ఈ పథకం ఆశయాన్ని, ప్రేరణను అందిపుచ్చుకున్న గౌరవనీయ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి గారు రాష్ట్రంలో సక్రమంగా అమలు జరిగేలా చూస్తూ అద్భుతమైన అభివృద్ధికి నాంది వేశారు. పథకం అమలులో పూర్తి పారదర్శకత, పోస్టాఫీసుల ద్వారా వేతనం, మధ్యవర్తుల ప్రమేయం లేకపోవడం నిజంగా అభినందనీయం.

ఒకనాడు చేతినిండా పనిలేక, నోటిలోకి ముద్ద పోక ఇబ్బందులు ఎదుర్కొన్న పల్లెవాసులు నేడు ఉపాధిహామీ పథకం చలువతో సగర్వంగా పనులు చేసుకుంటున్నారు. కండబలంతో కొండలు పిండి చేసే సత్తా ఉన్నా అది ఇన్నాళ్లు నిర్వీర్యంగా ఉంది. అందివచ్చిన ఈ పథకంతో పనిచేసే అవకాశం కల్పించినందుకు సర్కార్‌కు లక్షలాది పల్లె ప్రజలు వందనాలు తెలుపుతున్నారు.

నిరుపేదలకు ఆసరా

చట్టం : **జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం**

పార్లమెంట్‌లో ఆమోదం పొందింది : సెప్టెంబర్ 2005లో

పథకం పేరు : జాతీయ ఉపాధిహామీ

లక్ష్యం : నిరుపేదలకు ఉపాధి కల్పించడం

ఎన్నిచోట్ల : దేశవ్యాప్తంగా 200 జిల్లాల్లో

రాష్ట్రంలో : 13 జిల్లాల్లో

ప్రారంభమైంది : ఫిబ్రవరి 2, 2006

ఎక్కడ : అనంతపురం జిల్లా బండ్లపల్లె గ్రామంలో ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, యూపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ, ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా

ఏడాదికి ఎన్ని రోజులు పని : రోజుకు 8 గంటల చొప్పున వంద రోజులకు తగ్గకుండా

కూలీ : రోజుకు 80 రూపాయలు చొప్పున

పథకంలో మార్పు - చేర్పులు

తొలి ఏడాది విస్తరణ : 2007లో దేశంలో మరో 150 జిల్లాలకు

రెండో ఏడాది విస్తరణ : 2008లో పూర్తి స్థాయిలో దేశంలోని అన్ని జిల్లాలకు

ఎప్పటి నుంచి : ఏప్రిల్ 1, 2008 నుంచి అమల్లోకి

కూలీ పెంపు : రూ. 80 నుంచి రూ. వందకు పెంపు

ఎప్పటి నుంచి : మే 21, 2009

వందరోజులు పని చేసిన కూలీల సంఖ్య : రాష్ట్రంలో కోటి 36 లక్షలు

భవిష్యత్తు ఆశ : ఉపాధి హామీ కూలీ రూ. 125 చేస్తామని డాక్టర్ వై.యస్. భరోసా

ప్రత్యేకతలు : పోస్టాఫీస్‌లో జాబ్ కార్డుల ద్వారా కూలీ చెల్లింపు - అవినీతికి అస్కారం లేని వ్యవస్థ ఏర్పాటు - కూలీల వివరాలు**www.nregp.ap.gov.in** లో రాష్ట్రంలో 64 లక్షల మంది వివరాలు)



ఉపాధిహామీ పథకం కింద వంద రోజులు పనిచేసే అవకాశం కల్పించి, ఒక్క రోజు కూలీ రూ. 100 చెల్లిస్తున్నారు. ఒక్కో జిల్లాల్లో కనీసం రెండు లక్షల మందికి అవకాశం రావాలన్న డాక్టర్ వై.యస్ రాజశేఖరరెడ్డి మాటలే స్ఫూర్తిగా.. మే 19న ఒక్క విజయనగరం జిల్లాలో 2,15,875 మంది కూలీలకు పని కల్పించి అరుదైన రికార్డు సాధించారు.

పని చేసే హక్కు

జాతీయ గ్రామీణఉపాధిహామీ చట్టం ద్వారా రూపొందించిన ఈ పథకంలో వంద రోజుల పని పొందడం కూలీల హక్కు. గ్రామీణ ప్రజల్లో దారిద్ర్యరేఖ దిగువన నివసించేవారికి సెమీ, అన్‌స్కిల్డ్ పని కల్పించి తద్వారా వారిలో కొనుగోలు శక్తి పెంపొందించడం ఉపాధిహామీ చట్టం ముఖ్యలక్ష్యం. ధనిక, పేద ప్రజల మధ్య ఆదాయ అసమానతల్ని తగ్గించడానికి ఈ చట్టం ఉపకరిస్తుంది. కనీస వేతనం వద్ద పనిచేయడానికి ఇష్టపడ్డ గ్రామీణ కుటుంబాల్లోని వయోజనులకు ప్రతి ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల పని కల్పించడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం. ఈ చట్టం ద్వారా పని చేసే హక్కును కల్పిస్తోంది ప్రభుత్వం.

అనంతపురంలో అంకురార్పణ
ఫిబ్రవరి 2, 2006,
ఒక కీలక సన్నివేశానికి తెర లేచిన రోజు,
వేదిక : అనంతపురం జిల్లా బండ్లపల్లె
విషయం : జాతీయ ఉపాధిహామీ పథకం ప్రారంభం

దేశవ్యాప్తంగా 200 జిల్లాల్లో నిరుపేద గ్రామీణ కుటుంబాలకు కనీసం వంద రోజుల పాటు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో తలపెట్టిన జాతీయ ఉపాధిహామీ పథకాన్ని ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్, యూపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ అనంతపురంలో ప్రారంభించారు. స్త్రీ, పురుషులనే బేధం లేకుండా.. అందరికి రోజుకు రూ. 80 కనీస వేతనంతో ఆయా ప్రాంతాల్లో తక్షణ అభివృద్ధి పనులను చేపట్టడం ఈ పథకం లక్ష్యం.

పార్లమెంట్ చట్టం ద్వారా అమల్లోకి వచ్చిన ఈ పథకాన్ని ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చారిత్రాత్మకమైందని పేర్కొన్నారు. "జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సాధారణమైన అభివృద్ధి పథకం ఎంత మాత్రం కాదు, దేశంలో పని కావాలనే కోరే ప్రతి పేదవానికి చట్టబద్ధంగా వంద రోజుల పని హక్కు కల్పించే న్యాయబద్ధమైన చట్టం ఈ పథకం. ఇందులో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా, ఖర్చు పెట్టే ప్రతి పైసాకు ఆయా గ్రామాల ప్రజలే బాధ్యత వహించాలి, లెక్క చెప్పాలి. స్వాతంత్ర్య భారతవనిలో పేదరికం, అసమానతలు తొలిగిపోవాలి, నాటి సమరయోధులు కలలు కన్నప్పటికి దేశంలో ఇంకా మిలియన్ల సంఖ్యలో ప్రజలు దారిద్ర్యంతో ఉండకూడదనే లక్ష్యంతో ఈ చట్టాన్ని అమలులోకి తెచ్చాం. కరువు, పేదరికంలాంటి సమస్యలతో సతమతమవుతున్న అనంతపురం లాంటి జిల్లా నుంచి ఈ పథకాన్ని ప్రారంభించడం నాకెంతో ఊరట కలిగిస్తోంది. సమచార హక్కు చట్టాన్ని వినియోగించుకుని ఈ పథకంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మీ అందరిపైనా ఉంది" అని అన్నారు.

జాతీయ ఉపాధిహామీ పథకాన్ని విప్లవాత్మకమైందని పేర్కొన్నారు యూపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ. "పని కల్పించుకుంటే ప్రభుత్వాన్ని నిలదీసే హక్కు ఈ చట్టం ద్వారా పేదలకు సంక్రమిస్తుంది. ఈ పథకం అమలులో గ్రామ పంచాయితీలు, మహిళలు త్రికరణశుద్ధిగా భాగస్వాములై పేద ప్రజలకు ఉపాధి కల్పించాలి. గ్రామీణ పేద ప్రజల సౌకర్యార్థం త్రాగునీరు, మౌలిక సదుపాయాలు, విద్య, వైద్య సౌకర్యాల కల్పన కోసం త్వరలో భారత్ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తాం. పేద ప్రజల అభివృద్ధి కోసం కేంద్ర పభుత్వం, ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి సారథ్యంతో నడుస్తున్న రాష్ట్రప్రభుత్వం కలిసి పని చేసి పేదరిక నిర్మూలనను బాటలు వేయాలి" అని సోనియాగాంధీ ఆకాంక్షించారు.

జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి చరిత్రాత్మకమైందిగా అభివర్ణించారు - "కరవును శాశ్వతంగా రూపుమాపి, రైతుల ఆత్మహత్యలను, కూలీల వలసలను అరికట్టే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంతో గొప్పది. ఇటువంటి పథకాన్ని మన రాష్ట్రం నుంచి అత్యంత వెనుకబడిన కరవు జిల్లా అనంతపురం నుంచి వ్యవసాయ కూలీలకు జాతీయ ఉపాధిహామీ పథకం కింద వివిధ రకాల పనులు కల్పించేందుకు ఒక కోటి 12 లక్షల రూపాయల వ్యయంతో రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను గ్రామసభ ఆమోదించింది" అని డాక్టర్ రాజశేఖరరెడ్డి అన్నారు.

జాబ్‌కార్డుతో మారుతున్న జాతకం

పథకంలో భాగంగా పేద కుటుంబాలకు జాబ్‌కార్డులను జారీ చేశారు. ఇవి పొందిన కుటుంబాలకు గ్రామపంచాయతీ పరిధిలోనే పని కల్పించారు. చేసిన పని జాబ్‌కార్డులో నమోదయ్యేలా పర్యవేక్షిస్తున్నారు. కూలీలకు వారం వారం పోస్టాఫీసు ద్వారా మాత్రమే వేతనం చెల్లిస్తున్నారు. దీని వల్ల మధ్యవర్తులు, దళారీల ప్రమేయం తగ్గి, కూలీలకు న్యాయంగా రావాల్సిన వేతనం చేతికందుతోంది. 8 గంటల పాటు పని చేసిన ప్రతి కూలీకి, ఇన్నాళ్లు రోజుకు రూ. 80 చొప్పున కనీస వేతనం ఇచ్చారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఉపాధిహామీ పథకం ముఖ్యమైందని చెప్పిన డాక్టర్ వై.యస్ రెండోసారి అధికారంలోకిరాగానే.... ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. రోజుకు ఇచ్చే కూలీని రూ. 80 నుంచి వందకు పెంచారు. అధికారంలోకి వచ్చిన రోజు మే 21, 2009 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. దీనికి తోడు ఈ కూలీని రూ.125 చేయాలని కేంద్రానికి విన్నవించారు. ఇక పని ప్రదేశంలో తాగునీరు, పిల్లల సంరక్షణకు ఆయా, విశ్రాంతి తీసుకోవడానికి నీడను కల్పించడం వంటి పనులలో ఒంటరి మహిళలకు, వికలాంగులకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు.

కో.. అంటే కోటిమంది

ఇప్పటివరకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా కోటి 15 లక్షల 30 వేల 674 జాబ్ కార్డులను రాష్ట్రంలో అందజేశారు. లబ్ధిదారుల సంఖ్య ఏకంగా 2 కోట్ల 62 లక్షల ఏడు వేల మంది కావడం విశేషం. పథకాన్ని ఎక్కువగా వినియోగించుకున్న జిల్లాల్లో వరంగల్ ప్రథమస్థానంలో నిల వగా.., నల్గొండ రెండో స్థానం దక్కించుకుంది. మొత్తం మీద ఈ ఆర్థిక సంవత్సరంలో 61 కోట్ల 70 ల క్షల నిధులను ప్రభుత్వం ఈ పథకం కింద ఖర్చు పెట్టింది. ఇక పనుల కేటాయింపులో విజయనగరం జిల్లా అరుదైన మైలురాయి దాటింది. మే 19న ఒక్కరోజే విజయనగరం జిల్లాలో 2,15,875 మంది కూలీలకు పని కల్పించారు.

పల్లెల్లో అద్భుతాల ఆవిష్కరణ

పని చేయడానికి ప్రతి పల్లెల్లో కూలీలు ముందుకు రావడంతో లక్షలాది ఎకరాలలో పండ్లతోటలను అభివృద్ధి చేశారు. నూరుశాతం సబ్సిడీలో ఎకరాకు సుమారు రూ. 15 వేల చొప్పున ఖర్చు పెట్టారు. పేద రైతులకు ఆదాయాన్నిచ్చే బత్తాయి, నిమ్మ, జామ, మామిడి, సపోట, సీతాఫలం, జీడిమామిడి, కొబ్బరి, ఆయిల్‌పాం మొక్కలను నాటించారు. ఇదే విధంగా పేదల భూములు అభివృద్ధి చేసి దానిని వ్యవసాయ యోగ్యంగా మార్చుతున్నారు. ఒకనాడు రాళ్లు రప్పలతో ఎందుకు పనికిరాని భూములు నేడు ఉపాధిహామీ చలువతో సస్యశ్యామలమవుతున్నాయి. ఇప్పటికే 8 లక్షల ఎకరాలలో పనులు చేపట్టడం జరిగింది.

ఉపాధిహామీ పథకం - తెరిచిన పుస్తకం

ఉపాధిహామీ పథకం పూర్తి పారదర్శకంగా సాగుతోంది. లబ్ధిదారులు, పని వివరాలు పూర్తిగా ఇంటర్నెట్‌లో ఉంచుతున్న ప్రభుత్వం కేవలం పోస్టాఫీసుల ద్వారానే వేతనాలు చెల్లిస్తోంది. కూలీపైనే ఆధారపడే ప్రతి కుటుంబానికి జాబ్‌కార్డులు ఉండేలా చూస్తున్న ప్రభుత్వం..ఎంత మేర ఉపాధిని పొందాయో, వారికి వేతనాలు సక్రమంగా వస్తున్నాయో లేదో తెలుసుకుంటోంది. అన్ని స్థాయిల్లో పథకం అమలును తనిఖీ చేయడానికి ఈజీఎస్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ సామాజిక తనిఖీల్లో జాబ్ కార్డులు కూలీల వద్దే ఉన్నాయా లేదా, వాటిలో క్రమం తప్పకుండా వివరాలు నమోదవుతున్నాయా లేదో పరిశీలిస్తున్నారు. పోస్టాఫీసు ఖాతా పుస్తకాలు కూలీల దగ్గరే ఉండేట్టు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో నిర్వహించే ఉపాధిహామీ పథకం పుస్తకాలలో ఎప్పటికప్పుడు వివరాలను నింపేలా చూసుకుంటుంది. వీటికి తోడు సామాజిక తనిఖీలో భాగంగా ప్రతి నెల గ్రామ సంఘం సమావేశమై పథకాన్ని సమీక్షిస్తోంది.

పెట్టుబడిదారుల తుది మజిలీ ఆంధ్రప్రదేశ్

ప్రపంచ శ్రేణి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు సంకల్పించారు ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి. అంతేకాదు పెట్టుబడిదారుల తొలి ఎంపికగా ఆంధ్రప్రదేశ్‌ను నిలపాలన్నది ఆయన లక్ష్యం. పారిశ్రామికంగా ఎంతో ముందున్న గుజరాత్‌ను మన రాష్ట్రం అధిగమించాలన్నది ముఖ్యమంత్రి కోరిక.

ప్రపంచ బ్యాంకు కితాబు

పరిశ్రమలు నెలకొల్పడానికి దేశంలోనే రెండో అత్యుత్తమ నగరం హైదరాబాద్. ఇదేదో ప్రచారం కోసం చెప్తున్నమాట కాదు. భారత్‌లోని వివిధ నగరాల్లోని పరిస్థితిని సమీక్షించి, విశ్లేషించిన ప్రపంచ బ్యాంకు చెప్తున్న మాట.

ఈ ఘనతకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలే కారణం.



80 రోజులు చాలూ

ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ ఆధార రాష్ట్రమైనా పారిశ్రామికంగా ఎంతో ముందుంది. 2004కు ముందు వరకు కేవలం కాగితాలకు పరిమితమైన పెట్టుబడులు ఆ తర్వాత వచ్చిన రాష్ట్రానికి తరలి రావడం మొదలైంది. డాక్టర్ వై.యస్. ప్రభుత్వం చేపట్టిన సునిశిత ప్రణాళికలు, నిరంతర కృషి దీనికి కారణం. హైదరాబాద్ నగరంలో పరిశ్రమలు నెలకొల్పడానికి అవసరమైన నిర్మాణ అనుమతులు 80 రోజుల్లో పూర్తయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.

క్రియాశీల ప్రభుత్వం

పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం, అత్యుత్తమ పారిశ్రామిక విధానం, అతి తక్కువ విద్యుత్ ఛార్జీలు, రాజకీయ సుస్థిరత, శాంతియుత వాతావరణం రాష్ట్రానికి పరిశ్రమలు నెలకొల్పడానికి అనువైన ప్రదేశంగా తీర్చిదిద్దాయి.

ఐటీ, బీటి

గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ విమానాశ్రయం, ఫార్మాసిటీ, ఐటీ.బిటీ, అనేక అంతర్జాతీయ పరిశోధన కేంద్రాలు, ఉత్తమమౌలిక సదుపాయాలతో హైదరాబాద్ నగరం విరాజిల్లుతోంది. ఆర్థిక మాంద్యంలోనూ సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో హైదరాబాద్ గణనీయ పురోగతి సాధించింది. 2007-08 కంటే 2008-09లో ఎగుమతులు 20 శాతం పెరిగాయి. దీంతో సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్టులో నాలుగో స్థానం నుంచి మూడోస్థానానికి చేరింది హైదరాబాద్. 2008-09లో రూ. 32,000 కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ ఎగుమతులు రాష్ట్రం నుంచి జరిగాయి. ఐటీ రంగంలో 13-15 శాతం వృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తోంది ఆంధ్రప్రదేశ్.

ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాలైన విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, వరంగల్ వైపు ఐటి పరిశ్రమలు అడుగులు వేస్తున్నాయి. ఈ పట్టణాల్లో 15 ఐటి కంపెనీలు ఏర్పాటు కానున్నాయి. రాబోయే రెండేళ్లు వీటి ద్వారా 12 వేల ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఆర్థిక మాంద్యంలోనూ మన రాష్ట్రంలో కంపెనీలు ఏర్పాటుకు 69 ఐటికంపెనీలు నమోదు చేసుకున్నాయి. 59 ఐటి ప్రత్యేక ఆర్థిక మండళ్లలో 12 కంపెనీలు వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించాయి.

రాష్ట్రానికి మళ్లీ విదేశీ పెట్టుబడులు

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం తాండవిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి నాయకత్వంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడడంతో మళ్లీ విదేశీ పెట్టుబడులు వచ్చిపడుతున్నాయి. ఐదేళ్లు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన డాక్టర్ రాజశేఖరరెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు

చేపట్టడంతో దాదాపు 750 కోట్ల రూపాయల వ్యయంతో జీనోమ్ వ్యాలీలోని బయోటెక్ పార్క్‌లో లోంజా సంస్థ బయోఫార్మా పరిశ్రమ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.

మన్నవరం మనదే

రూ.6,000 కోట్ల రూపాయల పెట్టుబడితో BHEL - NTPC నిర్మించనున్న విద్యుత్ పరికరాల భారీ పరిశ్రమ మన రాష్ట్రానికి రానుంది. ఆంధ్రప్రదేశ్‌తో వివిధ రాష్ట్రాలు పోటీపడినా మనం అమలు చేస్తున్న 'ఇండస్ట్రీ ఫ్రెండ్లీ' విధానాల కారణంగా ఈ భారీ పరిశ్రమను రాష్ట్రానికి కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఎన్నికల వేళ రాజకీయ వ్యవహారాలు చక్కదిద్దుతూనే, మరో వైపు రాష్ట్రానికి ఈ పరిశ్రమ వచ్చేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డిది. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 6వేల మందికి, పరోక్షంగా 25 వేల మందికి ఉపాధి లభించనుంది.

హెలికాప్టర్ - మేడ్ ఇన్ ఆంధ్ర

అతిపెద్ద హెలికాప్టర్-సైకాస్కీ, తయారీ యూనిట్ రాష్ట్రంలో నెలకొల్పేందుకుటాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ ముందుకొచ్చింది. అమెరికా ఆవల ఈ ఫ్యాక్టరీ నెలకొల్పుతున్న రెండో యూనిట్ ఇది. రెండు దశల్లో రూ.1,000 కోట్ల పెట్టుబడితో రానున్న ఈ బృహత్ ప్రాజెక్టుకు భూకేటాయింపు ఇప్పటికే పూర్తయింది. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉపాధి లభిస్తుంది.

ఉద్యోగ కల్పన ప్రభుత్వ ప్రాధాన్యం

పెట్టుబడులు ఆకర్షించడం, ఉద్యోగాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం ముందున్న ప్రాధామ్యాలు. గత ఏడాది వరకు ఐటీ రంగంలో ఉద్యోగాలు ఏటా 20 శాతం పెరిగేవి. 2008లో 2.39 లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభించాయి. ప్రస్తుతం ఐటి రంగంపై ఆర్థిక మాంద్యాన్ని చూస్తున్నా ఉద్యోగ రంగంపై ఆ ప్రభావం పడకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. కొత్త ఐటి విధానాన్ని అమలు చేసి రాష్ట్రానికి మరిన్ని ఐటి కంపెనీలు వచ్చేలా కృషి చేస్తోంది.

భూ యజ్ఞం

డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ప్రారంభించిన భూమి పంపిణీ కార్యక్రమంలో రాష్ట్రంలో లక్షల కుటుంబాల్లో ఆనందాన్ని తీసుకువచ్చింది. డాక్టర్ వై.యస్. చేతుల మీదుగా జనవరి 26, 2005 ప్రారంభించిన ఈ పథకం ద్వారా మొదటి రోజే రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో లక్షా 12 వేల 290 మందికి లక్షా 55 వేల 217 ఎకరాలు పంపిణీ చేశారు. ఒక్క రోజులో ఇంతమంది లబ్ధిదారులకు భూమి పంపిణీ చేయడమన్నది ఒక రికార్డు. మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్‌లో ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో భూమి పంపిణీ చేయడం రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ రి కార్డే.

రాష్ట్రంలో ఇప్పటికీ భూమిపై అగ్రవర్ణాలదే పెత్తనం సాగుతోంది. పేదలు కూలీలుగా, పాలేర్లుగా పనిచేయాల్సి వస్తోందని, సమాజంలో పెరిగిపోతున్న ఈ అసమానతలు తొలగించేందుకు డాక్టర్ వై.యస్. ఆర్ చేపట్టిన బృహత్ ప్రాజెక్టే భూ పంపిణీ.

భూ పంపిణీ

పథకం : భూ పంపిణీ

ప్రారంభం : జనవరి 26, 2005

లక్ష్యం : రాష్ట్రంలోని పేద ప్రజలకు సొంత భూమి అందించడం,
పేద కుటుంబాల మహిళలకు సాధికారత కల్పించడం

తొలి విడత పంపిణీ : 22 జిల్లాలో 1,55,217 ఎకరాలు

తొలి విడత పట్టాలు అందుకున్నవారు : 1,12,290 మంది

పథకం ప్రారంభం : మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్

మహిళలు పొదుపు చేస్తూ, కుటుంబాలను పైకి తీసుకురావడానికి కష్టపడుతున్నారని, వారికి మరింత సాయపడేందుకు, వారికి సాధికారికత కల్పించేందుకు భూ పట్టాలన్నీ మహిళల పేరుతో రూపొందించారు.

గతంలో పట్టాలు మాత్రమే పంపిణీ జరుగుతూ వస్తుండగా, ఇప్పుడు భూమిపై యాజమాన్య హక్కులు కలిగిన పట్టాదారు. పాస్‌పుస్తకం, టైటిల్ డీడ్, ఇతర యాజమాన్య హక్కుల పత్రాలన్నింటినీ లబ్ధిదారులకు అందించడం ఓ విశేషం. పంట రుణాలతో పాటు ఇతర రుణ వసతిని పొందడానికి లబ్ధిదారులకు అవకాశం కూడా లభించడం విశేషం. గతంలో సీలింగ్ మిగులు భూములను పంపిణీ చేసిన సందర్భంగా, ఆ భూమికి కొంత విలువ నిర్ధారించి, లబ్ధిదారుల నుంచి వసూలు చేయాల్సిందిగా షరతు విధించడం జరిగింది. దీనివల్ల వేల మంది లబ్ధిదారులు పట్టా పొందినా భూమి పై యాజమాన్య హక్కు లభించలేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఇటువంటి 50 వేల మంది లబ్ధిదారుల నుంచి ఈ భూమి విలువ రద్దు చేసి, పూర్తి యాజమాన్య హక్కులతో పట్టాలను అందజేసింది. మనిషికి, భూమికి ఉన్న సంబంధం ఈనాటిది కాదు. తల్లీబిడ్డల అనుబంధం అది.

భూమి మనిషికి ఆహారం మాత్రమే కాదు ఉత్పత్తి సాధనం కూడా. ఉపాధి కల్పనకు అనువైన మార్గం. సమాజంలోని అంతరాలు, ఆర్థిక అసమానతలు తొలగించడానికి ఈ భూమి పంపిణి దోహదం చేస్తుందనే మహదాశయంతో డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి రూపొందించిన అద్భుతమైన పథకమిది. నాకూ కొంత భూమి ఉంది అనే భావన మనిషికి శక్తినిస్తుంది. సమాజంలో సాంఘిక హోదా కల్పిస్తుంది. అంతేకాదు ఆర్థిక భద్రత కల్పిస్తుంది భూమి.

భూమిలేని నిరుపేదలకు భూవసతి కల్పిస్తే వారు మట్టిలో మాణిక్యాలు పండిస్తారు. వ్యవసాయం పెరిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కళకళలాడుతుంది. అప్పుడే పరిశ్రమలు పెరిగి నిరుద్యోగం సమసిపోతుంది. ఆ రకంగా సాంఘిక, ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని భూ పంపిణీ ద్వారా నిరూపించదలిచారు డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి. ఇప్పటికీ మూడు విడతలుగా విజయవంతంగా భూమి పంపిణీ చేశారు. ఇది మన రాష్ట్రంలోనే కాదు. దేశంలోనే రికార్డు. నాలుగు లక్షల ఎకరాలు భూపంపిణీ జరిగింది ఇప్పటి వరకు రాష్ట్రంలో. ఫలితంగా 3 లక్షల 13 వేల 550 మంది భూమిలేని నిరుపేద కూలీలు రైతులుగా మారారు.

పేదలు, ధనవంతుల మధ్య అసమానతలు తొలగించేందుకు భూసంస్కరణలను ఓ సాధనంగా అమల్లోకి తెచ్చారు. నాటి ప్రధాని ఇందిరా గాంధీ 1972 సంవత్సరంలో ఇందిరాగాంధీ రూపొందించిన భూసంస్కరణల చట్టాన్ని తు.చ. తప్పకుండా అమలు చేస్తూ ప్రథమ స్థానంలో ఉంది మన రాష్ట్రం.

కేవలం భూములు పంచి పెట్టి చేతులు దులుపుకోకుండా ఆ భూములను సాగుభూములుగా తీర్చిదిద్దుకోవడానికి అవసరమైన సాధనా సంపత్తిని సమకూర్చుతోంది ప్రభుత్వం. బీడు భూములను సాగు భూములుగా మలిచేందుకు వినూత్నంగా రూ. 500 కోట్లతో ఇందిర ప్రభ పేరుతో ఓ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తోంది ప్రభుత్వం.

మొదటి విడతలో జనవరి 26, 2005న లక్షా 55 వేల ఎకరాలను పంపిణీ చేసిన ప్రభుత్వం రెండో విడతలో 2005 ఆగస్టు 21 నుంచి 23 వరకు మలివిడత భూపంపిణీ చేపట్టిన ప్రభుత్వం లక్షా 6 వేల మందికి అందజేసింది. గడిచిన 55 సంవత్సరాల్లో 50 లక్షల ఎకరాల భూమిని భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగిందని ఓ అంచనా.

భూ భారతి

భూమిని నమ్ముకున్న సమాజం మనది. నాటి నుంచి నేటి వరకు భూమి కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి. ఇంకా జరుగుతూనే ఉన్నాయి. మనిషి జీవితంలో ముడిపడిన వాటిల్లో ప్రధానమైనది భూమే. భూ సంబంధ సమస్యలు అటు ప్రజలకు, ఇటు ప్రభుత్వానికి అనేక చిక్కులు తెచ్చి పెడుతున్నాయి.

మన దగ్గర ఎక్కువ శాతం ప్రజలు భూమిని నమ్ముకుని జీవిస్తున్న వాళ్లే. అందుకే ఈ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంటుంది ప్రభుత్వం. మారిన సామాజిక పరిస్థితుల్లో చిన్న కమతాల సంఖ్య పెరిగింది. చిన్న, సన్నకారు రైతులను ఆదుకునేందుకు బ్యాంకులు, ప్రభుత్వం ముందుకొస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కూడా రైతు ప్రభుత్వ సాయాన్ని అర్థిస్తున్నాడు. ఓ విధంగా చెప్పాలంటే రైతుకు ప్రధాన ఆస్తి భూమే.

అయితే దురదృష్టశాత్తు ఇప్పటికీ రైతన్న తనకు ఫలానా చోట భూమి ఉందని నిరూపించుకోవడానికి అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పట్టా లేకపోవడం, సర్వే నంబర్లలో తప్పులు దొర్లడం ఇతరత్రా కారణాల వల్ల ఈ పరిస్థితులు ఎదురవుతున్నాయి.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ప్రయోగాత్మకంగా చేపట్టిన పథకం భూభారతి. 2006 నవంబర్‌లో ఈ ప్రాజెక్టును నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ప్రారంబించారు. దీన్ని దశలవారీగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. ప్రభుత్వ భూముల రీసర్వే, కంప్యూటరైజేషన్‌కు శ్రీకారం చుట్టింది.

ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాల్లో భూమికి సంబంధించిన రికార్డుల నిర్వహణ లోపభూయిష్టంగా ఉండడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. వివిధ శాఖల మధ్య సమన్వయలోపం, ఎవరికి వారుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న తీరు సమస్యలకు దారి తీస్తోంది.

ఒక వ్యక్తి తన భూమికి సంబంధించి కొలతలు కావాలన్నా, అందులో కొంత భాగాన్ని విభజించాలన్న, కొలతలకు సంబంధించిన రికార్డులు కావాలన్నా సర్వే శాఖ వద్దకు వెళ్లాల్సి ఉంటుంది. రికార్డులకు సంబంధించి అడంగల్ (పహణి పత్రిక) కావాలంటే రెవెన్యూ విభాగాన్ని సంప్రదించాల్సి

భూముల డిజిటలైజేషన్

పథకం : భూ భారతి

లక్ష్యాలు : 1. భూమికి సంబంధించిన సమస్త సేవలు ఒకే చోట

2. రాష్ట్రంలోని భూముల డిజిటలైజేషన్

ప్రయోజనం : భూమిని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి

ప్రారంభం : నిజామాబాద్ జిల్లా బోధన్, నవంబర్ 2006

రూ. 20 కోట్లతో ప్రయోగాత్మక ప్రాజెక్టు

అధ్యయనం : వివిధ దేశాల్లో అమలు చేస్తున్న విధానాలు

ఉంటుంది. భూమికి సంబంధించి ఏవైనా లావాదేవీలు నిర్వహించాలన్నా, దాన్ని ఎవరికైనా అమ్మాలన్నా రిజిస్ట్రేషన్ విభాగం వద్దకు వెళ్లాల్సి ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో ఆస్తులపై పన్ను చెల్లింపులు, లే అవుట్ తనిఖీకి ఆయా మున్సిపాలిటీకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రైవేట్ ఆస్తులకు సంబంధించి పరిపాలనా విధానం ఒకదానికి ఒకటిగా ముడిపడి ఉండడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి.

ల్యాండ్ రికార్డులు ప్రజలకు చేరువలో ఉంచాలంటే ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడం ఒక్కటే మార్గం. అయితే ఇది అంత తేలికైన పనేం కాదు. ఇందులో అనేక ఇబ్బందులున్నాయి.

1920లో ఆంగ్లేయుల కాలంలో దేశంలో భూ సర్వే చేశారు. సాత్వంత్ర్యానంతరం 1960లో రీ సర్వే నిర్వహించినా, అందులో అనేక అవకతవకలు ఉండటంతో 1920 నాటి రికార్డులే ఇప్పటికి ప్రామాణికం. పెద్ద కమతాలు కనుమరుగయ్యాయి. చిన్న కమతాలు పెరిగాయి. రాష్ట్రాల విభజన జరిగింది.

మన రాష్ట్రం విషయానికొస్తే రెండు రకాల సర్వే రికార్డులున్నాయి. సమైక్యాంధ్ర ఏర్పడక ముందు ఆంధ్రప్రాంతంలోని 12 జిల్లాలు మద్రాసులో ఉండేవి. తెలంగాణాలోని 9 జిల్లాలు హైదరాబాద్ రాష్ట్ర పరిధిలో ఉండేవి. ఒక్కో ప్రాతంలో ఒక్కో రకమైన సర్వే విధానాలు, రికార్డులు. ఆంధ్రా ప్రాంతంలో పైమష్, తెలంగాణలో ఖస్రా పద్ధతుల్లో సర్వే నిర్వహించే వాళ్లు. జీ లైన్ ఆధారంగా సరిహద్దులను ఏర్పాటు చేయడం ఈ విధానాల ముఖ్యోద్దేశం. ఆ తర్వాత కాలంలో డయాగ్నల్ ఆఫ్‌సెట్ సిస్టం సర్వే అందుబాటులోకి వచ్చింది. అనేక ప్రాంతాల్లో ఇప్పటికి అమల్లో ఉన్నది ఈ విధానామే. కంప్యూటరీకరణ చేసేటప్పుడు ఇవన్నీ పరిగణనలోకి తీసుకోవాల్సి వచ్చింది.

కంప్యూటరీకరణ ఎందుకు?

భూ వివాదాలు ఏళ్ల తరబడి కోర్టుల్లో అపరిష్కృతంగా ఉన్నాయి. భూమికి సంబంధించిన రికార్డులు లేనివాళ్లు ఇప్పటికీ ఉన్నారు. రిజిస్ట్రేషన్ చేయాల్సి వచ్చినప్పుడు కూడా రికార్డులు సరిగా లేక సమస్యలు ఎదురవుతున్నాయి.

తెలంగాణ ప్రాంతంలో 2034 గ్రామాలకు ఇప్పటికీ సరిహద్దులు తెలిపే పటాలు అందుబాటులో లేవు. 9114 గ్రామ పటాల్లో 20 శాతం వరకు శిథిలావస్థకు చేరుకున్నాయి. కాబట్టి సమగ్ర వివరాల కోసం భూ సమాచారాన్ని భద్రపరచాల్సిన అవసరం ఉంది. దీని కోసం కంప్యూటరీకరణ చేయాలి.

తెలంగాణా ప్రాంతంలో భూమికి సంబంధించిన వివరాలు తెలిపే టీపెన్స్ 30 శాతం వరకు అందుబాటులో లేవు. ఉన్నవాటిల్లో కొన్నింటిల్లో సమస్యలున్నాయి. వీటిని పరిష్కారించాలంటే రీ సర్వే జరిపి, ప్రస్తుత సమాచారాన్ని కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయాలి.



ఆంధ్రా ప్రాంతంలోని జిల్లాల్లో 64.25 శాతం భూ సమాచారం మాత్రమే కలెక్టర్ కార్యాలయాల్లో ఉంది. 6185 గ్రామాలకు సంబంధించిన పట్టాలు ఇప్పటికీ రికార్డుల్లో లేవు.

వీటన్నింటికి పరిష్కారంగా సమీకృత భూ సమాచారం వ్యవస్థ భూభారతి ప్రాజెక్టును ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు రూపొందించడం జరిగింది.

దూరదృష్టితో ఆయన చేపట్టిన ఈ బృహత్ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంతో ప్రయోజనం పొందడంతో పాటు భూమికి సంబంధించిన హక్కులు సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించడం వల్ల అధికోత్పత్తి కూడా సాధించగలుగుతున్నారు.

భూభారతి ప్రాజెక్టులో భాగంగా భూములకు సంబధించిన సమస్త సమాచారాన్ని కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తారు. ఈ సమాచారాన్ని మిగతా కేంద్రాలతోనూ అనుసంధానం చేస్తారు. ప్రతి కేంద్రంలో శిక్షణ పొందిన సర్వే, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ విభాగాల సిబ్బంది అందుబాటులో ఉంటారు. దీనివల్ల భూమికి సంబంధించి లావాదేవీలన్నీ ఒకే చోట ప్రజలకు అందుబాటులోకి వస్తాయి.

బ్రిటన్, థాయిలాండ్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాల్ని అధ్యయనం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ప్రాజెక్టు చేపట్టింది. తక్కువ ఖర్చు, అందించడం భూభారతి ప్రధాన లక్ష్యం.

ప్రయోజనాలు

భూమికి సంబంధించిన వివరాలను కంప్యూటరైజ్ చేయడం ద్వారా బహుళార్థ ప్రయోజనాలు ఉన్నాయి. ఇటు ప్రభుత్వపరంగా, అటు రైతు ప్రయోజనం దృష్ట్యా చూసినా కంప్యూటరైజేషన్ అన్ని విధాలా మేలు చేస్తుంది.

అన్ని ప్రాంతాల పూర్తి సమాచారం కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయడం వల్ల ఎప్పుడు కావాలన్నా తేలికగా, తక్కువ సమయంలో పొందవచ్చు. సమాచారాన్ని భద్రపరచడానికి ఎక్కువ స్థలం కూడా అవసరం ఉండదు. రిజిస్ట్రేషన్ల సమయంలో త్వరగా పని పూర్తిచేసుకోవచ్చు.

సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల నెట్ ద్వారా క్షణాల్లో వివరాలు పొందే వీల ుంటుంది.

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అంచనాలు వేయడానికి ఈ డేటా ఉపయోగపడుతుంది. దీనివల్ల తక్షణమే రైతులకు ప్రభుత్వ సాయం లభించే వీలుంది.

బ్యాంకు లోన్లు, ప్రభుత్వ సబ్సిడీలు పొందేందుకు ఈ సమాచారం తోడ్పడుతుంది. సర్వే నంబర్లు, మెట్ట, మాగాణిలను అధికారులు తేలికగా గుర్తించవచ్చు.

రిజిస్ట్రేషన్ కోసం, తనఖాల కోసం, ఇతర వివరాల కోసం రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం ఉండదు. అంతా ఆన్‌లైన్‌లో లభిస్తాయి. క్షణాల్లో క్రయవిక్రయాలు నమోదు చేసుకోవచ్చు.

ఎంతో దూరదృష్టితో ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన ఈ పథకం దేశంలోని పలు రాష్ట్రాలను ఆకర్షించింది. ఈ పథకం అధ్యయనం కోసం చాలా రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయి.

అడవి బిడ్డలకు భూ హక్కు

150 సంవత్సరాలుగా భూమి కోసం, భుక్తి కోసం, గిరిజనుల హక్కుల కోసం వివిధ కోణాలలో పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి. కానీ, ఆ పోరాటాల ఫలితం ఇన్నాళ్లకు దక్కింది. గిరిజనులకు అటవీ హక్కులు కల్పించిన ఘనత నేటి రాజశేఖరరెడ్డి ప్రభుత్వానికే దక్కింది. ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. ఈ ఘనతను దేశంలోనే తొలిసారిగా అమలు చేసిన కీర్తి కూడా ఆంధ్రప్రదేశ్‌దే.

2006లో కేంద్రం తెచ్చిన షెడ్యూల్ తెగలు, ఇతర అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం వెలుగులో ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి గిరిజనులకు భూమి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ చట్ట పరిధిలో పంపిణీకి అర్హతగా గుర్తించిన భూమి 11.27 లక్షల ఎకరాలు. వీటికి మూడు లక్షల 28 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. జూలై 15లోగా లక్షా ఇరవై ఎనిమిది వేల మందికి నాలుగు లక్షల 44 వేల ఎకరాలను పంపిణీ చేసి అన్నమాట నిలబెట్టుకున్నారు ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి.

గిరిపుత్రులకు పట్టాభిషేకం

పథకం పేరు : **గిరిజనులకు భూపట్టాల పంపిణీ**

అర్హులు : అడవిలో నివసించే గిరిజనులందరు

చట్టం పేరు : అటవీ హక్కుల గుర్తింపు చట్టం

చట్టంగా మారింది : డిసెంబర్ 13, 2006న

చట్టం అమల్లోకి వచ్చింది : డిసెంబర్ 31, 2007

చట్ట నిబంధనలు అమల్లోకి వచ్చింది : జనవరి 1, 2008

రాష్ట్రంలో భూపంపిణీ ప్రారంభించింది : జూన్ 8, 2009

ప్రారంభించింది : సీఎం క్యాంపు కార్యాలయంలో

ఎన్ని జిల్లాల వారికి : 22 జిల్లాల నుంచి వచ్చిన గిరిపుత్రులకు

రాష్ట్రంలో పంపిణీకి అర్హతగా గుర్తించిన భూమి : 11.27 లక్షల ఎకరాలు

ఎన్ని ఎకరాల పంపిణీ పూర్తయింది : 4.44 లక్షల ఎకరాలు

ఎంత మందికి ప్రయోజనం చేకూరింది : 1.28 లక్షల కుటుంబాలకు

2008-09లో కేటాయించిన నిధులు : 20 కోట్ల రూపాయలు

2009-10లో కేటాయించిన నిధులు : 10 కోట్ల రూపాయలు

కేంద్రం ఈ చట్టం అమల్లోకి తెచ్చాక అన్ని రాష్ట్రాలు దీనిపై దృష్టి సారించాయి. భూహక్కుల పంపిణీకి సర్వే మొదలు పెట్టాయి. చాలా రాష్ట్రాల్లో ఈ పరిస్థితి ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. మన రాష్ట్రంలో మాత్రం దరఖాస్తుల స్వీకరణ, సర్వే నిర్వహణ వేగంగా జరిగేలా కృషి చేశారు ముఖ్యమంత్రి. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసిన రాష్ట్ర యంత్రాంగం పంపిణీకి అర్హమైన భూమిని గుర్తించింది. ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయంగా నిలిచిన మన కృషిని ప్రధాని కూడా ప్రశంసించారు.

భూమి హక్కు కోసం గిరిజనుల పోరాట మూలాలు శతాబ్దాలే కాదు సహస్రాబ్దాల గతంలోకి విస్తరించి ఉన్నాయి. 1770లో చౌర్న్ తిరుగుబాటు నుంచి అల్లూరి సీతారామరాజు నేతృత్వంలోని మన్యం తిరుగుబాటు వరకు అనేక ఉద్యమాలు సాగాయి. కొన్ని చట్టాలు ఈ దిశగా వచ్చినా. . గిరిజనులకు భూహక్కుల విషయంలో పూర్తి న్యాయం చేయలేకపోయాయి. జీవ వైవిధ్య పరిరక్షణలో భాగంగా ఇన్నాళ్లు రక్షిత అడవులు, అభయారణ్యాలు, నేషనల్ పార్కులు గిరిజనులను నిర్వాసితుల్ని చేశాయి. ఇటు కాఫీ, రబ్బర్ తోటలు కూడా అటవీ ప్రదేశాలుగా చట్టం గుర్తించడం లేదు.

ఈ నేపథ్యంలో వచ్చిన కొత్త చట్టం వెనకటి చట్టాలలోని ప్రతికూలాంశాలను తొలగించి వారికి సముచిత న్యాయం చేయడానికి తోడ్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో డాక్టర్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాల వల్ల పట్టాలు పొందిన గిరిపుత్రులు పండ్లు, కాఫీ, రబ్బర్‌తో సహా ఏ తోటలైనా వేసుకోవచ్చు.

భూమిపై లభించిన హక్కు గిరిజనులకు చేసే మేలు అంతా ఇంతా కాదు. భూమి హక్కు ఉండడం వల్ల పావలా వడ్డీ రుణాలు పొందే అవకాశం గిరిజనులకు లభిస్తోంది. ఇది కల్పించే ఆత్మవిశ్వాసంతో ఉత్సాహాన్ని పుంజుకుని ఆధునిక వ్యవసాయవు మెళకువలను కూడా ఆకళింపు చేసుకుంటు ఆదివాసులు ముందడుగు వేస్తే అది వారిలో ఉజ్వల పరివర్తన కలిగిస్తుంది.

ప్రభుత్వం ప్రసాదించిన హక్కుతో గిరిజనులకు ఇప్పుడు భూమిపై అన్ని అధికారాలు వచ్చాయి. అటవీ అధికారులు, సిబ్బంది వేధింపుల నుంచే కాదు, దళారుల మోసం నుంచీ వారు బయటపడుతున్నారు. భూమిపై హక్కుల వల్ల జీవితంలో ధీమా పెరుగుతోంది. గతంలో ఉపాధి లేక తీవ్రవాదం వైపు మొగ్గు చూపిన గిరిజనులే. . నేడు తమకు లభించిన ఉపాధితో సంతోషంగా ఉన్నారు.

జూన్ 8, 2009న క్యాంపు కార్యాలయంలో జరిగిన నిరాడంబర కార్యక్రమంలో ముఖ్యమంత్రి అడవి బిడ్డలకు భూమి హక్కుల పంపిణీ చేపట్టారు. దీని వల్ల గిరిజనులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిలషించారు. పట్టాలు అందుకునేందుకు వచ్చిన గిరిజనులను ఉద్దేశించి ఆయన ఏమన్నారంటే -

"ఈ రోజు కల్పిస్తున్న భూమిపై హక్కు గిరిజనులకు మరింత ఆత్మస్థైర్యాన్ని కల్పిస్తుంది. నాగరిక సమాజంలో ప్రతి ఒక్కరూ ఏ విధంగా నివసిస్తున్నారో అదే విధంగా వారికొచ్చే ప్రతి సదుపాయం మీకు కూడా కల్పిస్తాం.

భూములు ఇవ్వడంతో పాటు, బ్యాంకుల ద్వారా పావలా వడ్డీకే రుణాలు ఇప్పిస్తాం. దీంతో అరటి, రబ్బరు, కాఫీ పండ్ల తోటలు వేసుకోవచ్చు. బోర్లు, బావులు తవ్వుకోవచ్చు. దీనికి తోడు గడ్డి పెంచి పశుదాణాభివృద్ధితో పాల ఉత్పత్తులు పెంచుకునేలా చేస్తాం. మీరు పండించిన ప్రతి పంటకూ మంచి గిట్టుబాటు ధర కల్పించే ఏర్పాటు చేస్తున్నాం. గిరిజనులకు సంబంధించిన ప్రతి మేలు కల్పించే విషయంలో ప్రభుత్వం ఏ మాత్రం వెనుకాడదు"

"గిరిజనులు ప్రధాన జనజీవన స్రవంతిలోకి రావాలి. ఆర్థికంగా వృద్ధిలోకి రావాలి. భూపంపిణీకి కారణమైన ఈ చట్టాన్ని భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో అమలు చేసే అవకాశం కల్పించినందుకు ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు, యూపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీకి నా హృదయపూర్వక అభినందనలు."

రాష్ట్రంలో సిగలో ధవళ కుసుమం

ముందుచూపు, కచ్చితత్వం, విశ్వసనీయత. . ఈ మూడింటి కలయికనే భాగ్యనగరంలో అంతర్జాతీయ విమానాశ్రయం. డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి గారి చిరకాల స్వప్నమిది. రాష్ట్ర రాజధాని ఎంతగా అభివృద్ధి చెందినా. . దానికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు పెరగలేవన్న వాస్తవాన్ని గుర్తించిన ప్రభుత్వం అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయాలని సంకల్పించింది.

వేల కోట్ల ఈ ప్రాజెక్ట్ ఫైళ్ల మధ్య నుంచి ఊపిరి పోసుకోవడంలో డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి పాత్ర అభినందనీయం. తలపెట్టిన పనిని కచ్చితంగా పూర్తి చేయాలన్న ఆయన సంకల్పం ఎదురొచ్చిన అన్ని ఆటంకాలను అధిగమించింది. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కావాల్సిన సంపూర్ణ సహకారాలు



అందించారు డాక్టర్ వైయస్. అందుకే ఇవ్వాళ రాష్ట్రం గర్వపడుతున్న అంతర్జాతీయ విమానాశ్రయం కల సాకారమైంది. ఇంత పెద్ద ప్రాజెక్ట్ ఏ మాత్రం జాప్యం జరగకుండా అద్భుతమైన శైలితో నిర్మాణం జరిగేలా డాక్టర్ వైయస్ అడగడుగునా సహకరించారు. విమానాశ్రయానికి అనుబంధంగా చేపట్టిన పీవీ నరసింహరావు ఎక్స్‌ప్రెస్ హైవే, ఎయిర్‌పోర్ట్ రూట్‌లో ఉన్న ఇతర రహదారుల విస్తరణ, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్ల యావత్తు దేశం శభాష్ అనేలా డాక్టర్ రాజశేఖరరెడ్డి వ్యవహరించారు. భవిష్యత్తులో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రస్తావన ఎప్పుడు వచ్చినా.. డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డిని తలచుకోకుండా ఉండలేమేమో.

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్

శ్రీకారం చుట్టింది	:	జనవరి, 2005లో
భూమిపూజ జరిగింది	:	మార్చి 16, 2005
భూమి పూజ చేసింది	:	జాతీయ సలహా మండలి అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ, ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి
పూర్తయింది	:	మూడేళ్లలో
ప్రారంభం	:	మార్చి 14, 2008న
ప్రారంభించింది	:	యూపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ, ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి
విస్తీర్ణం	:	లక్ష చదరపు మీటర్లు
నిర్మాణ వ్యయం	:	రూ. 2,478 కోట్లు
ప్రత్యేకత	:	ఒకేసారి 42 విమానాలు నిలపడానికి అవకాశం

హైదరాబాద్ - సికింద్రాబాద్ జంట నగరాల కీర్తి కిరీటంలో కలికితురాయిలా రూపుదిద్దుకున్న రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచ విమానయాన పటంలో చేరిపోయింది. దాదాపు లక్ష చదరపు మీటర్ల విస్తీర్ణంలో 2,478 కోట్ల రూపాయల పెట్టుబడితో తొలి దశలో 12 మిలియన్ ప్రయాణీకుల రాకపోకలకు అనువుగా దీన్ని తీర్చిదిద్దారు. సర్వాంగ సుందరంగా, అత్యాధునిక సదుపాయాలతో రూపుదిద్దుకున్న రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మార్చి 14, 2008న యూపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ జాతికి అంకితం చేశారు.

భవిష్యత్తులో ఏటా 40 మిలియన్ ప్యాసింజర్‌ల ప్రయాణావసరాలను ఈ విమానాశ్రయం తీర్చ గలుగుతుంది. 5,495 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ విమానాశ్రయంలో ఒకేసారి 42 విమానాల ను నిలపడానికి అవకాశం ఉంది. ఇందులో ఒకేసారి 3000 కార్లను నిలపడానికి వీలుగా పార్కింగ్ సదుపాయం కల్పించారు.

రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. యూపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ, పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ ప్రఫుల్‌పటేల్, జీఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ శ్రీ మల్లికార్జునరావు, ఇంకా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనుకున్న సమయానికి విమానాశ్రయాన్ని పూర్తి చేసినందుకు జీఎంఆర్ గ్రూప్‌ను, రాష్ట్ర సహాయ సహకారాల ను అందించినందుకు ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డిని అందరూ ప్రత్యేకంగా అభి నందించారు.

విమానాశ్రాయం - విశేషాలు

★ మల్టీ మోడల్ కనెక్టివిటీతో ప్రపంచ స్థాయి సౌకర్యాలు

★ ఆధునిక కార్గో టెర్మినల్

★ దేశంలోనే తొలిసారిగా 4.26 కిలోమీటర్ల పొడవైన అతి పెద్ద రన్‌వే

★ రన్‌వేకు ఇరువైపులా కేటగిరి- లైటింగ్ సిస్టమ్

★ కొత్తతరం ఎ-380 ఎయిర్‌బస్‌లు దిగడానికి వీలుగా రన్‌వే

★ 60 మీటర్ల వెడల్పు, 7.5 మీటర్ల షోల్డర్‌లతో రన్‌వే

★ 24 ఎయిర్‌క్రాఫ్ట్ పార్కింగ్ స్టాండ్‌లు, 10 ఎయిర్ బ్రిడ్జిలు

★ ఏడాదికి లక్ష టన్నుల కార్గో ట్రాన్స్‌పోర్ట్ టర్మినల్

★ అండర్ గ్రౌండ్ ఫ్యూయల్ హైడ్రంట్ సిస్టమ్

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను జాతికి అంకితం చేసిన సభలో శ్రీమతి సోనియాగాంధీ మాట్లాడారు. డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డిని ప్రశంసలతో ముంచెత్తారు. "శంషాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విమానాశ్రయం అన్ని ఆధునిక పౌర సదుపాయాలతో ఏర్పడడంతో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా అందుబాటులోకి వస్తాయి. ఆశించిన విధంగా ఫ్యాబ్‌సిటీ ఏర్పాటు, సౌరశక్తి ఇంధన వినియోగం, ఐటి పరిశ్రమలు అందుబాటులోకి వస్తే రానున్న కాలంలో రాష్ట్రం రూపురేఖలే మారిపోతాయి. అది దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది. ఈ విషయంలో డాక్టర్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం చేస్తున్న కృషి ఎంతో అభినందనీయం. ఇందిరాక్రాంతి పథం అమలులో రాష్ట్ర ప్రభుత్వం అద్భుత ఫలితాలను సాధిస్తోంది. రాష్ట్రంలో జలయజ్ఞం పేరుతో చేపడుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల వల్ల రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుంది. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు విమానాల ద్వారా రవాణా చేసేందుకు తగిన సదుపాయాలు కల్పిస్తే వారికి మరింత ఆదాయం లభిస్తుంది. రాష్ట్రంలోని 8 లక్షల మహిళా గ్రూపులకు 7000 కోట్ల రూపాయల వరకు రుణాలను అందించడంలోను, కిలో రెండు రూపాయలకే పేద ప్రజలకు బియ్యం అందచేయడంలోను రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న శ్రద్ధాసక్తులు, కృషి అభినందనీయం".

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి మాట్లాడారు. హైదరాబాద్‌లోని వారే కాక, రాష్ట్రంలోని యావన్మంది ప్రజానీకం కన్న కలలను నిజం చేస్తూ అంతర్జాతీయ విమానాశ్రయం ఇప్పుడు కళ్లముందు నిలిచిందని వ్యాఖ్యానించారు.

విమానాశ్రయం ప్రాజెక్ట్‌లో భాగంగా ఒక ఫైవ్‌స్టార్ హోటల్, ఒక బడ్జెట్ హోటల్, బిజినెస్ పార్క్, స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేశారు. ప్రయాణీకుల సౌకర్యాల భాగంలో లక్ష చదరపు మీటర్ల పూర్తి ఎయిర్ కండిషన్డ్ ప్యాసెంజర్ టెర్మినల్ బిల్డింగ్ నిర్మించారు. 60 చెక్‌ఇన్ కౌంటర్లు, ఎనిమిది సెల్ఫ్ చెక్, ఇన్‌కియోస్క్‌లు, ఇన్-లైన్ ఎక్స్‌రే బ్యాగేజీ సదుపాయం ఏర్పాటు చేశారు. విమానాశ్రయానికి చుట్టూ 25 కిలోమీటర్ల ప్రహరీ గోడ రక్షణకు నిర్మించారు.

పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే

నగరానికి మకుటాయమానంగా నిలిచిన పీవీ ఎక్స్‌ప్రెస్ వే ట్రాఫిక్ బాధల నుంచి విముక్తి కలిగించే ఓ అద్భుత పరిష్కారం. ఎయిర్‌పోర్ట్ నిర్మించిన తర్వాత ఎదురయ్యే సాధకబాధకలను ముందుగానే అంచనా వేసిన ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి ఈ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి రూప కల్పన చేయించారు. దీని నిర్మాణం వల్ల ఎయిర్‌పోర్ట్ నుంచి కొనసాగించే రాకపోకలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య ఎదురుకాదు. శంషాబాద్ నుంచి నేరుగా నగరం నడిబొడ్డులోకి వచ్చేస్తారు. ఎంతో సమయాన్ని ఆదా చేయడమే కాదు, అంతకు మించిన ప్రయాణ అనుభవాన్ని ఈ హైవే ఇవ్వనుంది.

దేశంలోనే అత్యంత పొడవైన వంతెన మార్గంగా గుర్తింపు పొందిన ఈ బ్రిడ్జిని మెహిదీపట్నం-శంషాబాద్‌ల మధ్య నిర్మించారు. హైదరాబాద్ నుంచి అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణించే వారికి ఎంతో సౌకర్యంగా ఈ ఎక్స్‌ప్రెస్ వే వల్ల జంటనగరాల నుంచి కర్నూలు, బెంగుళూరు వైపు వెళ్లే వారందరికి సౌలభ్యం కలుగుతుంది.

ఎక్స్‌ప్రెస్‌వేకి పైకి చేరుకుంది మొదలు గంటకి 80 నుంచి వంద కిలోమీటర్ల వేగంతో ఎక్కడా బ్రేకు వేయకుండా ఏకధాటిగా 11.60 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చు. సరిగ్గా మెహిదీపట్నంలోని సరోజినిదేవి కంటి ఆస్పత్రి నుంచి ప్రారంభమయ్యే ఈ బ్రిడ్జి శంషాబాద్ సమీపంలోని ఆరాంఘర్ వద్ద ముగుస్తుంది. మొత్తం 328 స్పాన్‌లను ఏర్పాటు చేశారు. ఎక్స్‌ప్రెస్ వే పైన రాకపోకలు సాగించే వాహనాలు మధ్యలో మలుపు తీసుకునేందుకు వీలుగా మూడు చోట్ల లక్ష్మీగూడ, ఉప్పర్‌పల్లి, ఆరాంఘర్‌ల వద్ద ర్యాంప్‌లు నిర్మిస్తున్నారు.

పూర్తిగా హైమా నిధులు రూ. 439 కోట్లతో ఈ వంతెనను నిర్మించారు. దీనిపై ప్రయాణించినందుకు ఎలాంటి టోల్‌ట్యాక్స్ వసూలు చేయరు.

పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే విశేషాలు

విశిష్టత	:	దేశంలోనే అత్యంత పొడవైన వంతెన మార్గం
ఎక్స్‌ప్రెస్ వే పొడవు	:	11.60 కిలోమీటర్లు
ఎక్కడినుంచి ఎక్కడివరకు	:	మెహిదీపట్నం నుంచి శంషాబాద్ వరకు
నిర్మాణానికి అయిన వ్యయం	:	రూ. 439 కోట్లు
నిర్మాణానికి పట్టిన సమయం	:	మూడేళ్లు
ఎన్ని ఓవర్లు నిర్మించారు	:	328
ఎంత వేగంతో ప్రయాణం	:	60 కి.మీ - వంద కి.మీల వరకు
ఎన్ని వాహనాల ప్రయాణం చేస్తాయి	:	రద్దీ వేళలో గంటకు 30 వేలు
టోల్‌టాక్స్ ఎంత	:	ఏ మాత్రం టాక్స్ లేదు, ఉచితంగా ప్రయాణం
నిర్వహణ ఎలా	:	సెంట్రల్ లైటింగ్ ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయంతో

ప్రత్యేకతలు : ★ మూడు చోట్ల మలుపులు తిప్పుకునే వీలు ★ వాహనాల వేగాన్ని గుర్తించేందుకు స్పీడ్ గన్‌ల ఏర్పాటు ★ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకునే ఏర్పాటు ★ పూర్తిగా అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరించి నిర్మాణం

అర్చకుల ఆవేదనకు తెర

మానవతా విలువు కాపాడడానికి ధార్మిక బోధన, ధార్మిక చింతన అవసరమని అంటారు ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి. సనాతన ధర్మ పరిరక్షణను బాధ్యతగా స్వీకరించారు ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి.

"మీ శ్రేయస్సు కోసం ఈ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. కనుక ఈ క్షణం నుంచి మానవతా విలువలు పెంపొందించే విధంగా సమాజంలో సనాతన ధర్మాన్ని కాపాడటానికి మీరు నిర్వర్తించాల్సిన బాధ్యత ఇనుమడించింది. ఆలయాల పవిత్రతను కాపాడుతూ, నిత్య ధూపదీప నైవేద్యాది కార్యక్రమాలలో లోపం జరగకుండా, భక్తుల విశ్వాసానికి తగిన విధంగా భగవంతుడ్ని సేవించడానికి మీరు పునరరంకితం కావాలి" దేవాదాయ చట్టంలో సమూల మార్పుల గురించి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి డిసెంబర్ 15, 2007న ఇచ్చిన హామీ అర్చక స్వాముల మోముపై మందహాసాన్ని తీసుకువచ్చింది.

దేవాదాయ శాఖలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతూ 1987 నాటి రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ చట్టం (30/87)లో మార్పులు తెస్తూ 'ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ బిల్లు' (7/2007) ను శాసనసభ, శాసనమండలి ఆమోదం తెలిపాయి.

దేవాదాయ, ధర్మాదాయ చట్టంలో ప్రభుత్వం చేసిన మార్పులు వల్ల రాష్ట్రంలోని చిన్న చిన్న దేవాలయాలతో సహా అన్ని ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలు నిరంతరంగా కొనసాగడానికి అవకాశం ఏర్పడింది. దేవాలయ వ్యవస్థను సంప్రదాయబద్ధంగా, సజావుగా, ధార్మిక విలువలతో నడపడానికి కొత్త సంస్థ 'ధార్మిక పరిషత్' ఏర్పాటైంది.

దేవాలయాల్లో పనిచేసే అర్చకులు, ఇతర సిబ్బందికి సక్రమంగా జీతాలు చెల్లించడానికి వీలుగా ఒక ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారు. దేవాలయ భూములకు సంబంధించిన వివిధ కేసులను సత్వరం పరిష్కరించేందుకు ఒక ప్రత్యేక ట్రిబ్యునల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఆలయ సిబ్బంది సంక్షేమానికి ఓ ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తారు.

దేవాదాయ, ధర్మాదాయ చట్ట సవరణ వల్ల ముఖ్యంగా తక్కువ ఆదాయం గల చిన్న చిన్న చిన్న దేవాలయాలకు ఎన్నో ప్రయెజనాలు చేకూరుతాయి. కామన్ గుడ్‌ఫండ్‌లో 25 శాతం ధూపదీప నైవేద్యాలకు కేటాయిస్తారు. సంవతరానికి రెండు లక్షలకంటే తక్కువ ఆదాయం గల ఆలయాలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉండక్కర్లేదు. ఫలితంగా 30వేల దేవాలయలపై ఆర్థికభారం తగ్గుతుంది. అలాగే 50 వేల రూపాయల కంటే తక్కువ ఆదాయం గల ఆలయాలు ఎండోమెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఫండ్‌కి తన వాటా చెల్లించవలసిన అవసరం లేదు.

పేదల ఇంట కళ్యాణ శోభ

నిరుపేదల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి వారి ఇళ్లలో కళ్యాణకాంతులు విరబూసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

లోక కళ్యాణార్థం ఎన్నో ఉత్తమోత్తమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి సూచన మేరకు 'కళ్యాణమస్తు' అనే కార్యక్రమం చేపట్టింది. దీని కింద పేదవారు ఏ ఆర్థిక భారం లేకుండానే వివాహాలు జరుపుకోవచ్చు. 'కళ్యాణమస్తు' కార్యక్రమం కింద లక్షమందికి ఉచితంగా వివాహాలు జరిపించాలని టిటిడి నిర్ణయించింది. ఈ సామూహిక ఉచిత వివాహ కార్యక్రమంలో పెళ్లిళ్లు చేసుకునే వధూవరులకు శ్రీవారి పాదాల వద్ద పూజలు నిర్వహించిన బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, కొత్త బట్టలు, కంకణాలు, ప్రసాదంతో పాటు వివాహానికి అవసరమైన అన్ని వస్తువులు తిరుమల తిరుపతి దేవస్థానం ఉచితంగా సమకూరుస్తుంది. అలాగే, వివాహ మహోత్సవంలో వధూవరుల తరపున పాల్గొనే 20 మందికి భోజన వసతి కల్పిస్తారు.

తెలుగు చిత్ర పరిశ్రమకు వై.యస్. సేవలు

"ప్రజలకు సరైన సందేశాన్ని అందించడంలో, సామాజిక రుగ్మతలు తొలగించడంలో సినిమా శక్తివంతమైన మాధ్యమం. అందుకే సినిమా పరిశ్రమ ప్రగతికి సంబంధించిన ప్రతిపాదనలు వచ్చినప్పుడు తోడ్పాటు అందించేందుకు నేనెప్పుడు సిద్ధం" ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ఈ మాటలు చెప్పడమే కాదు . . . వాటిని అమలు పరిచారు కూడా. సినీకళాకారులు, సాంకేతిక నిపుణుల సమస్యల నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అని కూడా హామీ ఇచ్చారు.

స్లాబ్ రద్దు

తెలుగు చిత్రపరిశ్రమ నేడు ఇంతగా పచ్చగా ఉందంటే దానికి కారణం డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి అందించిన తోడ్పాటే. స్లాబ్ సిస్టమ్ ఉచ్చులో చిక్కుకొని తల్లడిల్లిన సినిమా పరిశ్రమను ఆదుకున్నారు ఆయన. స్లాబ్ విధానం రద్దు చేస్తూ 2005 ఏప్రిల్‌లోనే జీవో. జారీ చేశారు.

చిత్రపరిశ్రమ ప్రతినిధులు వచ్చి విజ్ఞప్తి చేయగానే 20 ఏళ్లుగా ఉన్న స్లాబ్ విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి. 35 ప్రింట్లు, అంతకంటే ఎక్కువ ప్రింట్లతో రిలీజ్ చేసే పెద్ద బడ్జెట్ సినిమాలకు టికెట్ వసూళ్లలో వినోదపు పన్నును 15 శాతం పరిమితం చేశారు. చిన్న బడ్జెట్ సినిమాలకైతే పన్నును ఏడు శాతం చెల్లిస్తే సరిపోతుందని ప్రకటించారు.

అమ్ముడుబోయిన టికెట్ల ఆధారంగా కాకుండా, థియేటర్‌లో ఉన్న సీట్ల ఆధారంగా వినోద పన్ను వసూలు చేసే స్లాబ్ సిస్టమ్ కారణంగా చిన్న నిర్మాతలు కుదేలైపోయారు. వచ్చే ఆదాయం కంటే పన్నే అధికంగా ఉండడంతో రాష్ట్రంలో చాలా థియేటర్లు మూతపడ్డాయి. స్లాబ్ విధానం రద్దు చేయడంతో మూతపడ్డ థియేటర్లు తిరిగి తెరుచుకోవడమే కాదు, కొత్త థియేటర్ల నిర్మాణం పుంజుకుంది. కోట్ల రూపాయలు పెట్టి సినిమాలు తీసే నిర్మాతలు కోలుకున్నారు.

పరిశ్రమకు వెన్నుదన్నుగా

స్లాబ్ విధానంలో చిక్కుకొని విలవిలలాడిన చిత్రసీమను ఒడ్డున పడేయడమే కాదు, పరిశ్రమను పట్టి పీడిస్తున్న వీడియో పైరసీ భూతాన్ని పారదోలేందుకు తన వంతు కృషి చేశారు. ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి పైరసీ భూతాన్ని తరిమికొట్టేందుకు చేపట్టాల్సిన చర్యల కోసం ప్రత్యేక కమిటీ వేశారు. అంతేకాదు విశాఖలో స్టూడియోల నిర్మాణం కోసం ముందుకు వచ్చే వారి కోసం తక్కువ ధరకు స్థలం కేటాయించేందుకు సిద్ధమని ప్రకటించారు.

భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసే నిర్మాతలకు ప్రోత్సాహంగా సినిమా విడుదలైన మొదటి రెండు వారాలు టికెట్ రేటు పెంచుకునే వెసులుబాటు కల్పించారు. దీంతో కోట్ల రూపాయల బడ్జెట్‌తో సినిమాలు తీసే నిర్మాతలు తమ కష్టానికి తగ్గ ప్రతిఫలం పొందేందుకు ఎక్కువ రోజులు వేచి ఉండాల్సిన పరిస్థితి నుంచి బయట పడ్డారు.

వినోదానికి కొత్త అర్థం చెప్తున్న మల్టీప్లెక్స్‌ల నిర్మాణానికి ప్రభుత్వపరంగా తగిన తోడ్పాటు అందించారు ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి. మల్టీప్లెక్స్‌ల నిర్మాణానికి అవసరమైన విధివిధానాలు రూపొందించేందుకు ప్రత్యేకంగా ఓ కమిటీని కూడా ఏర్పాటు చేశారు.

తెలుగు చిత్రసీమ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు

తెలుగు చిత్రపరిశ్రవ ప్లాటినమ్ జూబ్లీ వేడుకలు ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైయ్యాయి. ఆంధ్రప్రదేశ్ సినిమా, టెలివిజన్, నాటక రంగ అభివృద్ధి సంస్థ ఈ వేడుకలకు చేయూతనిచ్చింది.

ఎన్టీయార్ అవార్డు

మహానటుడు ఎన్టీఆర్ పేరిట జాతీయ అవార్డులిచ్చే కార్యక్రమాన్ని గత ప్రభుత్వం 2002 నుంచి స్వస్తి చెప్పింది. తెలుగు చిత్రపరిశ్రమను ప్రోత్సహించే చర్యల్లో భాగంగా రద్దు చేసిన అవార్డును పునరుద్ధరించడమే కాదు, 2003 నుంచి పెండింగ్‌లో ఉన్న ఎన్టీఆర్ అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఘనత డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డిది. అంతేకాదు ఈ బహుమతి కింద అందించే మొత్తాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

బి.ఎన్ రెడ్డి, నాగిరెడ్డి అవార్డులు

తెలుగు సినీపరిశ్రమకు ఎనలేని సేవలందించిన మహానీయులు బి.ఎన్.రెడ్డి, నాగిరెడ్డిల జ్ఞాపకార్థం జాతీయ స్థాయి అవార్డులను ప్రకటించారు ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి. ఈ బహుమతుల కోసం అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఓ కమిటీని కూడా నియమించారు.

ఎన్‌డిఏలో రైతు వాణి

ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వ్యవసాయమేనని ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. జూన్ 27, 2005న ఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీ మన్మోహన్‌సింగ్ అధ్యక్షతన జరిగిన 51వ జాతీయ అభివృద్ధి మండలి (ఎన్‌డిసి) సమావేశంలో డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి ప్రసంగించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక అని స్పష్టం చేశారు. ఆ సమావేశంలో వై.యస్. ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

పదవ పంచవర్ష ప్రణాళిక (2002-07) నిర్దేశిత లక్ష్యాలను వేగవంతంగా అధిగమించడానికి ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావడానికి వెన్నెముక వంటి వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి విస్పష్టంగా ప్రకటించారు. పదవ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను అధిగమించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యూహాన్ని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను, నిర్దేశిత లక్ష్యాలను డాక్టర్ వై.యస్. వివరించారు.



పదవ పంచవర్ష ప్రణాళిక మధ్యంతర నివేదికపై సమీక్ష సందర్భంగా మొత్తం ఆర్థిక విధానాలను సమీక్షించుకుని, వివిధ సంబంధిత రంగాలలో పురోగతిని అవగాహన చేసుకోవడానికి, ప్రత్యేకించి వ్యవసాయం వంటి ప్రాధాన్యతా రంగాలలో సాధించిన పురోగతిని అంచనా వేయడానికి అవకాశం ఉందని ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో వ్యవసాయం, విద్య, ఆర్థిక రంగాలతోపాటు ఉపాధి రంగాల అభివృద్ధికి చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా వివరించారు.

పదవ పంచవర్ష ప్రణాళిక మధ్యంతర సమీక్షలో రాష్ట్ర ముఖచిత్రం మిశ్రమ ఫలితాలతో ఉందని అంచనా వేశారు. అయితే మౌళిక సదుపాయాల రంగాలకు సంబంధించి ఐటి రంగం వెలిగిపోతున్నప్పటికీ, బాగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వని పక్షంలో ప్రణాళికా లక్ష్యాలను చేరుకోవడం దుర్లభమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకునే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగంపై పూర్తి దృష్టి సారించిందని చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేస్తే వాటి ప్రభావం సహజంగానే ఇతర రంగాలపై ఉంటుందని డాక్టర్ రాజశేఖరరెడ్డి అభిప్రాయపడ్డారు.

గత మూడేళ్ళలో వృద్ధి రేటు లక్ష్యం 6.8 శాతం కాగా, 5.2 శాతం మాత్రమే అధిగమించగలిగామని గుర్తు చేస్తూ, జాతీయ వృద్ధిరేటుకు, రాష్ట్ర వృద్ధిరేటుకు ఉన్న వ్యత్యాసం ఆందోళనకరంగా ఉందని వ్యాఖ్యానించారు.

వ్యవసాయ రంగం గురించి ప్రస్తావిస్తూ, ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా పరిగణించే వ్యవసాయరంగంపై 62 శాతం ప్రజల జీవనాధారం ముడిపడి ఉన్నందున ఈ రంగంలో పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, అవగాహన చేసుకొనవలసిన అవసరం ఉందని అన్నారు. తొమ్మిదో పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయరంగం వృద్ధిరేటు 4.1 శాతం కాగా, ఆ తరువాత గత మూడేళ్ళలో వ్యవసాయ రంగ వృద్ధి రేటు 0.4 శాతానికి పడిపోయిందని తెలిపారు. పండిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఉత్పన్నమైందని ఆయన విశ్లేషణ. అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలంగా పరిస్థితి తారుమారైందని పేర్కొన్నారు. జాతీయ ఆర్థికాభివృద్ధికి కూడా రాష్ట్ర వ్యవసాయరంగం ఎన్నో విధాలుగా తోడ్పడిందని అన్నారు.

రాష్ట్రంలో వాస్తవ పరిస్థితుల పట్ల అవగాహన ఉండడం వల్లనే అధిక శాతం ప్రజల కష్టాలను కడతేరుస్తామన్న హామీతో అధికారంలోకి వచ్చామనీ, ఆ హామీలకు కట్టుబడి రాష్ట్రంలో సాగునీటి రంగాలు, వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. 65 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరందించే పెండింగ్‌లో ఉన్న 26 సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని రూ. 46 వేల కోట్లతో పూర్తి చేసే లక్ష్యంగా చర్యలు చేపట్టామని తెలిపారు. వ్యవసాయరంగానికి సంబంధించి ఇతర ఆధారిత వ్యవస్థల ను కూడా పటిష్టం చేస్తున్నామని స్పష్టం చేశారు.

వ్యవసాయరంగంలో చేపడుతున్న పలు కార్యక్రమాలను ప్రస్తావించారు డాక్టర్ వై.యస్. రైతును ఆదుకోవడానికి అన్ని విధాల ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. రాష్ట్రంలో 94.5 శాతం రైతులకు

ఉచిత విద్యుత్‌ను అందజేస్తున్నామని, ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను ఆదుకోవడానికి వీలుగా ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించామని చెప్పారు. అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ ఏర్పాటు, వర్షాభావ ప్రాంతాల అభివృద్ధికి చేపట్టిన ప్రత్యేక చర్యలను ప్రస్తావించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రత్యేక విత్తన చట్టానికి సంబంధించిన బిల్లు ముసాయిదాను కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం పంపామని చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్ నుంచి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని పైలట్ పథకం కింద జాతీయ వ్యవసాయ పథకం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

భూమి వివరాలను రికార్డు చేసేందుకు వినూత్నంగా ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ రికార్డ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను ప్రారంభించామని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సామర్థ్యాలను పెంచడానికి కూడా తగిన చర్యలు చేపట్టామని తెలిపారు. సంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, సంప్రదాయేతర విద్యుత్ పథకాలను అమలు చేయడానికి ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని వివరించారు.

ఇప్పటికే గ్రామాలన్నింటికి విద్యుత్ సరఫరా చేస్తున్నామని, రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన కింద నివాస ప్రాంతాలన్నింటికీ విద్యుత్ కనెక్షన్లు ఇస్తామని చెప్పారు. అన్నింటా ఉద్యోగ అవకాశాలు, దారిద్ర్య నిర్మూలనకు చేపట్టిన చర్యలను వివరించారు. తమ ప్రభుత్వం ఒకే రోజున లక్షా 50 వేల ఎకరాలను పేదలకు పంపిణీ చేసిందని చెప్పారు.

పేదలకు గతంలో పంపిణీ చేసిన భూముల సమగ్ర అభివృద్ధి కోసం రూ. 500 కోట్లు నాబార్డు నిధులతో 'ఇందిర ప్రభ' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. గ్రామీణ పేదలను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జాతీయ పనికి ఆహార పథకాన్ని ప్రారంభించడానికి డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేస్తూ ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలో యువశక్తిని సక్రమంగా వినియోగించుకోవడానికి వారికి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి వివరించారు. 'రాజీవ్ యువశక్తి' కార్యక్రమం ద్వారా యువతకు వేర్వేరు నైపుణ్యాల్లో శిక్షణకు అవకాశం కల్పిస్తున్నామని, తద్వారా వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యత ఇస్తోందని, ఐటి ఫలాలు గ్రామాలకు

కూడా అందాలన్న లక్ష్యంతో రాజీవ్ ఇంటర్నెట్ విలేజ్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 22 వేల కియోస్క్‌లు ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంతాల వారికి ఐటి సర్వీసులను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ ద్వారా గ్రామస్థాయిలో కూడా హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయని, ఈ వ్యవస్థలో గ్రామాల్లో లక్షమంది యువతకు ఐటి సంబంధిత సర్వీసులలో ఉపాధి అవకాశాలు కలుగుతాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన ఐటి విధానాన్ని ప్రకటించిందని, ఐటి, దాని అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు ఇస్తున్నామని చెప్పారు. ఐటి రంగంలో ప్రస్తుతం లక్షా 27 వేల ఉద్యోగాలు ఉన్నాయని, 2009 నాటికి 3 లక్షల ఉద్యోగాల కంటే ఎక్కువ అందుబాటులోకి వస్తాయన్నారు.

ప్రజల సమస్యలను మరింత అధ్యయనం చేసి, వాటి తక్షణ పరిష్కారానికి వీలుగా 'రాజీవ్ పల్లెబాట', 'రాజీవ్ నగరబాట' కార్యక్రమాలను ప్రారంభించామని అన్నారు. క్రమం తప్పకుండా పర్యటనలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఇదే స్ఫూర్తితో అన్ని స్థాయిల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు 'ప్రజాపథం' కార్యక్రమం పేరిట ప్రజల వద్దకు వెళ్ళి వారి సమస్యలను అవగాహన చేసుకున్నారని చెప్పారు.

రాష్ట్రంలో గృహ నిర్మాణ కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 2004-05లో దేశంలోనే రికార్డు స్థాయిలో 6.65 లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో అద్దె ఇళ్ళలో ఉంటున్న పేద, మధ్య తరగతి ప్రజల వెతలు తీర్చి వారి సొంత ఇంటి కల కల్ల కాదని నిరూపించడానికి 'రాజీవ్ గృహకల్ప' పథకాన్ని ప్రారంభించామని వివరించారు.

మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా, వెలుగు పథకాలను విలీనం చేసి, 'ఇందిరా క్రాంతి పథం' పేరిట పెద్ద ఎత్తున అమలు చేస్తుందని చెప్పారు. మహిళా స్వయం సహాయ గ్రూపులకు పావలా వడ్డీకి రుణం ఇస్తున్నామని ఆయన గుర్తు చేశారు. పట్టణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసి, రైతాంగానికి అండగా నిలిచి, పట్టణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాలను మెరుగుపరిచి, అన్ని రంగాలలో అభివృద్ధిలో సమతుల్యం సాధిస్తూ అంతిమంగా ఆంధ్రప్రదేశ్‌ను 'హరితాంధ్రప్రదేశ్'గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి వివరించారు.

జూన్ 28, 2005న ఇంటర్ స్టేట్ కౌన్సిల్ తొమ్మిదవ సమావేశం జరిగింది. ప్రధాని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ వై.యస్. పాల్గొని రాష్ట్ర ప్రాధాన్యతలను వివరించారు.

సమగ్రాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం సుపరిపాలనపై ఆధారపడి ఉంటుందని ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి అన్నారు. ప్రజాశ్రేయస్సు పరమావధిగా, ప్రజల అవసరాలను సమస్యలను తీర్చే విధంగా పథకాలను రూపొందించామని తెలిపారు.

హిమాచల్‌ప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలకు సెంట్రల్ ఎక్సైజ్, ఇన్‌కంటాక్స్‌ల్లో రాయితీలు ఇస్తుండడం వల్ల ఆంధ్రప్రదేశ్ నుంచి ఔషధ పరిశ్రమలు తరలిపోయే ప్రమాదం ఉందని డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధిపై ప్రభావం చూపే ఈ నిర్ణయాన్ని కేంద్రం పునస్సమీక్షించాలి.

నీటి యాజమాన్యానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 11 సూత్రాల విజన్‌ను ముఖ్యమంత్రి వివరించారు. నీటి పారుదల రంగాన్ని వ్యవస్థాతంగా అభివృద్ధి చేయడానికి సరికొత్త కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నాం. సాగునీటి సక్రమ వినియోగమే ప్రధానంశంగా 'నీటి సమర్థ వినియోగ మిషన్'ను ఏర్పాటు చేశాం. కరవు ప్రాంత రైతులను ఆదుకునేందుకు విస్తృత స్థాయిలో చేపట్టిన మేఘమథనం కార్యక్రమానికి కేంద్రం సాధ్యమైనంత సాయం చేయాలి.

2009 నాటికి దేశంలో ఐటి మార్కెట్‌లో 33 శాతం వాటాను చేజిక్కించుకునే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఐటీ విధానాన్ని ప్రకటించింది. విశాఖ, వరంగల్, విజయవాడ, తిరుపతి వంటి ద్వితీయశ్రేణి నగరాలను ఐటీ ముఖ్యకేంద్రాలుగా తీర్చిదిద్దడానికి అక్కడ ఐటీ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నాం. వచ్చే రెండేళ్ళలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలను బ్రాడ్‌బ్యాండ్‌తో అనుసంధానిస్తాం. ఈ కారణంగా ఇ-సేవ వంటి సౌకర్యాలు గ్రామల ముంగిటకు వస్తాయి. హైదరాబాద్ సమీపంలో అభివృద్ధి చేస్తున్న ఐటీ కారిడర్ వల్ల భవిష్యత్తులో రాష్ట్ర రాజధాని అంతర్జాతీయ ఐటీ హబ్‌గా అవతరిస్తుంది.

తరచూ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా కేంద్రం ఆదుకోవాలి. రాష్ట్రంలో గత మూడు దశాబ్దాలో 27 సార్లు తుపాను గుప్పిట చిక్కుకుంది. విపత్తులను ఎదుర్కొనేందుకు 'ప్రకృతి వైపరీత్య నిర్వహణ మండలి'ని ఏర్పాటు చేశాం. రాష్ట్రంలో 'అత్యవసర కార్యక్రమాల కేంద్రాల' నిర్మాణం కోసం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తగిన నిధులు అందించాలి. లేదా విపత్తు సహాయ నిధిని వాడుకునేందుకు అనుమతి ఇవ్వాలి. వైపరీత్యాల ముప్పు ఉన్న ప్రాంతాల్లో కనీస వసతుల కల్పనకు జాతీయ వైపరీత్యాల ఉపశమన నిధిని ఏర్పాటు చేయాలి. ఇంటర్ పూర్తయిన వారు కూడా సివిల్ సర్వీసెస్ పరీక్ష రాయడానికి అనుమతి ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి.

అగ్రరాజ్యాధినేతకు హైదరాబాద్ ఆతిథ్యం

అగ్రరాజ్యం అమెరికా అధినేత జార్జ్ డబ్ల్యూ బుష్ హైదరాబాద్ వచ్చారు. పొలం బాట పట్టారు. రైతులను పలకరించారు. . .పాడి పంటలను స్పృశించారు. స్వయం సంఘాల మహిళలతో ముచ్చటించారు.

మార్చి 3, 2006న జార్జ్ బుష్ హైదరాబాద్‌లో జరిపిన పర్యటన అపరిమితమైన విశిష్టత, విశేషతను సంతరించుకుంది.

రైతే రాజుగా, హలమే ఆయిధంగా, పొలమే సామ్రాజ్యంగా ఉన్న గ్రామీణ భారతాన్ని రాష్ట్ర రాజధాని సమీపంలోని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి తోడు రాగా గంటన్నర పాటు రైతులు, మహిళలు, శాస్త్రవేత్తలు మధ్య ఆద్యంతం ఆసక్తిగా, ఆహ్లాదంగా తిలకించారు జార్జ్ బుష్.

నల్లప్యాంటు, బ్లూ కలర్ షర్ట్ టక్ చేసుకున్న బుష్, ఉదయం పదిన్నర గంటలకు అచ్చతెలుగు పల్లె వాతావరణంలోకి అడుగు పెట్టారు. మల్లెపూవు లాంటి తెల్లటి ధోవతి, ఖద్దరు చొక్కాతో పదహారణాల తెలుగువారి సంప్రదాయ ఆహార్యంలో ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి ఆయన వెన్నంటి నడిచి అందరిని ఆకట్టుకున్నారు. గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యంతో స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రి అచ్చ తెలుగు పంచెకట్టు, చేతి మగ్గంపై స్వయంసహాయక సంఘాలకు చెందిన మహిళ చిట్టిమళ్ల భానుమతి అలవోకగా నేస్తున్న పోచంపల్లి చీర అందాలు చూసి "అద్భుతం" అని మురిసిపోయారు బుష్. పోచంపల్లి చీరలు, ఇతర చేనేతలు వాడే సహజసిద్ధమైన రంగుల గురించి అక్కడి మహిళలు, ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి బుష్‌కు వివరించారు.

తాటి మొవ్వ, అరటి నారతో చేసే ఉత్పత్తులను చూస్తూ వాటిని ఎలా తయారు చేస్తారో అడిగి తెలసుకున్నారు. తాటి మొవ్వతో చేసిన దండను ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో ఓ మహిళ ఆప్యాయంగా బుష్ మెడలో వేశారు. తాటి మొవ్వతో తయారైన టోపిని అందుకొని పరిశీలించి చూశారు బుష్.

పొదుపు సంఘాలు ప్రపంచంలోనే నెం.1

బాలింతలు, పిల్లల కోసం తయారు చేసిన ప్రత్యేక పోషకాహారం గురించి అనిత అనే మహిళ బుష్‌కు వివరించి చెప్పారు. పక్కనే ఉన్న ముర్రా జాతి గేదే తలపై నిమిరి, దాని గురించి అడిగి తెలుసుకున్నారు. పాల ఉత్పత్తులు, పండ్లతో తయారు చేసిన చాక్లెట్లలను పరిశీలించారు. పొదుపు సంఘాల మహిళలతో కాసేపు ముచ్చటించారు. ప్రపంచంలో ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ఆరు లక్షల 20 వేల పొదుపు సంఘాలున్నాయని, వీటిలో కోటికి పైగా సభ్యులు ఉన్నారని తెలుసుకొని అమెరికా అధ్యక్షుడు ఆశ్చర్యపోయారు.

నాగలి, గుమ్మడి కాయ, అన్ని ఆకర్షణలే, ప్రదర్శనకు ఉంచిన పెద్ద గుమ్మడి కాయ, పనస పండును రెండు చేతుల్తో పైకి ఎత్తి బుష్ అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. మట్టి ఫ్రిజ్, మిరపకాయలను చూశారు. మామిడి పండ్ల ఎగుమతిలో మన రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖరరెడ్డి చెప్పగా, అమెరికాలో వీటికి మంచి డిమాండ్ ఉందని తెలిపారు బుష్.

వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రంలో పది నిమిషాలకు పైగా పర్యటించారు. కలుపు మొక్కలు తీసే విధానాన్ని, పత్తి చేనును, భూమిలో తేమను చూసే మీటర్‌ను పరిశీలించారు.

చిత్తూరు జిల్లా కోటాడిపల్లికి చెందిన గిరిజన మహిళ సంభ్రమాశ్చరాల్లో మునిగి, అమెరికా అధ్యక్షునికి

ముద్దు పెట్టగా, చెంచమ్మ అనే మహిళ నాలుగేళ్ల కూతురు వెంకటరమణమ్మను బుష్ ఎత్తుకొని ముద్దు పెట్టుకున్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆవరణలో దాదాపు గంటన్నర సేపు గడిపిన బుష్ అక్కడి నుంచి ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు హెలికాప్టర్‌లో చేరుకున్నారు.

బిజినెస్ స్కూల్‌కు సూట్‌లో వచ్చిన బుష్ యువ పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. "హార్వార్డ్ బిజినెస్ స్కూల్‌లో పట్టా పుచ్చుకున్న వాణ్ని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను" అని బుష్ ఆనందం వ్యక్తం చేశారు.

"భారత ప్రధానితో కలిసి భారత్, అమెరికా సంబంధాల గురించి మాట్లాడాను. భారత్‌తో స్నేహ సంబంధాలు, స్వేచ్ఛ వాణిజ్యం దిశగా పనిచేయడం రెండు దేశాలకు ఎంతో మేలు చేస్తుందని ఆశిస్తున్నా" అని యువ పారిశ్రామికవేత్తలతో అన్నారు. వాళ్లు అడిగిన ప్రశ్నలకు ఆయన సూటిగా, ఆసక్తిదాయకంగా జవాబులు చెప్పారు. ఔట్ సార్సింగ్‌పై అడిగిన ప్రశ్నకు అమెరికా అధ్యక్షుడు సమాధానం చెప్తూ "ప్రపంచీకరణ నేపథ్యంలో భారత్‌లాంటి కొన్ని దేశాలు తమ ఉపాధి అవకాశాలు పట్టుకెళ్లుతున్నాయనే భయాలు కొందరిలో ఉన్నాయి. అయితే ఔట్ సార్సింగ్ తప్పనిసరి. పోటీకి భయపడం. పోటీని ఆహ్వానిస్తాం. మా దేశ ప్రజలకు అవగాహన కల్పిస్తాం" అని చెప్పారు.

పారదర్శకత, కనీస స్థాయిలో అధికారుల జోక్యం, విధానపరమైన దీర్ఘకాలిక ప్రణాళిక, పోటీతత్వం ద్వారా సహజవనరులను, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం సహకారంతో భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించవచ్చని ఆయన అన్నారు.

హైదరాబాద్ పర్యటనను ముగించుకొని బయలుదేరిన బుష్ దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా వీడ్కోలు పలికింది. మినియేచర్ బైబిల్, బుష్ జీవిత చరిత్ర, మంచి గంధపు చెక్కతో తయారు చేరిన శ్రీ కృష్ణుని బొమ్మను ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి బుష్‌కు బహుమతిగా అందించారు.

శాసనమండలి పునరుద్ధరణ

ఏప్రిల్ 2, 2007

మన రాజ్యాంగ సృష్టికర్తల స్ఫూర్తితో, ఆంధ్రప్రదేశ్ చట్ట సభల చరిత్రలో మరో నూతన అధ్యాయం ఆవిష్కృతమైంది. 22 ఏళ్ళ పాటు తాత్కాలికంగా కనుమరుగైన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి రాష్ట్ర ప్రజల అభీష్టం మేరకు విద్యావంతుల ప్రశంసల మధ్య కొత్త జవసత్వాలను కూడగట్టుకున్న 'ఎగువ సభ'గా తిరిగి ఆవిర్భవించింది.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి ఎన్నికలకు ముందు సంకల్పించిన ఈ మేధావుల సభ, ప్రజల ఆశీస్సులతో ఏర్పాటయింది. అన్న మాట నిలబెట్టుకున్న డాక్టర్ వై.యస్., రాజ్యాంగ నిబంధనలనుసారం అసెంబ్లీ పూర్తి స్థాయి చర్చ తర్వాత మండలిని ఏర్పాటు చేశారు. మాట తప్పం- మడమ తిప్పం అని చెప్పే డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి, మరోసారి తానిచ్చిన హామీని నెరవేర్చారు.

ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవరెడ్డి చొరవతో 1957 డిసెంబర్ నాల్గో తేదీన రాష్ట్ర శాసనమండలి ఏర్పాటుపై అసెంబ్లీలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఏదైనా ఒక బిల్లు చట్ట రూపంలోకి వచ్చే ముందు దాని లోతుపాతులు సమగ్రంగా చర్చించేందుకు వేదికలు అవసరమనీ, ఆదరబాదరగా కేవలం దిగువ సభలోనే చర్చలు జరిపి చట్టం తేవడం వల్ల కొన్ని లోటుపాట్లకు అవకాశం ఉంటుందని రాజ్యాంగ పెద్దలు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఎగువ సభ ద్వారా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్న అభిప్రాయం మేరకు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఏర్పాటును కోరుతూ శాసనసభ తీర్మానాన్ని ఆమోదించింది. 27 ఏళ్ళ పాటు వివిధ అంశాలపై సమగ్ర చర్చకు వేదికగా నిలిచింది. ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావు తొలి అధ్యక్షులుగా కొలువు తీరిన మండలి 1985లో రద్దుల జాబితాలో చేరింది.

1989లో ఏర్పాటు చేయాలని సంకల్పించి శాసనసభ తీర్మానం చేసినా... పార్లమెంట్‌లో ముందుకు వెళ్ళలేకపోయింది. 2004 అసెంబ్లీ ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం మండలి పునరుద్ధరణకు తీసుకున్న చొరవ ఫలించి 22 ఏళ్ళ తర్వాత పెద్దల సభ జీవం పోసుకుంది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన తీర్మానానికి పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మండలి ఏర్పాటుకు మార్గం సుగమమయింది. మొత్తం మీద 22 ఏళ్ళ సుదీర్ఘ విరామం

మండలి వివరాలు

మొత్తం స్థానాలు : 90

స్థానిక సంస్థల ద్వారా ఎన్నికయ్యేది : 31

శాసనసభ్యుల ద్వారా ఎన్నికయ్యేది : 31

ఉపాధ్యాయుల నియోజకవర్గాల ద్వారా ఎన్నికయ్యేది : 8

పట్టభద్రుల నియోజకవర్గాల ద్వారా ఎన్నికయ్యేది : 8

వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని గవర్నర్ నామినేట్ చేసేది : 12

మండలి ఉన్న రాష్ట్రాలు -ఉత్తరప్రదేశ్, బీహార్, జమ్మూకాశ్మీర్, కర్ణాటక, మహారాష్ట్ర

తర్వాత ఆంధ్రప్రదేశ్ శాసనమండలి 2007 ఏప్రిల్ 2న హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబ్లీహాలులో కొలువుతీరింది.

అసెంబ్లీ పాత హాలులో ఉభయసభలనుద్దేశించి ఏప్రిల్ 3, 2007న అప్పటి రాష్ట్ర గవర్నర్ శ్రీ రామేశ్వర్ ఠాకూర్ చేసిన ప్రసంగం చట్ట సభల సభ్యులకు నూతనోత్సాహాన్నిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాలలో సాధించిన ప్రగతి, వివిధ రంగాల అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతలను వివరించడంతో పాటు శాసనమండలి ఆవశ్యకతను గవర్నర్ వివరించారు. తిరిగి ఏర్పాటయిన రాష్ట్ర శాసనపరిషత్తు, రాజ్యాంగంలోని యదార్థస్ఫూర్తితో, నూతనోత్సాహంతో పని చేయగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 60, 70, 80 దశకాల్లో శాసనమండలిలోని ప్రముఖుల వాగ్దాటి, మేధావుల చతురతను గుర్తు చేసుకున్నారు. చర్చల సందర్భంగా గ్యాలరీలను, తోటి సభ్యులను, మీడియాను ఏ విధంగా మంత్ర ముగ్ధుల్ని చేశాయో గుర్తు చేశారు.

ఫెడరల్ వ్యవస్థలో రెండవ చట్టసభ శాసన నిర్మాణ విషయాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నందున అటువంటి సభ అవశ్యకత ఎంతైనా ఉందని గవర్నర్ తెలిపారు. "హడావిడిగా చట్టాలను రూపొందించే అవకాశాలను సంస్థాగతంగా నిరోధించేందుకు పరిషత్తు ఉనికి ఎంతగానో దోహదపడుతుంది. క్షణికావేశంలో శాసన నిర్మాణంలోని ఏదైనా భాగం ఆమోదించకుండా పరిషత్తు అడ్డుకోగలదు. శాసన పరిషత్తు సభ్యులకు ప్రజా ప్రాముఖ్యత గల అంశాలను నిష్పాక్షికంగా, రాజ్యాంగపరంగా పరిశీలించే ఒక వేదికగా ఇది భాసిల్లుతుంది" అని అన్నారు.

పూర్వ మండలి సమావేశంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో పాటుపడిన శ్రీ మాడపాటి హనుమంతరావు వంటి రాజనీతిజ్ఞులు ఏర్పాటు చేసిన సాంప్రదాయాలను గవర్నర్ గుర్తు చేసుకున్నారు.

పూర్వ పరిషత్తులో జరిగిన చర్చలు ఎంతో ఆసక్తికరంగా, హుందాగా కొనసాగేవని, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ తెన్నేటి విశ్వనాథం వంటి ప్రముఖులు అసెంబ్లీ సమావేశాల అనంతరం మండలిలో జరిగే చర్చల తీరును ఆకళింపు చేసుకోవడానికి కౌన్సిల్‌కు వెళ్ళేవారని తెలిపారు. అప్పుడు డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా మొదటిసారి, ఇప్పుడు డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మరోసారి శాసనసభా వ్యవహారాల మంత్రి హోదాలో రోశయ్యే పునరుద్ధరణ తీర్మానాన్ని ప్రవేశపెట్టారని గవర్నర్ తెలిపారు.

ప్రతిభావంతులైన ఎంతో మంది సభ్యులు కౌన్సిల్‌లో ఉండి చర్చలు ఆసక్తికరంగా, రసవత్తరంగా మలిచేవారు. ప్రతి అంశంపై వారికున్న అవగాహన, పరిశీలన ఎందరినో ఆకట్టుకునేది.

★ సుదీర్ఘ కాలం మండలిలో గళం వినిపించిన వారు ప్రస్తుత ముఖ్యమంత్రి. ఆయన మాట్లాడుతుంటే మండలి అంతా చెవులు రిక్కించుకుని వినేవారు. ఆయన మండలి సభ్యుడిగా ఉంటూనే ఆర్థిక మంత్రి, ఆ తర్వాత ముఖ్యమంత్రి అయ్యారు.

★ కౌన్సిల్ ప్రథమ అధ్యక్షుడు ఆంధ్ర పితామహుడు శ్రీ మాడపాటి హనుమంతరావు. ఆయన తెలంగాణాలో ఆంధ్రోధ్యమానికి జనకుడు.

★ సిక్కిం గవర్నర్ శ్రీ వి. రామారావు కౌన్సిల్ ప్రథమ సభ్యుల్లో ఒకరు. ఆయన పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు.

★ రాజ్యసభ ఎంపీ శ్రీ కేశవరావు కౌన్సిల్ సభ్యుడిగా ఉంటూనే విద్యామంత్రి అయ్యారు. కొంతకాలం కౌన్సిల్ అధ్యక్షులుగా పనిచేశారు.

★ కమ్యూనిస్టు యోధులు శ్రీ మాకినేని బసవపున్నయ్య కౌన్సిల్‌లో మణిదీపాలుగా వెలిగారు.

★ ప్రజాకవి శ్రీ కాళోజీ కూడా కౌన్సిల్ సభ్యులే. ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎన్నికయినా..., సభలో అందరినీ ఆకర్షించేవారు.

★ తెలంగాణా జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎన్నికైన శ్రీ రాఘవచార్యులు 18 ఏళ్ళ పాటు మండలి చర్చల్లో పాలుపంచుకున్నారు. సూక్ష్మగ్రాహి, సమగ్ర అవగాహన కలిగిన రాఘవచార్యులు ప్రసంగిస్తుంటే సభ్యులంతా ఆసక్తిగా వినేవారు.

★ కమ్యూనిస్టు నాయకుడు మగ్దూం మొహియుద్దీన్ 12 ఏళ్ళ పాటు కౌన్సిల్‌లో ప్రతిపక్షనాయకుడిగా పనిచేసారు.

రాష్ట్ర శాసనసభ స్వర్ణోత్సవాలు

రాష్ట్ర శాసనసభ స్వర్ణోత్సవాలను జరిపే అరుదైన అవకాశం ముఖ్యమంత్రిగా డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డికి కలిగింది. 1956లో ప్రారంభమైన సభ 2006లో 50 ఏళ్ల పూర్తి చేసుకుంది. ఎన్నో చరిత్రాత్మక సంఘటనలకు కేంద్రమైన శాసనసభ... ఆణిముత్యాల్లాంటి నేతలను జాతికి అందించింది. దేశం గర్వించే నిర్ణయాలను తీసుకుంది. చర్చలు, ప్రసంగాలు, వాదనలు, విశ్లేషణలు... ఇలా ఎన్నింటినో చూసిన శాసనసభ తన స్వర్ణోత్సవాలను ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి, స్పీకర్ శ్రీ సురేష్‌రెడ్డి హయాంలో జరుపుకుంది.

ఆంధ్రప్రదేశ్ తొలి శాసనసభ

కొలువుదీరింది : డిసెంబర్ 4, 1956

తొలి సమావేశానికి అధ్యక్షత వహించింది : రొక్కం లక్ష్మీ నరసింహం దొర

తొలి స్పీకర్ : అయ్యదేవర కాళేశ్వరరావు

తొలి ముఖ్యమంత్రి : నీలం సంజీవరెడ్డి

తొలి శాసనసభ సభ్యుల సంఖ్య : 297

తొలి ప్రతిపక్ష నేత : పుచ్చలపల్లి సుందరయ్య

స్వర్ణోత్సవాల సమయంలో కొలువుతీరిన సభ

స్పీకర్ : శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి

ముఖ్యమంత్రి : డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి

ప్రతిపక్షనేత : నారా చంద్రబాబునాయుడు

శాసనసభ సభ్యుల సంఖ్య : 294

పార్టీలు : కాంగ్రెస్, తెలుగుదేశం, తెలంగాణ రాష్ట్ర సమితి, ఎంఐఎం, భారతీయ జనతా పార్టీ, సిపీఎం, సిపిఐ, జనతా

శాసనసభ స్వర్ణోత్సవం

మన రాష్ట్ర శాసనసభ ఐదో దశాబ్దంలోకి అడుగుపెట్టింది. 2006 సంవత్సరమంతా సభ సర్ణోత్సవాలు జరిగాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి శాసనసభ వెన్నెముక లాంటిది. ఒక దేశ చరిత్ర, సభ్యతా సంస్కారాలు ఆ దేశ శాసనసభ ద్వారానే వెల్లడవుతాయి.

తొలి సమావేశం

మన రాష్ట్ర శాసనసభ తొలి సమావేశం 1956 డిసెంబర్ 4న మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమైంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నాటి కార్యకలాపాలు చూసేందుకు వచ్చిన వారితో ప్రేక్షక స్థానాలు, పత్రికా ప్రతినిధుల గ్యాలరీ కిక్కిరిసిపోయాయి. శాసనసభ భవనమంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆ సమావేశానికి ఆంధ్ర స్పీకర్ రొక్కం లక్ష్మీ నరసింహం దొర అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ తొలి శాసనసభ స్పీకర్‌గా

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఎన్నికయ్యారు. సభాపతిగా అయ్యదేవర చేసిన మొదటి పని రజిత రాజదండాన్ని తొసివేయడమే. ఈ దండం అప్పటివరకు సభాపతి హోదాను, అధికారాన్ని, ఠీవిని చాటుతుండేది. ఇది జమీందారీ యుగంనాటి ఛాందస సంప్రదాయమని అంటూ కాళేశ్వరరావు దీనికి సభ్యుల హర్షధ్వానాల మధ్య స్వస్తి పలికారు.

శాసనసభ తొలి సమావేశంలోనే రాష్ట్రానికి ఎగువ సభ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆనాటి చర్చలు ఎంతో ఆసక్తిదాయకంగా, ఆహ్లాదకరంగా ఉండేవి.

శాసనసభా భవనం

అత్యంత ఆకర్షణీయమైన, సుందరమైన ఆంధ్రప్రదేశ్ శాసనసభా భవనం ఆరవ నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ కాలంలో నిర్మితమైంది. హైదరాబాద్ పౌరులు నిజాం 40వ పుట్టినరోజు సందర్భంగా ఓ సుందర భవనాన్ని నిర్మించేందుకు ప్రజల నుంచి విరాళాలు సేకరించారు.

1913లో పూర్తైంది మన శాసనసభ నిర్మాణం. హైదరాబాద్ వాస్తుకళకు ప్రతీకగా నిలిచిన ఈ సౌధాన్ని అప్పట్లో ప్రత్యేకంగా నియమించిన వాస్తు కళా నిపుణులు పర్యవేక్షించారు. రాజస్థానీ, పర్షియన్ వాస్తు కళా నైపుణ్యాల మేలు కలయికతో నిర్మించిన ఆనాటి టౌన్ హాల్ 295 మంది శాసనసభ్యుల తొలి సమావేశానికి తొలి శాసనసభ భవనం అయింది.

శాసనసభకు కొత్త భవనం నిర్మించాలన్న ఆలోచన అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డికి కలిగింది. 1980 మార్చి 19వ తేదీన కొత్త శాసనసభా భవనానికి శంకుస్థాపన చేశారు. 1985 ఆగస్టు 3వ తేదీన అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ దీనికి ప్రారంభోత్సవం చేశారు. యనమల రామకృష్ణుడు స్పీకర్‌గా ఉన్న కాలంలో మహాత్మాగాంధీ విగ్రహం నెలకొల్పారు. 1998 ఆగస్టు 15న అప్పటి గవర్నర్ డాక్టర్ సి.రంగరాజన్ ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన వెంటనే ఎన్నికలు జరగలేదు. 1955లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికల ద్వారా ఎన్నికైన శాసనసభ్యుల కాలపరిమితి 1962 వరకు పొడిగించబడింది. 1952లో తెలంగాణలో ఎన్నికైన శాసనసభ్యులు, 1955లో ఆంధ్రరాష్ట్రంలో ఎన్నికైన సభ్యులతో మొదటి శాసనసభ కొలువుదీరింది.

ఆనాటి శాసనసభలో పార్టీల బలాబలాలు

కాంగ్రెస్	-	197
కమ్యూనిస్టు పార్టీ	-	49
సోషలిస్టు పార్టీ	-	25
షెడ్యూల్డ్ కులాల ఫెడరేషన్	-	5
స్వతంత్రులు	-	21
మొత్తం శాసనసభ్యులు	-	297

నీలం సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి. ప్రతిపక్ష నేతగా పుచ్చలపల్లి సుందరయ్య వ్యవహరించారు. 1960లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నీలం సంజీవరెడ్డి ఎన్నిక కావడంతో దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1962 ఎన్నికల వరకు ఈ మంత్రివర్గమే కొనసాగింది. ఈ విధానసభనే రెండవ విధానసభ అనడం వాడుక.

నాలుగో శాసనసభ ఎన్నికల నాటికి స్థానాల సంఖ్య 287కు తగ్గింది. ఆరవ శాసనసభ అంటే 1978-1983 నాటికి 294 స్థానాలకు పెంచారు. ప్రస్తుతం మన శాసనసభ సభ్యుల సంఖ్య 294.

ఆంధ్రప్రదేశ్ స్వర్ణోత్సవాలు

ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధి అన్న ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావు నినాదమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 50 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు చెప్తూ స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు.

ఉద్వేగపూరితంగా సాగిన ఆ ప్రసంగంలోని కొన్ని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే.......

భాషలో ఏకత్వం లేకపోతే పరిపాలనా యంత్రాంగానికి, ప్రజలకూ మధ్య దూరం పెరిగిపోతుందని, భావ సమైక్యతకు అవకాశం తగ్గిపోతుందనీ, మనమంతా ఒకే కుటుంబమన్న భావం కలగకుండా పోతుందని, ఇలా అనేక రకాలుగా ఆలోచించి, ఆనాటి

దేశభక్తులైన మహామహులు మనమంతా ఒకే తెలుగు కుటుంబంగా, ఒకే రాష్ట్రంగా ఏర్పడాలని తపించారు. వాళ్ల తపన, తపస్సు ఫలితంగా 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరించింది. ఈ లక్ష్య సాధన కోసం శ్రమించిన మహనీయులందరికీ శతకోటి నమస్కారాలను అర్పిస్తున్నాను.

ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం ముఖ్యమంత్రి పదవిని త్యాగం చేసిన బూర్గుల రామకృష్ణారావు వరకు, ఈ లక్ష్యం కోసం ఆరాటపడిన, పోరాడిన ప్రతి ఒక్కరికి శిరసు వంచి నమస్కారిస్తున్నాను.

వారి త్యాగాలు అర్థవంతం కావాలని, వారి కలలు వాస్తవం కావాలని, ఈనాటి మా ప్రభుత్వం ఆకాంక్షిస్తోంది, పరిశ్రమిస్తోంది.

సర్వతోముఖాభివృద్ధంటే ఏదో ఒకటి రెండు రంగాల్లో మాత్రమే అద్భుతంగా పని చేస్తున్నామని కీర్తికిరీటాలు తగిలించుకోవడం కాదు. అన్ని ప్రధాన రంగాల అభివృద్ధిలోనూ సమతుల్యత సాధించడం, సమాజంలో ఇంకా వెనుకబడి ఉండిపోయిన, నిస్సహాయలైన బలహీనవర్గాలు ఆర్థికంగా, సాంఘికంగా

ఎదిగేలా చేయడం ద్వారా సామాజిక అసమానతలు తొలగించేందుకు కృషి చేయటం జరిగినప్పుడే సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుందని మా విశ్వాసం. అందుకే అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలకు సమాన ప్రాధాన్యతనిస్తున్నాం.

రాష్ట్రంలో లక్షలాది ఎకరాల భూమి వర్షాధారంగానే ఉంది. లక్షలాది రైతు కుటుంబాలు వర్షపు చుక్కతోనే సేద్యం చేస్తూ మబ్బుల్లో నీళ్ల వెతుక్కునే పరిస్థితి కొనసాగుతోంది. అనేక చోట్ల వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములుగా మార్పు చెందాయి.

2004 మే లో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం 'జలయజ్ఞం' ద్వారా మెట్ట రైతుల కన్నీరు తుడవగలమని, ఆ రైతు కుటుంబానికి తగిన భరోసా ఇవ్వగలమని భావించింది. అందుకే 60 వేల కోట్ల రూపాయల వ్యయంతో 31 మేజర్ ఇరిగేషన్, 18 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా 69 లక్షల ఎకరాలకు సేద్యపు నీటిని అందించడం, సుమారు 21 లక్షల ఎకరాల్లో సేద్యపు నీటి సరఫరాను స్థిరీకరించడం లక్ష్యాలుగా ఒక బృహత్ కార్యక్రమాన్ని చేపట్టింది. వివిధ ఇరిగేషన్ పథకాల కింద గత రెండున్నర సంవత్సరాలలోనే అదనంగా 12 లక్షల ఎకరాలకు సాగు నీరందించగలిగాం. అలాగే గత రెండున్నర సంవత్సరాల కాలంలో 642 కోట్ల రూపాయల వ్యయంతో 2 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు 148 ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టడం జరిగింది.

పునాదులు గట్టిగా ఉంటేనే ఇల్లు కట్టగలం. అంతస్తు మీద అంతస్తు వేయగలం. పునాదులు బలంగా లేకపోతే? ఇరిగేషన్, విద్యుత్ రంగాల్లో అలాంటి బలమైన పునాదుల్ని మన రాష్ట్రం అవతరించిన తొలి పాతికేళ్లలోనే రూపొందించుకోగలడం ఆనాటి నేతల దూరదృష్టికి నిదర్శనం. అది మన అదృష్టం.

మనం కూడా వారి అడుగుజాడల్లోనే నడవాలని మా తపన. "మా అవసరాల్ని మీరెవ్వరూ పట్టించుకోలేదు" అని మన పిల్లలు, వాళ్ల పిల్లలు మన వంక వేలెత్తి చూపని విధంగా మా ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు అమలు చేస్తోంది.

సంక్షేమం అనగానే ఈ దేశంలో ఏ బడుగు జీవికైనా గుర్తుకొచ్చేది ఇందిరాగాంధీ పాలన. 'నీకు బ్యాంకుల్లో అప్పులు ఎలా పుట్టాయి'? నీకు దున్నుకోవడానికి భూమి ఎలా వచ్చింది? నిలువనీడలేని నీకు ఇల్లు ఎలా వచ్చింది? అని బలహీన వర్గానికి చెందిన ఏ మధ్య వయస్కుడిని అడిగినా చెబుతాడు, "అదంతా ఇందిరమ్మ చలవే" అని. అందుకే మాకు ఇందిరమ్మ ఆదర్శం. ఆర్థిక అసమానతలు తగ్గాలంటే బలహీనుడు పెరగాలి. అందుకు ప్రభుత్వం ఊతమివ్వాలి. ఆ ఆసరా కోసం, ఆ ఒక్క మాట కోసం ఎదురు చూసే ఆ బలహీనుడు మన సాటి తెలుగు ప్రజలే. మనం ఒక్కళ్లం బాగున్నామా అని

గాక, మన సాటి వాడు కూడా బాగుపడాలని కోరుకోవడమే మన విధానం కావాలి. అలా అందరూ బాగుండాలి అంటే అన్ని పల్లెలూ అభివృద్ధి చెందాలి. అందుకోసమే రూపొందించాం 'ఇందిరమ్మ' కార్యక్రమం. ఇందిరమ్మ కార్యక్రమంలో భాగంగా గత రెండు సంవత్సరాల్లో మొత్తం 14 లక్షలకు పైగా ఇళ్లు నిర్మించాం. రాష్ట్ర 'సర్వతోముఖాభివృద్ధి' సాధన దిశగా 'ఇందిరమ్మ' జటిలమైన కార్యక్రమం. దుస్సాధ్యమే. కానీ అసాధ్యం కాదు. అందుకే ఇది సాధించి తీరాలన్నది మా పట్టుదల.

తెలుగుజాతి ఔన్నత్యం తెలుగు సంస్కృతిలో ఉంది. తేనెలొలికే తెలుగు భాషలో ఉంది. అందుకే, మన తెలుగుకి ప్రాచీన భాష హోదా సాధించడం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నాలు సాగిస్తున్నాం.

1956 నవంబర్ ఒకటిన ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఫతేమైదాన్‌లో ఆంధ్రప్రదేశ్ అవతరణను ప్రకటిస్తూ "హైదరాబాద్ తనకి గల మిశ్రమ సంస్కృతిని కాపాడుకోవాలి" అని పిలుపునిచ్చారు. మిశ్రమ సంస్కృతి అంటే హిందూ, ముస్లిం, క్రిస్టియన్, పార్శి, బౌద్ధ, జైన మతాల సమ్మిళితమైన సంస్కృతి పరిరక్షణ.

సహజకవి శంకరంబాడి సుందరాచారి మన రాష్ట్రగీతంలో వర్ణించిన గోదావరి, జలాల గలగలలు, తెలంగాణాలోని అన్ని మెట్ట ప్రాంతాల్లోనూ వినిపించాలి. కృష్ణమ్మ బిరబిరలు కరవు ప్రాంతాలన్నింటినీ సస్యశ్యామలం చేస్తూ సాగిపోవాలి. గోదావరి, కృష్ణలే కాదు, తుంగభద్ర నుంచి వంశధార వరకు ప్రతి నీటి వనరునీ వర్షాధారిత భూములు సస్యశ్యామలం చేయడానికి ఉపయోగించుకోవాలి.

ఎడిబి సమావేశాలకు హైదరాబాద్ వేదిక

ప్రపంచపటంలో ఆంధ్రప్రదేశ్ మరోసారి ఆకర్షణగా మారింది. 2006 జనవరిలో 'ప్రవాస్ భారత్ దివస్' విజయవంతం కావడం, మార్చిలో అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్ రాష్ట్ర పర్యటన ప్రపంచ దేశాలను ఆకర్షించగా, మేలో ఆసియా అభివృద్ధి బ్యాంకు వార్షిక సమావేశాలకు హైదరాబాద్ అతిథ్యమిచ్చింది.

మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి తీసుకుంటున్న చొరవ, ప్రపంచశ్రేణిగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు చేపడుతున్న కృషికి ఇది గుర్తింపుగా చెప్పుకోవచ్చు.

2006 మే 3 నుంచి 6 వరకు ఆసియా అభివృద్ధి బ్యాంకు వార్షిక సమావేశాలకు హైదరాబాద్ వేదికైంది. ప్రపంచదేశాల అగ్రనాయకులను ఈ సమావేశాలు విశేషంగా ఆకర్షించాయి. ఈ సమావేశాల నిర్వహణతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, హైదరాబాద్ నగరం పేరు ప్రపంచదేశాల్లో మారుమ్రోగిపోయాయి.

నాలుగు దశాబ్దాల కిందట ఏర్పాటైన ఆసియా అభివృద్ధి బ్యాంకు వార్షిక సర్వసభ్య సమావేశానికి భారత్ అతిథ్యమివ్వడం ఇది రెండోసారి. ఢిల్లీ తరువాత ఆ అరుదైన అవకాశం మన హైదరాబాద్ నగరానికే దక్కటం విశేషం.

ప్రపంచవ్యాప్తంగా 65 దేశాల నుంచి విచ్చేసిన సుమారు మూడువేల మంది ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తెలుసుకోవడానికి, హైదరాబాద్ నగరాభివృద్ధిని కళ్లారా చూడటానికి చక్కటి అవకాశం ఏర్పడింది. ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి గత రెండేళ్లుగా చేపట్టిన అభివృద్ధి, మౌలిక సదుపాయల కల్పన వంటి కార్యక్రమాలకు పెద్దఎత్తున ప్రశంసలు లభించాయి.

దేశంలోని మొదటి అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ 'హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్' ఉన్న కారణం వల్లే వార్షిక సమావేశాలకు హైదరాబాద్‌ను వేదికగా ఎంచుకుంది ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు.

ఐటీ రంగంలో హైదరాబాద్ ఎదుగుతున్న తీరును కూడా బ్యాంకు మెచ్చుకుంది. వార్షిక సమావేశాలకు

వేదికగా హైదరాబాద్‌ను ఎంచుకోవడం వెనుక ఇది కూడా ఒక కారణం. వార్షిక సమావేశాల్లో 'హై ఇన్ఫర్మేషన్' కూడా చర్చకు వచ్చిన అంశాల్లో ఒకటి.

భారత్‌కు అందించే ఆర్థిక సాయాన్ని పెంచే అంశాన్ని పరిశీలిస్తున్న సమయంలోనే ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు వార్షిక సమావేశాలకు వేదికగా హైదరాబాద్‌ను ఎంచుకోవడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. గడిచిన కొన్నాళ్లుగా 1.24 బిలియన్ డాలర్ల సాయాన్ని భారత్‌కు అందిస్తోంది ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు. 2008 నాటికి ఆ మొత్తాన్ని 2.65 బిలియన్ డాలర్లకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది ఆసియా అభివృద్ధి బ్యాంకు.

మేలో జరిగే సమావేశాలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు మార్చిలోనే హైదరాబాద్‌లో పర్యటించారు బ్యాంకు అధ్యక్షుడు హరుహికో కురోడా. ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం వెంటరాగా ఆయన హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌ను అమూలాగ్రం పరిశీలించారు. అక్కడున్న సదుపాయాలను 'అద్భుతమని' ఆయన ప్రశంసించారు.

ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు వార్షిక సమావేశాల్లో పాల్గొనే అరుదైన గౌరవం మన ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డికి లభించింది. సమావేశంలో భాగంగా నిర్వహించిన 'ఇండియా డే' సందర్భంగా నిర్వహించిన 'భారత్‌లో ఎదుగుదలకున్న అవకాశాలు' అనే చర్చ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో 'రీజినల్ ట్రైనింగ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ సెంటర్' ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి ఎడిబికి విజ్ఞప్తి చేయగా, ఎడిబినే సానుకూలంగా స్పందించడం విశేషం. "ఇది చాలా ఆసక్తికరమైన ప్రతిపాదన. ఇటువంటిది ఇదివరకు ఎన్నడూ మా ముందుకు రాలేదు. దీన్ని అమలు చేయడానికి మేము సుముఖంగా ఉన్నాం" అని ఎడిబి అధ్యక్షుడు హెచ్. కురోడా హామీ ఇచ్చారు.

సిఎం గురించి పిఎం

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, చేపడుతున్న కార్యక్రమాలకు ముగ్ధుడైన ప్రధాని మన్మోహన్ సింగ్ ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డిపై ప్రశంసల జల్లు కురిపించారు.

"పేదరిక నిర్మూలనకు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో సమతుల్యతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి కొత్త విధానాలు అనుసరిస్తున్నారు. ఆయన దార్శనికత అద్భుతం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అనుసరిస్తున్న విధానాలు ప్రశంసనీయం". మొదట్లో డాక్టర్ వై. యస్.

రాజశేఖరరెడ్డి గ్రామీణ ప్రాంత పక్షపాతిగా పేరొచ్చింది. కానీ, ఇప్పుడు ఆయన పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తుండటంతో పట్టణ ప్రాంతాలు, పేదల అనుకూలవాదిగా కూడా పేరొచ్చింది. భారతదేశం మొత్తం మీద సాగునీటి రంగం అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించి, ఆ లక్ష్యసాధనకు దూసుకుపోతున్న ఏకైక ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి. ఆయన ఢిల్లీకి ఎప్పుడూ వచ్చినా రాష్ట్ర సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతి పత్రం నాకందిస్తారు" అని ప్రధాని అన్నారు.

ఎడిబి సమావేశాలు జరిగిన తీరుపట్ల ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనేదే ఎడిబి సమావేశాల లక్ష్యమన్నారు. ఈ సమావేశం మన రాష్ట్రంలో నిర్వహించడం వల్ల వివిధ దేశాల ఆర్థిక మంత్రులను కల ఎసుకొని ఆయా దేశాల ఆర్థికాంశాల గురించి చర్చించే వీలు కలిగిందన్నారు. ఈ సమావేశాల వల్ల అంతర్జాతీయంగా మన రాష్ట్రానికి గుర్తింపు వచ్చిందని, రాష్ట్రంలో, హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధిని మెచ్చుకున్నారని, మన రాష్ట్రానికి ఆదర్శంగా తీసుకోవాలన్న ఆలోచన వివిధ దేశాల ప్రతినిధుల్లో వ్యక్తమైందని ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి తెలిపారు.

వై. యస్. ది బెస్ట్

ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామానికి ఆంధ్రప్రదేశ్ ఒక కేంద్రంగా, మౌలిక వసతుల అభివృద్ధిలో ఇతరులకు ఆదర్శప్రాయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి చేపడుతున్న చర్యలు, అనుసరిస్తున్న విధానాల్ని పలువురు వక్తలు తమ ప్రసంగాల్లో ప్రస్తావించడం విశేషం. "భారతదేశంలో మౌలిక సదుపాయాల కల్పనా ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అవకాశాలు" అన్న అంశంపై ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి చేసిన ప్రసంగం సభికుల్లో చెరగని ముద్ర వేసింది. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగం పంచుకోవాల్సిందిగా ఆసియా అభివృద్ధి బ్యాంకును ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి కోరారు. రాష్ట్రంలో 46 వేల కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమాన్ని సభలో పలువురు వక్తలు కొనియాడారు. ఎడిబి అధ్యక్షుడు హెచ్. కురోడా కూడా తన ప్రసంగంలో ప్రస్తావించకుండా ఉండలేకపోయారు. "ఇది పేదరిక నిర్మూలనకు, ఉపాధి కల్పనకు చేపట్టిన సాహసోపేత చర్య" అని ఆయన పేర్కొన్నారు.

సమావేశాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారం మరువలేనిదని ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు బోర్డు డైరెక్టర్, భారత ఆర్థిక మంత్రి చిదంబరం కొనియాడారు. హైదరాబాద్‌ను వేదికగా ఎంచుకోవడం భారత అభివృద్ధిని గుర్తించడమే కాదు, మరో సిలికాన్ వేలీగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు దక్కిన అరుదైన గౌరవమని ప్రశంసించారు. పలు అంతర్జాతీయ, ఐటీ, ఐటీ ఆధారిత కంపెనీలు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా పనిచేస్తున్నాయని చిదంబరం గుర్తు చేశారు. ఐటీ ఛాంపియన్‌గా భారత్‌కు ఆంధ్రప్రదేశ్ తగిన గుర్తింపు తెచ్చి పెట్టిందని అన్నారు.

దేశంలో మౌలిక సదుపాయల కల్పనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి అందరికన్న ముందున్నారు. ఆయన తీసుకున్న చొరవ, పట్టుదల, కృషి వల్లే ఏడీబీ సమావేశాలను హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించగలిగామని కేంద్ర ఆర్థికమంత్రి పి. చిదంబరం సమావేశాల్లో ముగింపులో ప్రకటించారు.

ప్రవాసి భారతీయ దివస్

నాలుగో ప్రవాసి భారత్ దివస్‌కు హైదరాబాద్ అతిథ్యమిచ్చింది. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో 2006 జనవరి 7 నుంచి మూడు రోజుల పాటు ఈ సమావేశాలు జరిగాయి.

డాక్టర్ వై. యస్.కు ప్రవాసుల ప్రశంసలు

గత మూడు సమావేశాలతో పోల్చితే ఈ సమావేశాలు భిన్నంగా ఉన్నాయని పలువురు ప్రశంసించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగంతో పాటు పరిశ్రమలు, మౌలిక సదుపాయల కల్పన, ఐటీ, టూరిజం రంగాల అభివృద్ధికి చేపట్టిన సంస్కరణలు, అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రవాస భారతీయులు ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డిని అభినందించారు. ఓ ఎన్ఆర్ఐ ముఖ్యమంత్రిని ప్రశంసలతో ముంచెత్తుతూ ఓ గేయం చదవడం అందరినీ ఆకర్షించింది. డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి నాయకత్వంతో రాష్ట్రం మరింత ప్రగతి సాధించగలదన్న ఆశాభావాన్ని ప్రవాస భారతీయులు వ్యక్తం చేశారు.

ప్రవాస భారతీయుల పెట్టుబడులు మాత్రమే తమకు ప్రధానం కాదని, వివిధ దేశాతో, విభిన్న రంగాల్లో వారి విజయగాథలు ఇక్కడి ప్రజలకు ప్రేరణ, స్ఫూర్తిని ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి ఆకాంక్షించారు. "మీరు పెట్టే పెట్టుబడుల కన్నా, మీరు సాధిస్తున్న విజయాలు ముఖ్యం" అని ఆయన అన్నారు. ప్రవాస భారతీయులను కేవలం డబ్బు పంపేవారిగానో, పెట్టుబడులు పెట్టేవారిగానో తాము చూడడం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగని ప్రవాసుల పెట్టుబడులేమీ తక్కువగా ఉండడం లేదని అన్నారు.

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, పెట్టుబడి పెట్టడానికి గల అవకాశాలను, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహం చూపుతున్న పలువురు ప్రవాస భారతీయుల, ఇక్కడ గల మౌలిక సదుపాయాల కల్పన, పరిశ్రమలు, టూరిజం, తదితర అంశాలపై లేవనెత్తిన సందేహాలను ముఖ్యమంత్రి నివృత్తి చేశారు.

మన దేశంలో ప్రాథమిక వైద్య సేవలు మరింత మెరుగుపరిచేందుకు అమెరికాలో స్థిరపడిన భారతీయ వైద్యుల సంఘం (AAPI) ముందుకు రావడం ఈ సమావేశంలో మరో విశేషం. ఈ మేరకు కేంద్ర ప్రవాస భారతీయుల వ్యవహారాల శాఖ మంత్రి ఆస్కార్ ఫెర్నాండెజ్, రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి రోశయ్య సమక్షంలో AAPI, ప్రవాస భారతీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ మధ్య అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ప్రవాసి భారతీయ దివస్ సందర్భంగా హైదరాబాద్‌లోని హైటెక్స్ ప్రాంగణం, నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాట్లు చేసిన జానపద, సాంస్కృతిక కార్యక్రమాలను చూసి ఎన్ఆర్ఐలు ముగ్ధులయ్యారు. ప్రవాసీ భారతీయ దివస్ సభ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రముఖ సంగీత విద్వాంసుడు నేదునూరి కృష్ణ మూర్తి బృందం నిర్వహించిన సంగీత కచేరీ సభకు నిండుతనం తెచ్చింది.

మాతృభూమిని వదలి విదేశాల్లో స్థిరపడిన ఎందరో ప్రవాస భారతీయులను హైటెక్స్ ప్రాంగణంలో ప్రదర్శించిన ప్రాచీన సాంస్కృతిక కార్యక్రమాలు, కళారీతులు ఎంతగానో ఆకర్షించాయి. జానపద నృత్యాలు, డప్పు పాటలు, బుట్టబొమ్మలు, గొల్లసుద్దులు, పగటి వేషాలు, చిందు నృత్యాలు తిలకించిన ప్రవాసీయులు తమ బాల్యస్మృతులు గుర్తు తెచ్చుకున్నారు. కళాకారులను ప్రశంసిస్తూ పలువురు ప్రవాసీయులు పెద్ద మొత్తంలో నగదు, డాలర్లను సైతం బహుమతులుగా అందజేశారు.

ప్రవాసాంధ్రులకు ప్రత్యేక విభాగం

ప్రవాసాంధులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమానికి కృషి చేసేందుకు తన అధ్యక్షతన ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి ప్రకటించారు. అలాగే మన రాష్ట్రానికి వచ్చి వెళ్లే ఎన్ఆర్ఐలకు అవసరమైన వివిధ సేవలందించేందుకు సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఎన్ఆర్ఐలు తాము కష్టించి సంపాదించిన మొత్తాలను పొదుపు చేయడం, పెట్టుబడి పెట్టే విషయంలో అవసరమైన సలహాలు అందించడం, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, వలస చట్టాలు, ఇతర విషయాలపై అవగాహన కల్పించడం, గల్ఫ్ వెళ్లేవారికి అవసరమైన అవగాహన తరగతులు నిర్వహించడం, వంటి కార్యకలాపాలను ఈ ప్రత్యేక విభాగం నిర్వహిస్తుంది. విదేశాల్లో పని చేస్తున్న భారతీయ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమార్థం అన్ని వివరాలతో త్వరలో 'స్మార్ట్ కార్డ్' కూడా జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

గల్ఫ్‌లో ప్రవాస భారతీయులు, ముఖ్యంగా సౌదీ అరేబియా, ఇతర గల్ఫ్ దేశాల్లోని వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి ఓ అధ్యయన బృందాన్ని నియమించారు. ఈ బృందం ఆయా దేశల్లో పర్యటించి ప్రవాస భారతీయుల సమస్యలపై అక్కడ కృషి చేస్తున్న అధికారులు భారతీయులతో చర్చించింది.

ప్రవాస భారతీయుల్లో భరోసా

ప్రభుత్వ హామీలన్నీ హామీలుగానే మిగిలిపోకుండా కార్యరూపం దాల్చడం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రవాసీ భారతీయ దివస్ సమావేశాల ప్రత్యేకత. నవభారత నిర్మాణం కోసం కలిసి పనిచేద్దాం రండి, ఒక్కరి కోసం అందరం, అందరి కోసం ఒక్కరు అన్న విధంగా శ్రమిద్దాం రండి అంటూ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇచ్చిన పిలుపు ప్రవాస భారతీయుల్లో ఉత్తేజం నింపింది.

హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన ప్రవాసి భారతీయ దివస్ సమావేశాల్లో 51 దేశాల నుంచి 1360 మంది ప్రవాసి భారతీయులు ప్రతినిధులు హాజరయ్యారు. వీరిలో మలేషియా, మారిషస్ నుంచి ఎక్కువ మంది హాజరయ్యారు. మలేషియా నుంచి వచ్చిన ప్రతినిధులలో అక్కడి మంత్రులు, ఎంపిలు కూడా ఉన్నారు.

వై.యస్. చెప్పిన అభివృద్ధి మంత్రం

మౌలిక సదుపాయాల కల్పనలో 'నిలకడ గల ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్‌షిప్' అన్న అంశంపై ఆగష్టు 3-4 తేదీల్లో సిఐఐ (కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ&) సుమిన్‌ఫ్రా 2006 పేరిట సదస్సు నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి ఈ సదస్సులో పాల్గొన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి చేపట్టిన చర్యలను ఆయన వివరించారు. ఆ ప్రసంగ పాఠం ఇది. . .

చెన్నైలో జరుగుతున్న సుమిన్‌ఫ్రా 2006 సదస్సులో మీ అందరితో కలిసి పాల్గొనడం నాకెంతో సంతోషం కలిగిస్తోంది. దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సుహృద్భావంతో ఒకే వేదికపై కల ఎసుకుని ఈ పారిశ్రామిక వేత్తల పోటీతత్వాన్ని ముందుకు తెస్తున్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు, ఉపాధి కల్పనా అవకాశాలను పెంపొందించేందుకు మన ప్రాంత బలాబలాలను, ప్రజ్ఞా పాటవాలను మేళవించి ఫలితాలను సాధించాలని నేను విశ్వసిస్తుంటాను. పేదరికం, పౌష్టికాహార లేమి, నిరక్షరాస్యత, వ్యవసాయోత్పత్తుల పరిమాణాలలో క్షీణత, అర్థాంతరంగా బడి మానేయడం, సామాజిక అసమానతల వంటి స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు ఈ ప్రాంతంలో ఉన్న అపార అవకాశాలను, వనరులను మనం ఉపయోగించుకోవాలి. 'ఎకనామిక్ కారిడార్స్'ను అత్యధికంగా ఏర్పాటు చేయాలని, వాటి ద్వారా ఆర్థికాభివృద్ధికి పెద్ద ఊపు వస్తుందని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను. ఈ కారిడార్‌లు ఈ ప్రాంతంలోని అన్ని రకాల సరుకుల ఉత్పత్తులకు స్వేచ్ఛా విపణికి బాటలు వేయగలుగుతాయి. ఇందుకోసమే ఈ సమావేశం ఏర్పాటు చేసిన సిఐఐని అభినందిస్తున్నాను.

2005లో మనం కలుసుకున్నప్పుడు మా ప్రభుత్వం ప్రారంభసూచకంగా తీసుకున్న చర్యలను, చేపట్టిన కార్యక్రమాలను తెలిపాను. వీటిలో మా ప్రభుత్వం వేగంగా సాధించిన విజయాలను తెలియజేయడం నాకెంతో సంతోషంగా ఉంది. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం ముందుగా నిర్ణయించినట్టుగానే సకాలంలో పూర్తవుతోంది. దీనితో పాటు 'హైదరాబాద్ గ్రోత్ కారిడార్ ప్రాజెక్ట్' కూడా చాలా వేగంగా దూసుకెళ్తోంది. ఎనిమిది లేన్ల హైస్పీడ్ కారిడార్‌లో 22 కిలోమీటర్ల రోడ్డు ప్రాజెక్ట్ కోసం మేము దాదాపు అయిదు వందల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. ఇది పూర్తయిన తర్వాత దేశమే

గర్వించదగ్గ విశిష్టమైన రోడ్డు మార్గం ఏర్పడుతుంది.

ఔటర్‌రింగ్ రోడ్ విషయానికి వస్తే. . అందులో ఎన్నో వినూత్న అంశాలున్నాయి. ఇతర రోడ్డు ప్రాజెక్టులలో లేని అనేక ప్రత్యేకతలతో ఇది ఎంతో విశిష్టంగా రూపొందుతోంది. ఔటర్ రింగ్ రోడ్ వెంట సకల సౌకర్యాలు సమృద్ధిగా ఉండే టౌన్‌షిప్‌లను నిర్మించాలని మా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. అందరూ ముఖ్యంగా యువ ప్రొఫెషనల్స్‌కు పూర్తిగా సంతృప్తి కలిగే విధంగా వీటిని నిర్మిస్తున్నాం. ఈ టౌన్‌షిప్‌లు సమగ్ర అభివృద్ధికి కేంద్రాలుగా ఉంటాయి.

హైదరాబాద్‌లో వేగవంత రవాణా వ్యవస్థ వాస్తవరూపం దాల్చనుందని ప్రస్తావించడం అవసరమని నేను భావిస్తున్నాను. ఇంటర్నేషనల్ కాంపిటీటివ్ బిడ్డింగ్ ప్రాసెస్ సజావుగా పూర్తవుతుందని, త్వరలోనే డెవలపర్స్ వస్తారని మేము గట్టిగా నమ్ముతున్నాం. అన్ని రకాల ప్రమాణాలకు తగ్గట్టుగా మరో అయిదు విమానాశ్రయాలు అభివృద్ధి చేసుకునేందుకు అన్ని రకాల అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పడానికి నేనేంతో సంతోషిస్తున్నాను. విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, తిరుపతిల్లో ప్రస్తుతమున్న విమానాశ్రయాలు ఈ పరిశీలనలో ఉన్నాయి. మా రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతానికి విమానయాన సౌకర్యాన్ని కల్పించేందుకు కడపలో ఎయిర్‌స్ట్రిప్‌ను అభివృద్ధి చేయనున్నాం. ఎంతో ఉపయుక్తంగా ఉండే ఈ అవకాశాన్ని పరిశీలించవలసిందిగా పెట్టుబడిదారులను కోరుతున్నాం.

'కృష్ణా-గోదావరి గ్యాస్ నెట్‌వర్క్ లిమిటెడ్' ఏర్పాటులో మా రాష్ట్ర సంస్థ అయిన 'ఇన్‌కాప్', గుజరాత్ రాష్ట్ర పెట్రోలియం కార్పొరేషన్ చేతులు కలపడం సంతోషం కలిగించే విషయం. ఇందులో ఐడిఎఫ్‌సి ప్రైవేట్ ఈక్విటీ కీలకమైంది. ఇది మూడో భాగస్వామి. ఆంధ్రప్రదేశ్‌లో సహజవాయువు నిక్షేపాలు అపారంగా ఉన్నాయని మరోసారి గుర్తు చేయదల్చుకున్నా. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో పైప్‌లైన్ గ్యాస్ నెట్‌వర్క్ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలు మరో వాగ్దానం నెరవేర్చడానికి నిదర్శం. ఆర్థిక పర్యావరణ ప్రయోజనాలను పొందడంలోనూ ముఖ్య పాత్ర పోషిస్తాం.

రాష్ట్ర జిడిపిలోనూ మేము స్పష్టమైన ప్రగతిని సాధిస్తున్నాము. 2005-06లో అభివృద్ధి రేటు సూచి ఎనిమిది శాతం పైన ఉంది. మౌలిక సదుపాయాల కల్పన కారణంగా రాష్ట్రంలో అభివృద్ధిని సాధిస్తున్నాం. ఇంధన రంగంలో సంస్కరణలపై పెట్టిన దృష్టి వల్ల ఫలితాలు ఇప్పుడిప్పుడే వస్తున్నాయి. 'క్రిసిల్' రేటింగ్‌ను కూడా సాధించాము. కీలకమైన ఈ రంగంలోని ఇతర లక్ష్యాలను సాధించే విషయంలో మా పని తీరును మెరుగుపరుచుకునేందుకు కృషి చేస్తున్నాం. ఇంధన భద్రతపైనే మా ప్రభుత్వం ప్రాథమికంగా దృష్టి సారించింది.

మేము చేపట్టిన 'జలయజ్ఞం' నీటి పారుదల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది. గత రెండేళ్లలో 9,900 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. అదే కాలంలో అదనంగా 5,15,028 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించాం. త్వరలో మరో 7,50,000 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలో నీటిపారుదల సౌకర్యం పెంపొందించడం వల్ల 'పల్లెలో అశాంతి' అనేది గత కాలం నాటి మాటగా మిగిలిపోతుందని మేము విశ్వసిస్తున్నాం.

గత ఏడాది కాలంగా మేము అదనంగా అనేక ముఖ్యమైన ప్రత్యేక ఆర్థికమండళ్లను ఏర్పాటు చేశాం. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్, చిప్‌మేకింగ్ వాఫర్ టెక్నాలజీ, జౌళీ, చర్మ ఉత్పత్తులు, రత్నాలు-అభరణాల రంగాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్థిక మండలలు సమకాలీనమై జనాదరణ పొందుతున్నాయి. ఈ చర్యల వల్ల చెప్పుకోదగిన స్థాయిలో ఉపాధి అవకాశాలు కలగడమే కాకుండా మన దేశ వాణిజ్య నిల్వలు పెరిగిపోతాయని నేను భావిస్తున్నాను.

ఓడ రేవులను అభివృద్ధి చేయడంపైనా మా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది మచిలీపట్నం, నిజాంపట్నంలోని చిన్న తరహా ఓడరేవుల అభివృద్ధికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడులను వేగంగా పెడుతున్నాం. గంగవరం, కృష్ణపట్నం ఓడరేవుల్లో పనులు సంతృప్తికరంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలో మారైటైమ్ బోర్డు (సాగర ఆధారిత అభివృద్ధి సంస్థ) అవసరాన్ని మా ప్రభుత్వం గుర్తించింది. త్వరలోనే మేము ఈ బోర్డును ఏర్పాటు చేయనున్నాము. ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడుల ఫలితంగా వచ్చే రెండేళ్లలో 1000 లక్షల టన్నుల సరకుల రవాణా జరుగుతుందని భావిస్తున్నాం.

రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్, విశాఖపట్నం పోర్టు ట్రస్ట్, ఎన్టీపీసీ, హెచ్‌పిసిఎల్ వంటి కొన్ని ప్రభుత్వ రంగ సంస్థల సామర్థ్యం బాగా మెరుగుపడటం సంతోషం కలిగించే విషయం. వీటిలో కొన్నింటిని విస్తరింపజేసేందుకు కేంద్రం అనుమతిచ్చింది. ఇందువల్ల వాటిపై ఆధారపడిన చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చినట్టయింది. పెట్రోలియం, కెమికల్స్, పెట్రో-కెమికల్స్ (పిసిపి) రంగం కూడా ఉపాధి కల్పనకు, భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఉపయుక్తమైనది. దేశంలో పిసిపి అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉన్న మూడు ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించింది. కేంద్రం గుర్తించిన ఈ మూడు ప్రాంతాల్లో విశాఖపట్నం కూడా ఒకటి కావడం నాకు సంతోషం కలిగిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు విశాఖపట్నం ఎంతో అనువైనది.

మౌలిక సదుపాయాల కల్పనలో పెట్టుబడులు పెట్టడం ద్వారా అధిక రాష్ట్ర స్థూల ఉత్పత్తిని సాధించవచ్చునని ఎలా ఆశిస్తున్నామో కొంత వివరణాత్మకంగానే నేను చెప్పాను. రాబోయే కాలంలో

అభివృద్ధి లక్ష్యాలు కూడా అంతే ముఖ్యమన్న విషయాన్ని నేను విస్మరించడం లేదు. ఒక భారతీయుడిగా రాష్ట్రంలోని ప్రతి పౌరుడు ఉన్నత ప్రమాణాలతో కూడిన జీవితం కావాలని కోరుకుంటాడు. ప్రతి ఒక్కరికి సంతోషకరమైన వాతావరణం, ఆరోగ్యవంతమైన జీవనం కలిగే విధంగా గ్రామీణ మౌలిక సదుపాయాల్లో తీవ్ర మార్పులు తెచ్చేందుకు మేము ప్రయత్నిస్తున్నాము. ఇందుకోసమే 'ఇందిరమ్మ' పథకాన్ని ప్రవేశపెట్టాం. దీనితో గ్రామీణ వాతావరణమే మారిపోనుంది. అది జీవన పరిష్కారాలను చూపిస్తుంది. వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఈ రూపాంతరీకరణను సాధించేందుకు మా ప్రభుత్వం సన్నద్ధమైంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులను సమూలంగా మార్చి, సంతృప్తికరంగా మార్పులు తేవాల నే ఉద్దేశంతో రూపొందించిన ఈ వ్యూహంపై సిఐఐ చర్చించాలని నేను కోరుతున్నాను.

అన్ని రంగాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాల అభివృద్ధే మేము సాధించాలనుకుంటున్న లక్ష్యం. అయితే ఇది సుదీర్ఘ ప్రక్రియ. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో సాధించాల్సింది. పడక్బందీగా మౌలిక సదుపాయాల కల్పనా సంస్థను నిర్మించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవంతంగా ముందుకు పోగలదని నా విశ్వాసం.

ఈ సమ్మేళనాన్ని శక్తివంతం చేయడానికి అవసరమైన నాయకత్వం కల్పించేలా మౌలిక సదుపాయాల కల్పన పెట్టుబడి శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. ఉపాధి అవకాశాలు పెంచలేని ఆర్థిక అభివృద్ధి అమోదయోగ్యం కాదని, మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టే పెట్టుబడుల వల్ల వివిధ స్థాయిల్లో ఉపాధి అవకాశాలు అనేక రెట్లు పెరుగుతాయని నా నమ్మకం. ఆ రకంగా వచ్చిన అభివృద్ధి స్థిరమైనది. సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం కలిగించేది.

స్వేచ్ఛా వాణిజ్యం, స్వేచ్ఛా మార్కెట్ రోజుల్లోనూ మా రాష్ట్రానికి చెందిన సంస్థలు విజయవంతంగా మనగలుగుతుండడం మా అదృష్టం. ఇక్కడ జరుగుతున్న చర్చలు మరింత ఎక్కువ మంది సేవాతత్పరులకు సానుకూలంగా మునుముందుకు పోవడానికి దోహదపడతాయని నేను ఆశిస్తున్నాను.

కలెక్టర్లకు మార్గదర్శకం

2004 లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కలెక్టర్లతో డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి తొలి సమావేశం

ఒక సందేశం, ఒక ఆదేశం, ఒక వినతి, ఒక సూచన. . . ఇలా అన్నింటి కలబోతగా సాగింది వైయస్ ప్రసంగం. రాష్ట్రాధినేతగా తొలిసారి అన్ని జిల్లాల సారథులతో ఆయన జరిపిన సమావేశం స్పష్టమైన సంకేతాలను ఇచ్చింది. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఏ విధంగా చూడాలనుకుంటున్నదీ విస్పష్టంగా వివరించారు వై.యస్. ఆయనలోని దార్శనికతకు అద్దం పట్టిన ఆ ప్రసంగం -కలెక్టర్లకు దిశానిర్దేశం చేసింది. నూతన ప్రభుత్వ ప్రాధాన్యాలను, విధానాలను వివరించిన వై.యస్, సామన్య ప్రజలకు మేలు చేసే విధంగా మన ఆలోచనలు సాగాలని పిలుపునిచ్చారు.

చితికిపోయి, భయానకంగా ఉన్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బతికించి నిలబెట్టాలని, అందుకు ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ జిల్లాల కలెక్టర్లకు పిలుపునిచ్చారు. గత కొన్నేళ్ల నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని, గ్రామాల్లో పరిస్థితి భయంకరంగా ఉందని, దీన్ని చక్కదిద్దాలని ఆయన సూచించారు. గాడి తప్పిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలపైకి చేర్చినప్పుడే రాష్ట్రం పురోగమిస్తుందని, గడిచిన దశాబ్దంలో వ్యవసాయాభివృద్ధి రేటు 4.2 నుంచి 2 శాతానికి పడిపోయిందని ఆయన చెప్పారు.

రైతే రాజు కావాలి

గ్రామాల్లో రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, పెట్టిన పెట్టుబడి తిరిగిరావటం లేదని, దాంతో కుటుంబాలకు కుటుంబాలే చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై దృష్టి పెట్టి, వారిని ఆదుకోవాలని సూచించారు.

పామోలిన్ రాకతో వేరుశనగ దెబ్బతిందని, విదేశీ ఉత్పత్తుల రాక రైతులను నష్టపరిచిందని ముఖ్యమంత్రి అన్నారు. రైతులకు మేలు రకం విత్తనాలను పంపిణీ చేసేలా కలెక్టర్ల జాగ్రత్త తీసుకోవాలని,

విత్తనాల సేకరణ దశలోనే అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకుని వ్యవసాయ రంగాన్ని తిరిగి పురోగమింప చేసేందుకు స్వల్ప కాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలని అంటూ, ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన వర్షాభావ అభివృద్ధి శాఖ గురించి, బయోడిజిల్ గురించి ఆయన వివరించారు.

గత దశబ్ద కాలంలో జిల్లాలో వ్యవసాయ విస్తరణ కార్యకలపాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న, వేరుశనగ ఉత్పాదకత పెరగలేదని, కాని ఇదే కాలంలో పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో ఈ పంటల ఉత్పాదకత బాగా పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ విస్తరణపై శ్రద్ధ పెట్టండి

వ్యవసాయ విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వాలని, వ్యవసాయ విస్తరణ కార్యకలపాలపై శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి కలెక్టర్లకు సూచించారు. పంటల మార్పిడి చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని, వ్యవసాయ విస్తరణలో అందుబాటులో ఉన్న వనరులతోనే గరిష్ట స్థాయిలో ఫలితాలు రాబట్టగలరని తాను ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

జలయజ్ఞమే ప్రథమ ప్రాధాన్యం

నీటిపారుదల ప్రాజెక్టులు భారీ ఎత్తున నిర్మించడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని వివరించారు ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి. భూమిపై కురిసిన ప్రతి వర్షం చినుకును కాపాడుకునేలా భారీ ఎత్తున ప్రాజెక్టులు నిర్మించ తల పెట్టినట్టు వివరించారు డాక్టర్ వై.యస్. ఈ ప్రాజెక్టులకు అవసరమయ్యే భూసేకరణ మూడు నెలల్లో కచ్చితంగా పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేసి తీరాలని ఆయన ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ మూడు నెలల లోపు పూర్తి చేసి తీరాలని, సిబ్బంది కొరత వంటి కారణాలను చూపి పనుల ను ఆలస్యం చేయవద్దని ఆదేశించారు.

రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా సాగునీటి ప్రాజెక్టులను నిరి ్మంచడానికి, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తేల్చిచెప్పారు. సేద్యపు నీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన నిర్ణీత కాలంలో పూర్తి చేయడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్టు చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, ఆ చట్టాన్ని అర్థవంతంగా, ఆచరణాత్మకంగా మలచాలని ముఖ్యమంత్రి కలెక్టర్లను, అధికారుల ను ఆదేశించారు.

ఆత్మహత్యలపై అప్రమత్తం కావాలి

నిరాశా, నిస్పృహల్లో మునిగిపోయిన రైతులకు, లేదా ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు అవసరమైన సహాయం చేయాలని ఆయన కలెక్టర్లకు సలహా ఇచ్చారు. ఆత్మహత్య జరిగితే వీలైనంత త్వరగా ఎమ్మార్వో ఆ గ్రామాన్ని సందర్శించాలని, ఆత్మహత్యలకు గల కారణాలకు క్షుణ్ణంగా విచారించి, 24 గంటల్లోగా కలెక్టర్ ద్వారా హైదరాబాద్‌కు నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకుండా జరగాలని స్పష్టం చేశారు.

గ్రామాల్లో సహజ మరణాలను కూడా ఆత్మహత్యలుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అటువంటి అంశాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఎక్కడైనా రైతుల ఆత్మహత్య గురించి కిందిస్థాయి అధికారులు సరైన విచారణ జరపలేదనే ఫిర్యాదులు, అభ్యర్థనలు వస్తే కలెక్టర్లు నేరుగా జోక్యం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.

1998 జూన్ చివరి వరకు ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం చెల్లించిందని, అప్పటినుంచి ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను ఎవరూ పట్టించుకోలేదని, ప్రభుత్వం ప్రస్తుతం ప్రకటించిన సహాయ ప్యాకేజీని ఆ కుటుంబాలకు కూడా వర్తింపచేయనున్న దృష్ట్యా, 1998, జూలై 1 నుంచి 2004 మే 13 వరకు జరిగిన రైతుల ఆత్మహత్యల వివరాలను పరిశీలించి నివేదికలు పంపాలని, వాటి ఆధారంగా సహాయ ప్యాకేజీని వర్తింపచేస్తామని డాక్టర్ రాజశేఖరరెడ్డి కలెక్టర్లకు వివరించారు.

ఆత్మహత్యల రికార్డులను వెలికితీసి, అందుకు గల కారణాలు వ్యవసాయ సంబంధమైనవా లేక వేరే కారణాలా అనే విషయాలను విశ్లేషించాలని, రైతులెంత మంది, రైతులు కాని వారెంత మంది అన్నది కచ్చితంగా పరిశీలించి సమాచారాన్ని పంపించాలని కోరారు. రైతుల్లో కూడా నిజమైన ఆర్థిక ఇబ్బందులు, అప్పులు కారణంగా ఎంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారో, ఏవైనా వ్యాధులు ఇతర కారణాల వల్ల ఎంతమంది ప్రాణాలు తీసుకున్నారో నిర్దిష్టమైన సమాచారాన్ని సేకరించి పంపించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇకపై రాష్ట్రంలో ఏ మారుమూల ఆత్మహత్య జరిగినా జిల్లా అధికారులు తక్షణమే స్పందించే విధంగా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని ఆయన చెప్పారు.

ప్రజలకే పనికి ఆహార పథకం

జిల్లాల్లో వాతావరణ పరిస్థితులను, పనికి ఆహార పథకం కార్యక్రమాలను కూడా ముఖ్యమంత్రి సమీక్షించారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై జరిగిన చర్చలో పనికి ఆహర పథకం కింద ఇళ్ల నిర్మాణం, వాటర్ షెడ్‌లు వంటి పనులు చేపట్టాలని సూచించారు. ఈ పథకాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన ఆదేశించారు. పనికి ఆహార పథకం కింద గ్రామాల్లో చిన్న చిన్న పనులు

చేపట్టే బదులు, కొన్ని గ్రామాల సముదాయానికి ఉపయోగపడే పెద్ద పెద్ద పనులు చేపట్టాలని, దీని వల్ల చాలావరకు దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. పనికి ఆహార పథకం కింద చేపట్టే పనులకు ఎట్టి పరిస్థితుల్లోనూ యంత్రాలను ఉపయోగించరాదని ఆదేశాలు జారీ చేశారు. పనికి ఆహార పథకం ప్రయోజనాలు చేరాల్సింది కొద్దిమంది స్వార్థపర శక్తులకు కాదు, అవసరంలో ఉన్న ప్రజలకు అని డాక్టర్ రాజశేఖరరెడ్డి స్పష్టం చేశారు.

డ్వాక్రాకు చేయూత

డ్వాక్రా బృందాల్లో ఇది వరకటి రుణాలు సక్రమంగా చెల్లించిన పక్షంలో, తాజా రుణాల వడ్డీలో ఆరుశాతం తగ్గింపును ప్రభుత్వం ఇస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. వికలాంగులు, వితంతువులు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి వాగ్దానం చేసిన విధంగా ఇళ్లు మంజూరు చేయాలని సూచించారు.

డిస్టింక్షన్‌కి దిశా నిర్దేశం

2009 లో రెండోసారి ముఖ్యమంత్రిగా ఎన్నికైన తర్వాత కలెక్టర్లతో జరిగిన సమావేశంలో వైయస్ రాజశేఖరరెడ్డి చేసిన ప్రసంగ సారాంశం.

పని చేసే ప్రభుత్వానికే మళ్లీ పట్టం, రెండో సారి అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరు అనుకునే విషయం. డాక్టర్ రాజశేఖరరెడ్డి గారిది మాత్రం సమీక్షంచుకునే మనస్తత్వం. ప్రజలకు సేవ చేయడంలో కేవలం ఫస్ట్ క్లాస్ మాత్రమే సాధించాం. డిస్టింక్షన్ తెచ్చుకోవాల్సి ఉందని ఆయన కలెక్టర్లకు సూటిగా సందేశాన్నిచ్చారు. బాగా చేశాం. . ఇంకా చేయాల్సింది ఎంతో ఉంది. . ఇంకా చేద్దామని జిల్లా సారథులను ప్రోత్సహించారు. కలెక్టర్ల సమావేశంలో ఆయన చేసిన ప్రసంగ పాఠమిది.

ఐదేళ్ల క్రితం అధికారంలోకి వచ్చినప్పుడు ఆ రోజున నేను ప్రజల్లో చూసిన ఇబ్బందులు, స్వయంగా పాదయాత్ర ద్వారా తెలుసుకున్న ప్రజాసమస్యల నుంచి ఈ రాష్ట్రాన్ని బయటపడవేయడం అంత సులభం

కాదేమోనని చాలా భయపడ్డాం. కానీ ఐదేళ్ల తరువాత వెనక్కి తిరిగి చూస్తే, అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం. నిజంగా మనం చరిత్ర సృష్టించాం. అభివృద్ధిలోగానీ, సంక్షేమంలోగానీ ఇంత మంచి కార్యక్రమాలు చేసిన ప్రభుత్వ యంత్రాంగాన్ని, మరీ ముఖ్యంగా జిల్లా కలెక్టర్లను హృదయపూర్వకంగా అభినందిస్తున్నా. . .

1995-2004 కాలంలో ప్రభుత్వం సాధించిన రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుదల రేటు 5.5 శాతంగా ఉండేది. అప్పట్లో జాతీయ సగటు 5.7 శాతంగా ఉండేది. అంటే జాతీయ సగటు కంటే 0.2 శాతం తక్కువ. ఇవ్వాళ భారతదేశానికి సంబంధించిన స్థూల జాతీయ ఉత్పత్తి 5.9 శాతానికి పెరిగింది. అంతకంటే సంతోషకరమైన విషయం ఏమిటంటే ఈ నాలుగేళ్లలో మన రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుదల రేటు జాతీయ సగటు కంటే కూడా 0.6 శాతం పెరిగింది. ఐదవ సంవత్సరం లెక్కలు కూడా రావాల్సి ఉంది.

అన్నింటికంటే ప్రధానంగా ఈ నాలుగేళ్లలో మన రాష్ట్ర సంపద పెరిగింది. ఆదాయాలు పెరిగాయి. కానీ, ఒకటి ప్రత్యేకంగా మనం చేసిన కార్యక్రమం ఏమిటంటే పెరిగిన ఆదాయాన్ని సమాజంలో అట్టడుగున ఉన్న వారికి ప్రయోజనం చేకూరే విధంగా అందించగలిగాం.

2004 ముందుకి, ఇప్పటికి గల తేడాను గ్రహించండి. పేదవాళ్లకు ఎక్కడ ఏ విధమైన అవసరమొచ్చినా ఆ అవసరాలను తీర్చాలనే తాపత్రయం ప్రభుత్వానికి తప్పకుండా ఉండాలని చెప్పే భావన మనకుంది. దాని గురించి ఎంత కష్టమైనా ధైర్యంగా ఆ కష్టాన్ని ప్రజల నుంచి తొలగించాలి అనే భావన చాలా గట్టిగా ఉంది.

Concern,Compassion, Courage, Commitment, Credibility -(సంబంధం, సంవేదన, సాహసం, నిబద్ధత, నమ్మకం) - ఈ ఐదు అంశాలు కూడా చాలా ప్రధానంగా తీసుకొని ప్రభుత్వ చిత్తశుద్ధిని ఏ ఒక్కరూ శంకించే అవకాశం లేకుండా మనం పని చేయగలిగాం. కాబట్టి మన రాష్ట్రంపై భగవంతుని దయ కూడా బాగా వుంది. ఈ ఐదు సంవత్సరాలు కూడా మంచి వర్షాలు పడ్డాయి. ఏ విధంగానూ రైతాంగం ఇబ్బంది పడలేదు. దాంతో మనం చేసిన కార్యక్రమాలు కూడా అంతా బాగా ముందుకొచ్చాయి.

రైతులు వ్యవసాయం దండగ కాదు, వ్యవసాయం పండగలా ఉందంటున్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి గిట్టుబాటు ధరలు, కనీస మద్దతు ధరలు బాగా పెంచగలిగాం. అంతకుముందు తొమ్మిదేళ్లలో వరికి మద్దతు ధర క్వింటాలుకు 80 రూపాయలు పెరిగితే, గత నాలుగేళ్లలో మద్దతు ధర 580 నుంచి 930 రూపాయలకు పెరిగింది. అంటే 350 రూపాయలు పెరిగింది.

80 లక్షల ఇళ్లు కట్టడమేంటీ. . .! 70 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వటమేంటీ. .! కోటి 20 లక్షల మందికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వటమేంటీ. . .! ఆ తెల్ల రేషన్ కార్డుల పైన బియ్యం కిలో రెండు

రూపాయలకు, కందిపప్పు 30 రూపాయలకు, వంట నూనె 35 రూపాయలకు ప్రతి నెలా కరెక్ట్‌గా పంపిణీ కావడమేమిటీ. . .! ఒకేసారి దాదాపు 7 కోట్ల మందికి సంబంధించిన ఆరోగ్యశ్రీ కార్యక్రమమేమిటీ. . .! అసలు ఇవన్నీ ప్రపంచ రికార్డులు కావొచ్చు. . .! ఇందుకు రాష్ట్రస్థాయిలో అధికారులను, మిమ్మల్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నా. .

అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూడా ఏ విధమైన ఫిర్యాదుల రాకుండా చేయగల ్గుతున్నాం. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని సామాన్య ప్రజలకు ఉపయోగపడేట్టు వాడుకోగలిగాం. ఎక్కడ ఏ విధమైన అవకాశం వచ్చినా పేదవాడి దగ్గరకు ఏదో విధంగా డబ్బు చేరాలి. ఒక్క ఉపాధి హామీ కార్యక్రమంతో సంవత్సరానికి 3 వేల కోట్ల రూపాయల వాళ్లకి చేరుతోంది.

ఐదేళ్ల క్రితం ఉన్న పరిస్థితికి ఈ రోజున్న పరిస్థితికి తేడా చూడండి. నక్సల్స్ ప్రభావిత జిల్లాల్లో ముఖ్యంగా తెలంగాణా జిల్లాల్లో దాదాపు ప్రజా ప్రతినిధులు అందరూ జిల్లాలకు, తాలుకాలకు వెళ్లడం మానేశారు. మండల ప్రజా ప్రతినిధిని కూడా 'మీరు ఇక్కడ ఉండవద్దు. ఉంటే హెడ్‌క్వార్టర్స్‌లోనో, లేకపోతే హైదరాబాద్‌లోనో ఉండండి. మీరు ఊర్లకు పోతే ఏదైనా సమస్యలు వస్తాయి. మీరు ఎప్పుడైనా వెళ్తే మాకు చెప్పండి. మా జీపు ఇచ్చి పంపిస్తాం' అని స్థానిక పోలీసులు, లేదా ఎస్పీ చెప్పేవారు. నక్సలైట్ సమస్య వల్ల ప్రజలు కూడా ఎంతో ఇబ్బంది పడేవారు.

ప్రతీచోటా ఈ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించగలిగాం. వారికి అవసరమైన బ్యాంకు రుణాలు ఇప్పించాం. అర్హత గల అభ్యర్థులను గుర్తించి డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డులు, తదితర శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగావకాశాలు కల్పించాం. ఇదంతా ఎంత చక్కగా జరిగిపోయిందంటే, ఇవ్వాళ నక్సల్స్ ఎవరైనా వచ్చి వాళ్ల దళాలలో చేర్చుకోవడానికి మనుషులు ఎవరైనా కావాలి. అంటే చేరే మనుషులు లేరు. ప్రతీచోటా ఉపాధి కల్పనకు బాగా కృషి చేశాం. గత 3 సంవత్సరాలలలోనే 7 లక్షల మందికి ప్రయివేటు ఉద్యోగాలు ఇప్పించగలిగాం. ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా జాబ్‌మేళాలు ఏర్పాటు చేశాం. ఇది మన విజయ రహస్యం. మనం ఎన్ని మాట్లాడుకున్నా, ఏమి చేసినా కూడా ప్రజలకు సంబంధించి మనం చేసే పనుల వల్ల మేలు జరుగుతున్నాయా లేదా అన్నది ఒకే కొలబద్ద మనకు కావాలి.

జలయజ్ఞం ప్రారంభంలో 26 ప్రాజెక్టులు మొదలు పెట్టాం. చివరిగా వీటి సంఖ్య 80కి పెరిగింది. ముందుగా మొదలు పెట్టినప్పుడు 26 ఇరిగేషన్ ప్రాజెక్టులు 46 వేల కోట్ల రూపాయలు అనుకున్నాం. ఇవ్వాళ 80 సాగునీటి ప్రాజెక్టులకు లక్షా 50 వేల కోట్ల రూపాయలు అంచనా వేస్తున్నాం. తాజాగా మొదలు పెట్టిన ప్రాణహిత-చేవేళ్ళ ఒకే ఒక్క ప్రాజెక్ట్ 38,500 కోట్ల రూపాయలు.

పెద్ద విషయాలను, గొప్ప గొప్ప ఆలోచనలను చేసేటంత ధైర్యం మనకుంది అనిపించుకున్నాం. అభివృద్ధి కార్యక్రమాలలో, సంక్షేమ కార్యక్రమాలలో దేశంలోనే మనకు ఎవరూ సాటిరారని నిరూపించుకున్నాం.

2004వ సంవత్సరం జూన్ నెల 26, 27 తేదీల్లో ఇదే హాలులో కలెక్టర్లతో మొదటి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసుకోగలిగాం. మళ్లీ 2009వ సంవత్సరంలో జూన్ 26, 27 తేదీల్లో రెండో టర్మ్ మళ్లీ ఇదే స్థానంలో కలెక్టర్లతో కాన్ఫరెన్స్‌కు మిమ్మల్నందరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తూ ఈ సమావేశం బాగా ఫలప్రదం చేసుకోవాలని కోరుతున్నాను.

అన్నింటికంటే ప్రధానంగా ఒక్కటి గమనించండి. ఈ రెండు మాసాల్లో ముఖ్యంగా మార్చి, ఏప్రిల్ నెలల్లో విద్యుత్ సమస్య అధికంగా ఉంటుంది. ఇప్పటికే రాష్ట్రంలో విద్యత్ వినియోగం రోజుకు 210 మిలియన్ యూనిట్లు దాటింది. వ్యవసాయానికి వినియోగం పెరగడం దీనికి కారణం. వచ్చే రెండు నెలల్లో కూడా చాలా ఇబ్బందిగా ఉంటుంది. రిలయన్స్ గ్యాస్ ఈలోగా మనకు అందుబాటులోకి వస్తే ఈ సమస్య చాలా మటుకు తగ్గుతుంది.

ఎక్కడైనా కొంత తక్కువ అవసరం ఉన్న చోట కొంత తగ్గించండి. ఏది ఏమైనా విద్యుత్ సరఫరా లేని కారణంగా ఒక్క ఎకరం పంట పొలం కూడా ఎండిపోకుండా చూడండి. ఇక, రెండో ముఖ్యమైన విషయం ధరల పెరుగుదల, ఎక్కడైనా సరే చిన్న చిన్న సమస్యలు కూడా రాకుండా చూసుకోండి.

మొత్తం మీద రాష్ట్రంలో అన్ని పనులు సవ్యంగా చేయగలిగాం. ఇంత బాగా ఇన్ని జరగడానికి కారణం మీ యొక్క సంపూర్ణ సహకారం. మీ అంకితభావం. ఎన్నెన్నో కొత్త కొత్త పథకాలు రూపొందించి అమలు చేయగలిగాం. అభయహస్తం కార్యక్రమం పట్ల డ్వాక్రా మహిళలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు.

గవర్నమెంట్ చేసిన ప్రతి ఆలోచనను అమలు పరచిన మిమ్మల్ని మరొక్కసారి హృదయపూర్వకంగా అభినందిస్తూ, అప్పుడే మన లక్ష్యం నెరవేరినట్టుగా భావించకండి. ఇవ్వాల్టి కంటే కూడా ఇంకా గట్టిగా మనం పని చేయాల్సిన రోజులున్నాయి. ఇవ్వాళ ప్రజలకు సంబంధించి మనం చేసిన సంక్షేమం కంటే, అభివృద్ధి కంటే వచ్చే ఐదేళ్లలో ఇంకా ఎక్కువ కూడా మనం చేయగలుగుతాం. చేస్తాం కూడా.

ప్రతి ఒక్కరి కన్నీరు తుడవగలిగిన నాడే మన లక్ష్యం పూర్తయినట్లని తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అన్నారు. అటువంటి మంచి రోజు కోసం మనందరం కృషి చేద్దాం.

బెస్ట్ చీఫ్ మినిష్టర్

సమర్థవంతమైన పనితీరుకు అవార్డులు ఎప్పుడు ఒక కొలబద్ధ కాదు. అయితే ప్రజలకు అనుకూలంగా, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తున్నప్పుడు. . . అవార్డులు వాటంతట అవే వస్తాయి. ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన నేతగా, స్ఫూర్తివంతమైన నాయకుడిగా ఘనకీర్తి సంపాదించుకున్న ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి ఎన్నికైన మూడు నెలల్లోనే తనంటే ఏంటో నిరూపించుకున్నారు. ఇండియా టుడే నిర్వహించిన ఉత్తమ ముఖ్యమంత్రుల అవార్డుల్లో రెండో స్థానం డాక్టర్ వై.యస్.ను ఏరికోరి వరించింది. కేవలం మూడు నెలల సమయంలో ఆ స్థానానికి చేరుకోవడం ప్రభుత్వాధినేతగా డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి సమర్థవంతమైన పనితీరుకు నిదర్శనం.

సంక్షేమ పథకాలలో కొత్త రికార్డులు సృష్టించిన డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి, చేపట్టిన ఏ పనిలోనైనా. . సామాన్యుల సంక్షేమం గురించి తాపత్రయపడేవారు. అన్ని రంగాల్లో వారు అభివృద్ధి చెందాలన్నది ఆయన సిద్ధాంతం. సమసమాజ స్థాపన ధ్యేయంగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు దేశంలోనే కాదు... అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందాయి.

దేశవ్యాప్తంగా ఇండియా టుడే పత్రిక నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో డాక్టర్ రాజశేఖరరెడ్డికి ఈ గుర్తింపు లభించింది. దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులకున్న ప్రజాదరణపై ఓఆర్‌జి మార్గ్‌తో కలిసి ఇండియా టుడే పత్రిక సర్వే నిర్వహించింది. అధికార పగ్గాలు చేపట్టిన మూడు నెలల్లోనే ఆయనకు ఇటువంటి ప్రశంస లభించడం విశేషం.

నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం

"ఒక ప్రభుత్వ కాలాన్ని కొలవాల్సింది అది గడిపిన సంవత్సరాలను బట్టి కాదు అధికారంలో ఉన్న వారు ఏం చేశారు, ఏం సాధించారు అన్న దాన్ని బట్టి" అన్న జవహర్‌లాల్ నెహ్రూ మాటలు మన ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డికి అతికినట్టు సరిపోతాయి.

నిజాయితీ, నిరాడంబరత, ప్రజలతో నిత్య సన్నిహిత్యం, సమస్యల పరిష్కారంలో వేగవంతమైన నిర్ణయాలు, రాష్ట్రాభివృద్ధి గురించి స్పష్టమైన దృక్పథం, రైతాంగాన్ని ఆదుకోవాడానికి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి, వెరసి ఉత్తమ లక్షణాలు పుణికి పుచ్చుకున్న ముఖ్యమంత్రి.

రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డికి దేశవ్యాప్తంగా ప్రజాదరణ ఉన్న ముఖ్యమంత్రుల్లో ద్వితీయ స్థానం లభించడానికి దారి తీసిన కారణాలు బోలెడు.

డాక్టర్ రాజశేఖరరెడ్డి పాలనా పగ్గాలు చేపట్టి మూడు నెలలే అయినా, ఆయన పాలన జనరంజకంగా ఉందని సర్వేలో తేలింది. ఆయన పనితీరు చాలా బాగుందని సర్వేలో 10శాతం మంది అభిప్రాయపడ్డారు. పనితీరు బాగుందని 51 శాతం మంది, ఫర్వాలేదని 33 శాతం మంది అభిప్రాయపడ్డారని ఇండియా టుడే పత్రిక పేర్కొంది.

డాక్టర్ రాజశేఖరరెడ్డి నిరాండంబరత ఎంతో కలిసి వస్తోందని పత్రిక వ్యాఖ్యానించింది. హైదరాబాద్‌లో కారులో వెళ్తున్నప్పుడు తన కోసం ట్రాఫిక్‌ను నిలిపివేయరాదని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌కనుగుణంగా నడుచుకోవడాన్ని పత్రిక ప్రశంసించింది. ట్రాఫిక్ నిలుపకుండా సిగ్నల్స్ దగ్గర ముఖ్యమంత్రి కాన్వాయ్ అందరితోపాటు కలిసి వెళ్లడం ఆయన ప్రజాదరణను పెంచాయని ఇండియా టుడే పేర్కొంది.

"ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రధాన పాలకుడు మాత్రమే. అతడు ప్రజల దగ్గరకు వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. కానీ, గోరంతను, కొండంతలుగా ప్రచారం చేసుకొని పబ్బం గడుపుకోవాలని చూసినప్పుడు ఆ పాత్రపై నీలినీడలు ప్రసరిస్తాయి. ప్రజలకు సమర్థమైన పాలన అందించవలసింది పోయి, ఆర్భాటపు ప్రచారమే సర్వస్వం అవుతుంది" అన్న డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి అభిప్రాయాలను కూడా పత్రిక ప్రచురించింది.

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని, కోస్తా తీరంలో విశాఖపట్నం-కాకినాడ మధ్య పారిశ్రామిక కారిడార్ నెలకొల్పాలన్న ప్రతిపాదన పారిశ్రామిక అవకాశాల విస్తరణకు ఉపయోగపడుతుందని ఇండియా టుడే పత్రిక వ్యాఖ్యానించింది. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి సమతూకంతో కూడిన వ్యూహాన్ని అవలంబిస్తున్నారని పత్రిక అభిప్రాయపడింది.

చంద్రబాబునాయుడి ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యం కల్పిస్తే, డాక్టర్ రాజశేఖరరెడ్డి రాష్ట్రాభివృద్ధికి సమతూకంతో కూడిన వ్యూహాన్ని అమలు చేస్తున్నారని ఇండియా టుడే అభిప్రాయపడింది. రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్న సమయంలో రైతాంగాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసిన డాక్టర్ రాజశేఖరరెడ్డి వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడాన్ని పత్రిక ప్రత్యేకంగా ప్రస్తావించింది. రైతాంగానికి ఉచిత విద్యుత్ హామీని అమలు చేయడమే కాకుండా, వచ్చే ఐదేళ్లలో 65 లక్షల ఎకరాలకు సేద్యపు నీరందించేందుకు వీలుగా నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించాలన్న నిర్ణయం ఆయన ప్రతిష్ఠను పెంచిందని ఇండియా టుడే అభినందించింది.

దేశవ్యాప్తంగా 291 శాసనసభ, 97 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 17,885 మంది అభిప్రాయాలను ఈ సర్వేలో భాగంగా సేకరించారు. ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ 57 పాయింట్లతో మొదటి స్థానంలో నిలవగా, 56 పాయింట్లతో డాక్టర్ రాజశేఖరరెడ్డికి తరువాతి స్థానం లభించింది.

ఇంకా సాధించాలన్న తపన

"ఐదేళ్ల పాలన తర్వాత మళ్లీ అధికారంలోకి రావడం ఆషామాషీ వ్యవహారం కాదు. దేశంలో కొందరు ముఖ్యమంత్రులకే ఈ అరుదైన ఘనత ఉంది. ఆ ప్రముఖుల్లో డాక్టర్ వైయస్ ఒకరు. సాధారణంగా ఐదేళ్ల తర్వాత ప్రజలు మళ్లీ పట్టం కట్టారంటే... అది కచ్చితంగా సరైన పాలనకు ప్రజలు ఇచ్చిన కితాబేనని అనుకోవచ్చు. కానీ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో దీనికి సరైన కారణాలను వినమ్రంగా విశ్లేషించారు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి. ఐదేళ్లలో బోలెడు సంక్షేమ కార్యక్రమాలు చేసినా. . తమకు ప్రజలు డిస్టింక్షన్ ఇవ్వలేదని నిర్మోహమాటంగా ఒప్పుకున్నారు. ఎదిగే కొద్దీ ఒదిగే ఉండాలన్న సూక్తిని చేతల్లో చూపించిన డాక్టర్ వైయస్... తామింకా చేయాల్సింది ఎంతో ఉందని గుర్తు చేశారు. ఆయన నిర్వహించిన కలెక్టర్లతో చివరి వీడియో కాన్ఫరెన్స్ విశేషాలివి."

గత అయిదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేసినప్పటికీ, అవి ఆశించిన స్థాయిలో ప్రజలకు చేరలేదని ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి డిస్టింక్షన్ రాలేదని, కేవలం ఫస్ట్‌క్లాస్ మాత్రమే ప్రజలు ఇచ్చారని కలెక్టర్లకు గుర్తు చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వై.యస్. జూన్ 6న జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు.

ప్రజలతో వెరీగుడ్ అనిపించుకోవాలి

గతంలో ఎవరూ చేపట్టని విధంగా తమ ప్రభుత్వం గత ఐదేళ్లలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా.. కింది స్థాయిలో అధికార యంత్రాంగం ఆశించిన రీతిలో వాటిని అమలు చేయలేకపోయిందని ముఖ్యమంత్రి అన్నారు. ఎన్ని పథకాలు రూపొందించినా... అవి క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చలేనప్పుడు ఎటువంటి ఫలితం ఉండబోదని డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా అధికార యంత్రాంగం తమ పనితీరును మార్చుకుని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి నిలపాలని, దీనికి అవసరమైన కార్యాచరణను జిల్లా కలెక్టర్లు రూపొందించాలని ముఖ్యమంత్రి

డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి ఆదేశించారు. ఇకపై అధికారుల పనితీరు ఎప్పటికప్పుడు బేరీజు వేస్తామని, సక్రమంగా పని చేయని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉన్నతస్థాయి అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా వారంలో కనీసం మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి పథకాల అమలు తీరును సమీక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇకపై ప్రతి సోమవారం కలెక్టర్లతో సహా ఉన్నతాధికారులంతా జిల్లా కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు.

ప్రభుత్వ పథకాల అమలులో అవినీతిని ఎట్టి పరిస్థితిలో సహించేది లేదని డాక్టర్ రాజశేఖరరెడ్డి హెచ్చరించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆయన హితువు పలికారు. పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తెల్లరేషన్ కార్డుల వంటి పథకాలతో బోగస్ వ్యక్తులను ఏరిపారేసేందుకు సమగ్ర విచారణ చేపడుతున్నట్టు ఆయన వెల్లడించారు.

ఇప్పటికే అమలవుతున్న అనేక పథకాలను జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన ముఖ్యమంత్రి గిరిజనులకు.. వారు సాగు చేస్తున్న భూములకు సంబంధించి పట్టాలు ఇవ్వడం నిజంగా చారిత్రాత్మకమని అభివర్ణించారు. అటవీ హక్కుల చట్టం కింద నాలుగు లక్షల ఎకరాలకు సంబంధించిన పట్టాలను గిరిజనులకు అందజేయాలని ఆయన ఆదేశించారు.

ఎన్నికల ముందు కొంతమంది చేసిన వాగ్దానాల వల్ల రుణాల వసూళ్లకు కొంతమేర ఆటంకం ఏర్పడే

అవకాశముందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని పాత రుణాలు చెల్లిస్తేనే కొత్త రుణాలు ఇస్తారని, దీనిపై రైతులలో అవగాహన పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులతో పాటు మహిళా స్వయం సహాయక బృందాలు కూడా సక్రమంగా రుణాలు చెల్లించేలా చూడాలని అన్నారు. రుణాల వసూళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు.

గుడిసెలు కాలిపోయిన ప్రాంతాల్లో ప్రభుత్వమే పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తుందని ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి కలెక్టర్లకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర ప్రాంతాల్లో నకిలీలను ఏరి పారేసేందుకు చేపట్టే సర్వే పారదర్శకంగా ఉండాలని ఆదేశించారు. పాఠశాలలు తిరిగి తెరుస్తున్నందువల్ల సంక్షేమ హాస్టళ్లలో వసతులపై దృష్టి సారించాలని చెప్పారు. హాస్టళ్లను స్వయంగా సందర్శించి అక్కడి స్థితిగతులను తెలుసుకోవాలని సూచించారు. పాఠ్యపుస్తకాల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు.

వర్షాల వల్ల అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. తొమ్మిది గంటల పాటు విద్యుత్ ఇచ్చే అంశంలో రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. జలయజ్ఞం, విత్తనాలు, ఎరువులు, పావలావడ్డీ, సంక్షేమ హాస్టళ్లు, పారిశుద్ధ్యం తదితర అంశాల పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష జరిపారు.

ప్రపంచ వ్యవసాయ సదస్సులో వై.యస్. వాణి

ప్రపంచ వ్యవసాయ సదస్సు చైర్మన్ గౌరవనీయ జేమ్స్ బి. బోల్గర్‌కు, ఇతర ప్రముఖులకు, అతిథులకు, దేశదేశాల నుంచి ఈ సభకు విచ్చేసిన వారందరికీ నా తరపున, నా రాష్ట్ర ప్రజల తరపున, వంద కోట్లకు పైబడిన నా దేశ ప్రజలందరి తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు, శుభాభినందనలు తెలియజేస్తున్నాను.

ప్రపంచ వ్యవసాయ సదస్సు-2007 వేదికపై కీలకోపన్యాసం చేసే సదవకాశం కల్పించినందుకు సదస్సు నిర్వాహకులకు నా కృతజ్ఞతలు. ఈ గౌరవం దక్కడం వ్యక్తిగతంగా నాకు మాత్రమే కాకుండా నా దేశానికి, ప్రత్యేకించి నా రాష్ట్ర ప్రజలకు, రైతులకు ఎంతో గర్వకారణం. మా ఆర్థిక ప్రణాళికల్లో రైతు ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. వ్యవసాయం, నీటి పారుదల రంగాల్లో భారీయెత్తున పెట్టుబడులు పెట్టడం ద్వారా రైతుల జీవితాల్లో వెలుగు నింపేందుకు అహరహం కృషి చేస్తున్నాం. గౌరవనీయ ప్రధాని డాక్టర్

మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో మా దేశంలో వినూత్నమైన రీతిలో అమలవుతున్న రైతు అనుకూల విధానాలకు ప్రపంచ దేశాల్లో గుర్తింపు లభించడం ముదావహం... ఈ సందర్భంగా... మూడేళ్ళ కిందట మా దేశంలో అధికారంలోకి వచ్చిన ఐక్య ప్రగతిశీల కూటమి (యు.పి.ఏ) రైతు అనుకూల, గ్రామీణ ప్రజల అనుకూల విధానాలను చేపట్టి గ్రామీణ భారతం సమగ్రాభివృద్ధి సాధించేందుకు నిబద్ధతతో కృషి చేస్తోందని చెప్పడానికి నేనెంతో సంతోషిస్తున్నాను. ఈ క్రమంలో మా దేశంలో అమలవుతున్న వినూతన్నమైన రైతు అనుకూల విధానాలను కొన్నింటిని నా ప్రసంగం చివర్లో మీకు వివరిస్తాను.

ప్రపంచీకరణ నేపథ్యంలో వ్యవసాయరంగం ఎన్నో సరికొత్త సవాళ్ళను ఎదుర్కొంటోంది. ఈ సమయంలో 'వ్యవసాయరంగంలో పెట్టుబడులు పెంచడం ద్వారా అభివృద్ధి సాధన' అనే అంశంపై ప్రపంచ వ్యవసాయ సదస్సు దృష్టి సారించడం అభినందనీయం. ఇది సరైన సమయంలో తీసుకున్న సరైన నిర్ణయం. ఈ భూమండలంపై జీవిస్తున్న 670 కోట్ల మంది ప్రజలకు ఆహార, పౌష్టికాహార భద్రతను ఎలా కల్పించడమా అని ప్రపంచ దేశాలన్నీ ఆందోళన చెందుతున్న సమయంలో మనం ఈ సమావేశం జరుపుకోవడం సందర్భోచితమని నేను భావిస్తున్నాను.

ఈ శతాబ్దం సగం గడిచేసరికి మరో 300 కోట్ల జనాభా పెరుగుతుందని అంచనా. అదే జరిగితే పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారతాయి. మరిన్ని పెను సవాళ్ళను ఎదుర్కోవలసి వస్తుంది.

సంక్షోభంలో ఆహార భద్రత

భూమిపై ఉన్న వనరులు పరిమితం. వాటి వినియోగం మాత్రం అపరిమితం. ఇదీ నేటి పరిస్థితి. ఫలితంగా చోటు చేసుకుంటున్న విపరీత పరిణామాలు ఇప్పటికే మనకు అనుభవంలోకి వస్తున్నాయి. జల రాశులు తరిగిపోతున్నాయి. వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ శాతం పెరుగుతోంది. అక్షయం అనుకున్న నేలలు క్షయమవుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెచ్చు పెరిగిపోతున్నాయి. జీవవైవిధ్యం దెబ్బతింటోంది. అడవులు కుంచించుకుపోతున్నాయి. హిమనీనదాలు కరిగిపోతున్నాయి. నదులు ఎండిపోతున్నాయి. భూవాతావరణం అనూహ్యమైన మార్పులకు లోనవుతుంది. ప్రపంచ విద్యుత్ అవసరాలకు ప్రధాన వనరైన శిలాజ ఇంధనాలు మృగ్యమైపోతున్నాయి. పర్యావరణపరంగా నెలకొన్న ఈ దుష్పరిణామాలన్నీ ప్రపంచ ఆహార భద్రతను సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి.

గత శతాబ్దం మధ్యనాళ్ళలో మనం హరిత విప్లవాన్ని సాధించాం. కానీ, ఆ సంతోషం ఎంతోకాలం నిలవలేదు. హరితవిప్లవం సాధించిన కొన్నాళ్ళకే ఆహార ధాన్యాల కొరత రూపంలో పెను సవాలు ఎదురైంది. అనూహ్యమైన రీతిలో పెరిగిపోతున్న జనాభా ఒకవైపు, సహజ వనరులు క్షీణించిపోతూండటం మరోవైపు

గత శతాబ్దం చివరినాళ్ళలో ఆహార ధాన్యాల కొరతకు నాంది పలికాయి. హరిత విప్లవం పుణ్యమాని ఇటీవలికాలం వరకూ సమృద్ధిగా ఆహార నిల్వలు కలిగిన దేశాలు కూడా ఇప్పుడు తమ అంతర్గత అవసరాల కోసం ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవాల్సిన స్థితికి చేరాయి.

వివిధ రకాల వ్యవసాయ పంటల ఉత్పత్తి, ఉత్పాదకస్థాయిల విషయంలో గత దశాబ్దకాలంగా ఓ రకమైన స్తబ్దత నెలకొంది. ప్రపంచవ్యాప్తంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి గణాంకాలను పరిశీలించినట్లయితే గత ఐదేళ్ళలో నాలుగేళ్ళపాటు వినియోగావసరాలు పెచ్చుమీరుతుండగా ఆహార ధాన్యాల ఉత్పత్తి అడుగంటుతుందన్న సంగతి అర్థమవుతుతంది.

అంతర్జాతీయంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు ఆకాశాన్నంటడంతో వాటికి ప్రత్యామ్నాయ ఇంధనమైన ఇథనాల్‌ను ఉత్పత్తి చేసేందుకు చెరకు, మొక్కజొన్న, ఆవాలు, బంగాళాదుంప, పామాయిల్ వంటి వాటిని వినియోగించడం ఎక్కువైంది. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే ఆహార ధాన్యాల ఉత్పత్తికి మిగిలే భూమి కనివినీ ఎరుగని రీతిలో తరిగిపోతుంది. ప్రపంచ జనాభాలో 50 శాతం మంది రోజువారీ సంపాదన రెండు డాలర్లు లేదా అంతకంటే తక్కువ. అందులో 70 శాతాన్ని వారు ఆహారం కోసమే ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ఆహార ధాన్యాల విలువ ఏ మాత్రం పెరిగినా అది వారి జీవితాలపై ప్రభావం చూపిస్తుంది. కాబట్టి ఆహార భద్రత, అందుబాటు ధరకు ఆహారాన్ని అందించడం వంటి అంశాలు ప్రపంచ శాంతికి, సుస్థిరతకు ఎంతో ముఖ్యమని చెప్పక తప్పదు.

పెరుగుతున్న జనాభాతో పెనుసవాలు

ప్రపంచంలో ఆకలితో అల్లాడుతున్న వారి సంఖ్యను 2015లోపు 50 శాతం తగ్గించాలని మనం సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. కష్టసాధ్యమైన ఈ లక్ష్యాన్ని అధిగమించేందుకు ఒకపక్క నిర్విరామంగా పోరాడుతున్న మనకు జనాభా పెరుగుదల రూపంలో మరో సమస్య ఎదురవుతోంది. రాగల యాభయ్యేళ్ళలోపు ప్రస్తుత జనాభా మరో 300 కోట్ల మేరకు పెరగనుంది. అంటే వీరందరికీ కూడా ఆహార భద్రతను కల్పించాల్సిన బృహత్తర బాధ్యత మన భుజస్కంధాలపైనే ఉంది. ఇది అంత తేలికైన పని కాదు.

ప్రతి సమస్యకూ ఓ పరిష్కారం ఉందని నమ్మే వ్యక్తిని నేను. మనం పరిష్కరించుకోలేని సమస్య అంటూ ఉండదు. స్వతంత్ర భారతదేశం రోజూ ఆకలిచావులను కళ్ళ చూడాల్సిందేనంటూ శాపనార్థాలు పెట్టినవారు లేకపోలేదు. కానీ వారి అంచనాలను భారత్ తలకిందులు చేసింది. ఆహార ధాన్యాల

ఉత్పత్తిలోనే కాకుండా ఇతర వ్యవసాయోత్పత్తులు, పశుపోషణ, చేపల ఉత్పత్తిలోనూ ఇతర దేశాలకు దీటుగా నిలబడింది. వరి, గోధుమ ఉత్పత్తిలో మా దేశం ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉంది. ఈ ఘనత కాకతాళీయంగా వచ్చింది కాదు. ఆహార ధాన్యాలలేమితో అల్లాడుతున్న హీనస్థితి నుంచి ఆహారోత్పత్తుల విషయంలో స్వయం సమృద్ధి దిశగా దేశాన్ని నడిపించిన పటుతరమైన నాయకత్వం వల్లే ఈ ఘనత సాధ్యమైంది.

ప్రపంచ జనాభాలో 18 శాతం భారత్‌లోనే ఉంది. భారత జనాభా 1900లో 210 మిలియన్లు. ఈ జనాభా 1950 నాటికి 360 మిలియన్లకు, 2000 సంవత్సరానికి 1000 మిలియన్లకు చేరుకుంది. ప్రస్తుతం 1100 మిలియన్లుగా ఉన్న మా దేశ జనాభా 2020 నాటికి 1450 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా. ప్రత్యేకించి జనాభాపరంగానూ, వనరులకు సంబంధించి ఎన్ని సమస్యలు ఎదురైనా, మా ప్రజానీకానికి ఆహార భద్రతను, పౌష్టికాహారాన్ని అందించడంలో మేం ప్రశంసనీయమైన పాత్రను పోషించామని చెప్పడానికి నేను గర్విస్తున్నాను. వ్యవసాయయోగ్యమైన భూమిలో 60 శాతం వర్షాధారమైనప్పటికీ ఈ ఘనత సాధించగలిగాం. 1947లో మా దేశానికి స్వాతంత్ర్యం లభించినప్పుడు, దేశ జనాభాలో 90 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవించేవారు. వారిలో నిరక్షరాస్యులు, పేదలే ఎక్కువమంది. పంటల ఉత్పాదక స్థాయి కూడా బహు స్వల్పం. హెక్టారుకు 700 కేజీలు లేదా అంతకంటే తక్కువగానే ఆహారధాన్యాలు పండేవి. పాల కొరత తీవ్రంగా ఉండేది. గుడ్లు, మాంసం, చేపలు వంటి వాటి సంగతి అదే తీరు.

ఆహార కొరత నుంచి స్వయం సమృద్ధి

1950లో నికరంగా పంటలు పండిన విస్తీర్ణం 118.7 మిలియన్ హెక్టార్లు, అయితే అందులో 20 శాతం భూమికి మాత్రమే నీటిపారుదల సౌకర్యం ఉంది. 80 శాతం వ్యవసాయ భూమి చిన్న, మధ్య తరహా కమతాలతో కూడుకున్నదే. అంటే తలసరి భూమి రెండు ఎకరాలే. అధిక శాతం సేద్యం వర్షాధారం కావడంతో దిగుబడులు కూడా తక్కువగానే ఉండేవి. పెట్టుబడులకు కావలసినంత ఆదాయం లభించేది కాదు. దాంతో హరిత విప్లవం తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వంపైనే పడింది. అప్పటి రాజనీతిజ్ఞుల పుణ్యమాని దేశవ్యాప్తంగా ఎన్నో నీటిపారుదల ప్రాజెక్టులు వెలిశాయి.

వ్యవసాయరంగంలో విద్య, పరిశోధన, విస్తరణలకు పెద్దపీట వేస్తూ వివిధ రాష్ట్రాల్లో 40కి పైగా

వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఏర్పడ్డాయి. ప్రభుత్వమే పూనుకుని ఎరువుల కర్మాగారాలను నెల కొల్పింది. వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్ల తయారీకి అనేక కంపెనీలను ఏర్పాటు చేసింది. బ్యాంకులను జాతీయకరణ చేసింది. అనంతరం ఇరవయ్యేళ్ళ కాలవ్యవధిలో రైతులకు రుణాలను అందజేసే వ్యవస్థల సంఖ్య పదిరెట్లకు పైగా పెరిగింది. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగశాలల నుంచి క్షేత్రస్థాయికి చేరవేసేందుకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు భారీస్థాయిలో వ్యవసాయ విస్తరణ సేవల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాయి.

ఈ విధంగా వ్యవసాయం, సంబంధిత రంగాల్లో ప్రభుత్వం పెద్దయెత్తున ప్రజాధనాన్ని పెట్టుబడిగా పెట్టింది. వ్యవసాయోత్పత్తుల విషయంలో హరిత విప్లవం సరికొత్త పరిజ్ఞానాన్ని అందించింది. అదేమిటంటే... అధిక దిగుబడులనిచ్చే వంగడాలు, రసాయనిక ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పరికరాలు. వీటన్నింటినీ సరైన విధంగా ఉపయోగించే నేర్పరితనం, దానికితోడు మేలైన నీటిపారుదల వ్యవస్థలు ఉండాలి. రైతులలో అధిక దిగుబడి సాధించాలన్న పట్టుదల, వారికి కావలసిన చేయూత, పెట్టుబడులను అందించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉండాలి. భారత్ విషయంలో ఇవన్నీ సాధ్యమయ్యాయి. అవసరమైన పెట్టబడులను పెట్టడంలోనూ, గ్రామీణ స్థాయిలో గోడౌన్లు, మార్కెట్ యార్డులు నిర్మించడంలోనూ ప్రభుత్వం కీలకమైన పాత్రను పోషించింది. పర్యవసానంగా, 1970 దశకం వరకూ ఆహార ధాన్యాల లేమితో అల్లాడుతూ దిగుమతులపై ఆధారపడే దేశంగా పేరుపడిన భారత్... 212 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు, 90 మిలియన్ టన్నుల పాలు, ఇతర వ్యవసాయోత్పత్తుల సాధనతో స్వయం సమృద్ధి దేశంగా రూపాంతరం చెందింది. ప్రస్తుతం ఇండియా చేపల ఉత్పత్తిలో ప్రపంచంలోనే మూడోస్థానంలో ఉంది. ఇరవయ్యేళ్ళ కిందట 50 శాతంగా ఉన్న గ్రామీణ పేదరికం స్థాయి ఇప్పుడు 20 శాతానికి తగ్గింది. ఈ రకమైన సత్ఫలితాలు ప్రపంచవ్యాప్తంగా కనిపించాయి.

వ్యవసాయంతోనే అభివృద్ధి

ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాల్లో గ్రామీణ పేదరికం ఊహించనిరీతిలో తగ్గుముఖం పట్టింది. వ్యవసాయరంగంలో ప్రగతి సాధించడం, హరిత విప్లవం కారణంగా గడచిన మూడు దశాబ్దాల కాలంలో వ్యవసాయేతర గ్రామీణ రంగాల పరిస్థితి మెరుగుపడటం దీనికి కారణాలు. చైనాను ఇందుకు ప్రబల ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఆ దేశంలో 1978లో 33 శాతంగా ఉన్న పేదరికం 2001 నాటికి 13 శాతానికి తగ్గింది. వ్యవసాయరంగం శీఘ్రగతిన పుంజుకోవడమే దీనికి కారణం.

జపాన్‌లో దిగజారిన వ్యవసాయ ప్రగతి ఆ దేశ ఆర్థికాభివృద్ధిపై ఎలాంటి ప్రభావాన్ని చూపించిందో

కూడా ఇందుకు ఉదాహరణంగా పరిగణించవచ్చు. థాయ్‌లాండ్, ఇండొనేషియా తదితర ఆగ్నేయాసియా దేశాల్లో గ్రామీణ పేదరికం తగ్గుముఖం పట్టిందంటే దానికి కారణం అనూహ్యమైన రీతిలో వ్యవసాయరంగం పుంజుకోవడమే. అదే సబ్ సహారన్ ఆఫ్రికా ప్రాంతాన్ని తీసుకుంటే అక్కడ గత ఇరవయ్యేళ్ళుగా వ్యవసాయరంగం నిర్లక్ష్యానికి గురవుతూ వస్తోంది. ఫలితంగా పేదరిక నిర్మూలన ఆశించిన స్థాయిలో లేదు.

అభివృద్ధి చెందుతున్న అనేక దేశాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడం వెనుక వ్యవసాయరంగానిదే కీలకమైన పాత్ర. గడచిన కొన్ని దశాబ్దాలుగా అనేక దేశాల్లో స్థూల జాతీయ ఆదాయంలో వ్యవసాయరంగం వాటా అంతకంతకూ తగ్గుతోంది. మొత్తం జి.డి.పి.లో వ్యవసాయరంగం వాటా తగ్గుతూండటం ఆందోళన కలిగించే విషయమే అయినా, ఉపాధి కల్పన అవకాశాల విషయంలో వ్యవస్థీకృత మార్పులు చోటుచేసుకున్న పక్షంలో ఈ లోటును కొంతవరకూ భర్తీ చేయవచ్చు. అయితే వర్ధమాన దేశాల్లో ఈ పరిస్థితి కనిపించడం లేదు. జి.డి.పిలో తగ్గిపోతున్న వ్యవసాయరంగం వాటాకు, వ్యవసాయరంగంలో క్షీణిస్తున్న శ్రామికశక్తికీ మధ్య అంతరం అంతకంతకూ పెరిగిపోతోంది. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జి.డి.పిలో వ్యవసాయరంగం వాటా తగ్గుతున్నా, ఇప్పటికీ 60 నుంచి 65 శాతం మంది నేరుగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఆయా దేశాల్లో గత పాతికేళ్ళుగా ఈ పరిస్థితిలో చెప్పుకోదగ్గ మార్పేమీ లేదు. మరోపక్క వర్ధమాన దేశాల్లో గత పాతికేళ్ళలో జాతీయ స్థూల ఆదాయంలో వ్యవసాయరంగం వాటా 40 నుంచి 20 శాతానికి పడిపోయింది. పాలకుల విధానాల్లో మార్పు రావాల్సిన తక్షణ ఆవశ్యకతను ఈ పరిస్థితి చెప్పకనే చెబుతోంది. వ్యవసాయాధార గ్రామీణ ఉపాధి అవకాశాల వైపు ప్రజలను మళ్ళించే విషయమై పాలకులు దృష్టి సారించాలి.

మరో హరిత విప్లవం రావాలి

కొన్ని ప్రాంతాలు ప్రగతి సాధిస్తుంటే కొన్ని ప్రాంతాలు వెనుకబడిపోతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతోందని మనం ఆలోచిస్తే... సాంకేతిక పరిజ్ఞానం అందుకు కారణం కాదని, ప్రభుత్వపరంగా విధానపరమైన మద్దతు అందకపోవడం, అవసరమైన పెట్టుబడులు లభించకపోవడం కారణమన్న విషయం స్పష్టమవుతుంది. గడచిన దశాబ్దకాలంగా వ్యవసాయరంగంలో పెట్టుబడులు స్థాయిలు అంతకంతకూ అడుగుంటుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. నేను ముందే చెప్పినట్టు ఉత్పత్తిలోనూ, ఉత్పాదకస్థాయిల్లోనూ స్తబ్దత నెలకొనడానికి ఇదే కారణం.

ఇండియాతోసహా అభివృద్ధి చెందుతున్న అనేక దేశాలు వ్యవసాయం, దాని అనుబంధ రంగాల అభి

వృద్ధి కోసం తీసుకున్న చర్యల కారణంగా లక్షలాది మందికి ఆహార భద్రత చేకూరింది. ఇందుకు హరిత విప్లవమూ దోహదపడింది. కానీ రైతుల ఆర్థిక స్థితిగతులు మాత్రం ఎంతమాత్రం మెరుగుపడలేదు. గత యాభయ్యేళ్ళలో జనాభా విపరీతంగా పెరిగిపోయింది. మరోపక్క వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు మృగ్యమైపోయాయి. పర్యవసానంగా అధికశాతం జనాభా వ్యవసాయంపైనే ఆధారపడి బతుకీడ్చవలసిన దుస్థితి నెలకొంది. దీంతో అనివార్యంగా రైతులు చిన్నచిన్న కమతాలపై ఆధారపడక తప్పడంలేదు. వారి ఆర్థికస్థితి మెరుగుపడకపోవడానికి ఇదే కారణం. రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నా, వ్యవసాయరంగం పురోగతిని సాధించాలన్నా మరో హరితవిప్లవం రావలసిందే.

ప్రపంచ జానాభాలో అత్యధిక శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నివసిస్తున్నారు. వారిలోనూ ఎక్కువమంది పేదలు. వచ్చే నాలుగైదు దశాబ్దాల్లో జనాభా మరింత ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతుంది. ఈ పరిణామాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని వ్యవసాయరంగంలో పెట్టుబడులను పెంచేందుకు వనరుల సమీకరణకు అభివృద్ధి చెందుతున్న దేశాలు నడుం బిగించవలసి ఉంది.

సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు, విద్య, విస్తరణ, మార్కెటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెంచనిదే రైతుల ఆర్థిక ప్రమాణాలను మెరుగుపరచడం కష్టసాధ్యమన్న సంగతి మనందరికీ తెలుసు. దురదృష్టకరమైన విషయమేమిటంటే, అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని రైతులు మాత్రమే పేదలు కారు, అక్కడి ప్రభుత్వాలు కూడా పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నవే. అయినప్పటికీ గడచిన ఐదు దశాబ్దాల ుగా వ్యవసాయరంగ ప్రగతికోసం ఎంతో శ్రమించాం. ఇప్పుడు కూడా అదేవిధంగా వ్యవసాయరంగంలో పెట్టుబడుల కోసం కృషి చేయాల్సి ఉంది.

నా అనుభవంలోకి వచ్చిన ఓ విషయాన్ని మీతో పంచుకోవాలని ఉంది. ఇండియాలో ఎనిమిది కోట్ల మంది ప్రజలు నివసించే ఓ రాష్ట్రానికి నేను ప్రాతినిధ్యం వహిస్తున్నాను. వీరిలో 62 శాతం మంది నేరుగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నవారే. మా రాష్ట్రంలో 40 శాతం భూమి కాల్వల ద్వారా సాగవుతుంటే మిగిలినదంతా మెట్టభూమి. నేను 2004లో అధికారం చేపట్టేనాటికి రైతులోకం తీవ్ర నిరాశా నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోంది. వారి స్థితిగతుల్ని మెరుగుపరిచేందుకు మేం ఎన్నో చర్యలు తీసుకున్నాం. వాటిలో కొన్ని అన్నదాతలకు తక్షణ ఉపశమనం కలిగించే స్వల్పకాలిక చర్యలు.

వ్యవసాయ విస్తరణ సేవలను పటిష్టం చేసేందుకు అనేక చర్యలు చేపట్టాం. బ్యాంకుల ద్వారా రైతులకు అధిక రుణాలు లభించేలా చూడటం, విత్తనాభివృద్ధి పథకాలను అమలు చేయడం వంటివి వాటిలో కొన్ని. అన్నింటికీమించి, ఐదేళ్ళలో అదనంగా 30 లక్షల హెక్టార్లకు నీటిపారుదల సౌకర్యం

కల్పించేందుకు అనేక ప్రాజెక్టులు నిర్మిస్తున్నాం. ఇందులో భాగంగా మా ప్రభుత్వం మొదటి మూడేళ్ళలోనే మొత్తం గత పదిహేనేళ్ళలో చేసిన ఖర్చు కంటే ఎంతో ఎక్కువ నిధులను ప్రాజెక్టుల నిర్మాణం కోసం వెచ్చించాం.

వర్షాధార ప్రాంతాలపై దృష్టి

మేం తలపెట్టిన నీటిపారుదల ప్రాజెక్టులన్నీ పూర్తయినా 40 శాతం భూమి వర్షాధారంగానే మిగిలిపోతుంది. ఇలాంటి ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు వాటర్‌షెడ్లు నిరిమ్మంచి, భూగర్భ జల మట్టాలను పెంచాలని నిర్ణయించాం. దీనివల్ల నేలక్షయాన్ని అరికట్టి, పంటల విస్తీర్ణాన్ని పెంచడం సాధ్యమవుతుంది. పశుపోషణను చేపట్టాల్సిందిగా రైతులను ప్రోత్సహిస్తున్నాం. ప్రత్యేకించి పాల ఉత్పత్తి, కోళ్ళ పెంపకం వంటి రంగాలవైపు వారు దృష్టి సారించేలా చేస్తున్నాం. అడవిలో లభించే గడ్డి, ఆకులు వంటి వాటిని సేకరించి దాణాబ్యాంకులు ఏర్పాటు చేసేందుకు అటవీ శాఖతో కలసి పని చేయాలని నిర్ణయించాం. మా ప్రభుత్వం పాలశీతలీకరణ యూనిట్లను పెద్దయెత్తున ఏర్పాటు చేస్తోంది. మెట్టప్రాంతాలకు అనువైన పండ్లతోటల పెంపకానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది.

మెట్టప్రాంతాల్లో రైతులను సూక్ష్మసేద్యం, బిందు సేద్యం వంటి విధానాలవైపు ప్రోత్సహించేందుకు పెద్దయెత్తున సబ్సిడీలను అందజేస్తున్నాం. బయోడీజిల్ ఉత్పాదకతను పెంచేందుకు మెట్టప్రాంతాల్లో జట్రోఫా, పొంగామియా సాగువైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం. పున:పూరక ఇంధనాలను (రెన్యువబుల్ ఎనర్జీ) అందజేసే మొక్కల సాగు దిశగా పేదరైతులను ప్రోత్సహించే ఉద్ధేశంతో వారికి భూమిని కేటాయిస్తున్నాం. కావలసిన ఆర్థిక సహాయాన్నీ అందజేస్తున్నాం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కనీస వేతనాన్ని అందజేస్తున్నాం. ఎన్ని అవాంతరాలు, అవరోధాలు ఎదురైనా గత మూడేళ్ళలో వ్యవసాయరంగంపై పెట్టుబడులను పదిరెట్లు పెంచాం. భవిష్యత్తులోనూ పెట్టుబడుల విషయంలో ఇదే తీరును కొనసాగిస్తాం.

ప్రపంచానికి ఆహార భద్రతను చేకూర్చిన తొలి హరిత విప్లవానికి కాలం చెల్లింది. వ్యవసాయరంగంలో పెట్టుబడులను పెంచాల్సిన సమయం ఆసన్నమైంది. ఉత్తమ వంగడాలను సృష్టించేందుకు, ఇతరత్రా నూతన ఆవిష్కరణలకోసం బయోటెక్నాలజీ రంగంలో పరిశోధనలకు పెద్దపీట వేయాలి. ఇందుకోసం ప్రభుత్వాలు ఇతోధికంగా పెట్టుబడులు పెట్టాలి. సమర్థమైన నీటి నిర్వహణ కోసం పరిశోధనలు సాగాలి. దీనికి కూడా పెట్టుబడుల ఆవశ్యకత ఉంది. హరిత విప్లవం పుణ్యమాని బంగారం పండుతున్న

భూములను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. పొలాల్లో నీరు నిలిచిపోవడం, భూసారం హరించుకుపోవడం వంటివి జరగకుండా సాంకేతిక మార్పిడి ద్వారా భూములను కాపాడుకోవచ్చు.

వర్షాధార ప్రాంతాలదే పెద్ద వాటా

తొలి హరిత విప్లవంలో మనం నీటి పారుదల సౌకర్యం ఉన్న ప్రాంతాలను ఏ విధంగా అయితే అభివృద్ధి చేశామో... ఇప్పుడు కూడా అదే దృఢ సంకల్పంతో విస్తారంగా వర్షాలు కురిసే ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. వర్ధమాన దేశాలు ఇక ముందు ఈ ప్రాంతాల అభివృద్ధికి విరివిగా పెట్టుబడులు పెట్టాలి. ప్రపంచ వ్యవసాయంలో 60 శాతం వాటా ఆక్రమించిన మెట్ట భూములపైనే ఆహార భద్రత ఆధారపడి ఉందనే విషయాన్ని మనం విస్మరించకూడదు. ఈ క్రమంలో మెట్ట ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలి. ఇందుకోసం భారీగా పెట్టుబడులు పెట్టాలి. మరోవైపు మెట్ట ప్రాంతాల్లో వ్యవసాయేతర రంగాల అభివృద్ధిపై కూడా పెద్దఎత్తున దృష్టిని సారించాలి. భారీ పెట్టుబడులతో వ్యవసాయేతర రంగాలను అభివృద్ధి చేసినట్లయితే, ఈ ప్రాంతాల్లోని ప్రజలు ఉపాధి కోసం కొత్త వృత్తుల వైపు సులువుగా ఆకర్షితులవుతారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను వీలైనంత పొదుపుగా వినియోగించుకునేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేసినట్లయితే, అది మెట్ట ప్రాంతాల అభివృద్ధికి బాగా దోహదపడుతుంది.

వివిధ దేశాల్లో వ్యవసాయరంగ అభివృద్ధిలో పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ కూడా గణనీయమైన పాత్రను పోషిస్తున్నాయి. ఈ దృష్ట్యా ఈ రంగాలపై కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి. ఈ క్రమంలో పశువుల ఆరోగ్య రక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చి, సంబంధిత రంగంలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టాలి. పశుగ్రాసంతో పాటు పశుదాణా తయారీకి సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. కరువు, కాటకాలతో తల్లడిల్లే రైతుకు ఈ పరిశ్రమలు ఎంతో ఊరటను, బతుకుపై భరోసాను కల్పిస్తాయి.

వర్ధమాన దేశాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం చాలా వెనుకంజలో ఉంది. ఈ దేశాల్లో ఉత్పత్తి అయ్యే పండ్లు, కూరగాయల్లో ప్రాసెసింగ్ యూనిట్లకు తరలుతున్న మొత్తం ఐదు శాతానికి మించకపోవడమే దీనికి నిదర్శనం. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు తదితర మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేయాలి. ప్రాసెసింగ్, ప్యాకెజింగ్ యూనిట్లను పెద్ద సంఖ్యలో నెలకొల్పడంతో కోల్డ్ స్టోరేజీ ప్లాంట్లను కూడా ఎక్కువగా ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇక చివరిది, ముఖ్యమైనది అయిన విషయం ఒకటుంది. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకోవడానికి వీలుగా తగిన మార్కెటింగ్

సౌకర్యాన్ని కూడా వర్థమాన దేశాలు కల్పించాలి. ఆయా మార్కెట్లలో రైతులకు అన్యాయం జరగకుండా... క్రయ, విక్రయాలు నిజాయితీగా జరిగేలా కూడా చూడాలి.

మీతో నా ఆలోచనలను పంచుకునేందుకు నాకీ అవకాశం కల్పించిన నిర్వాహకులకు మరోసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో వ్యవసాయ రంగంలోని వివిధ విభాగాలకు చెందిన నిపుణులు నేను పైన ఉదహరించిన అంశాలన్నింటిపైనా దృష్టి సారించి, కూలంకషంగా చర్చించగలరని, ఈ రంగంలో మనం నిత్యం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యల్లో కొన్నింటికైనా చక్కటి పరిష్కార మార్గాలు సూచించగలరని ఆశిస్తూ, నా ప్రసంగాన్ని ఇంతటితో ముగిస్తున్నాను.

జైహింద్

(2007 మే 8న అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో జరిగిన ప్రపంచ వ్యవసాయ సదస్సులో ముఖ్యమంత్రి కీలకోపన్యాసం)



అసెంబ్లీలో చివరి ప్రసంగం

ఐదేళ్ల పరిపాలన తర్వాత రెండోసారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి శాసనసభా సమావేశాల్లో ప్రసంగించారు. గత ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, వచ్చే ఐదేళ్లలో ప్రాధాన్యతాంశాలను ఆయన సభకు తెలిపారు. శాసనసభలో ఆయన చివరి ప్రసంగపాఠం ఇది. . .

"గడిచిన ఐదు సంవత్సరాలలో మేము చేసిన మేలు, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు సంతృప్తి చెందారు. కాబట్టే. . . ఓకే.. గో ఎహెడ్ అన్నారే కానీ వెరీగుడ్ అనలేదు'. అయినా మేం ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి, వారి సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తాం. మాట తప్పం. మడమ తిప్పం."

"ఈ అయిదు సంవత్సరాలలో ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి మేలు జరగాలి. మంచి మేలు జరిగే విధంగా మనం ప్రయత్నం చేయాలి. మంచి చట్టాలు తీసుకురావాలి. ప్రజా సమస్యలు ఈ సభ

ద్వారా ప్రస్తావించబడాలి. ప్రభుత్వం దానికి స్పందించి తగు విధమైన జవాబులివ్వాలి. గత ఐదేళ్లలో మేం ప్రజలకిచ్చిన మేలు కానీ, అభివృద్ధి కానీ బాగా ఉన్నాయా..? లేదా..? వారికి సంతృప్తికరమైన స్థాయిలో ఉన్నాయా..? లేదా వారిచ్చిన అధికారాన్ని, అధికారంలో ఉన్న ప్రభుత్వం దుర్వినియోగం చేసింది..? అన్న విషయాల్ని ప్రజలు చాలా నిశితంగా విమర్శిస్తారు. విశ్లేషణ చేస్తూ ఉంటారు. ఏ ఒక్కరోజూ ఏ ఒక్కరైనా ప్రజలను 'we just can't take them granted' వారేదో చూడలేదులే, వారు గమనించలేదులే అని చెప్పి అనుకుని ఏదైనా చిన్నా, పెద్దా పొరపాటు చేస్తే, తగు విధమైన జవాబు చెప్పే అవకాశం వారికి కేవలం ఈ అయిదు సంవత్సరాలప్పుడే వస్తుంది. నిజంగా ప్రజాస్వామ్యంలో ఉన్న ఒక అత్యంత గొప్ప విషయం ఏమిటంటే, సామాన్య ప్రజలందరికీ కూడా, సమాజంలో ఉన్న అత్యంత పేదవాడికి కూడా, అత్యంత ధనవంతుడికీ కూడా ఏ విధంగా ఒక ఓటు ఉందో, చదువుకున్నవాడికీ, చదువు లేని వాడికీ కూడా అదే విధంగా ఓటు బలం ఉంది.

గడిచిన ఐదేళ్లలో మా పరిపాలనలో చిన్నా పెద్దా లోటుపాట్లు ఏ ఒక్కచోట ఉన్నా చాలా జాగ్రత్తగా పరిశీలించి, పరీక్షించి మరింత మేలైన ప్రభుత్వం ఇవ్వమని, మాకు ఇవాళ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పు ఇది.

అభివృద్ధి ఓకే చేశారు. బాగానే చేశారు. సంక్షేమం కూడా బాగానే చేశారు. కానీ మరింత వేగవంతంగా జరగాలి. మరింత ఎక్కువగా సంక్షేమం జరగాలి. ఏ ఒక్కచోటా కూడా డెలివరీ సిస్టమ్‌లో ఏ చిన్న పొరపాటూ జరగకూడదు. ట్రాన్స్‌పరెంట్‌గా ప్రభుత్వం ఉండాలి. ఎక్కడ, ఏ లెవల్‌లో అవినీతి జరిగినా అది తప్పవుతుంది.

సాచ్యురేషన్ కాన్సెప్ట్ తీసుకున్నాం. రేషన్‌కార్డుల్లో కానివ్వండి. ఇల్లులేని ఏ ఒక్కరికీ ఇల్లు ఇవ్వడంలో కానివ్వండి. తెల్లరేషన్ కార్డు ఏ ఒక్కరికైనా కూడా వారికి అదే అర్హతగా గుర్తించి, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకూ అందేటట్టు చేశాం. ప్రతిదీ సాచ్యురేషన్ కాన్సెప్ట్‌లో మేలైన డెలివరీ సిస్టమ్ ఏర్పాటు చేశాం.

పేదవాడు ఓటు వేసినా, వేయకపోయినా, పేదవాడికో పార్టీ అంటగట్టి, పార్టీ పేరుతో తనకు కావాల్సిన మేలు ఇవ్వకుండా పోతే పాపమవుతుంది. ఈ విధమైన పరిస్థితి ఉండకూడదనే ఆలోచన చేసే సాచ్యురేషన్ కాన్సెప్ట్ తీసుకువచ్చాం. ఇల్లు లేని వాడికి ఇల్లు వస్తే సంతోషిస్తారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రం దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. ఉపాధి హామీ పథకం కింద ఇస్తున్న కూలీ రేటును ఇటీవల 100 రూపాయలు చేశాం. నూట ఇరవై రూపాయలు చేసే ప్రయత్నం చేస్తున్నాం.

జాతీయ ఉపాధి హామీ పథకంలో బాధ్యత ఉండేలా జాగ్రత్త తీసుకున్నాం. గ్రామ స్థాయిలో కూడా బాధ్యత ఉండేటట్టుగా సోషల్ అడిట్ ఏర్పాటు చేశాం. ఎంత చిన్న ఫిర్యాదు వచ్చినా గట్టి చర్యలు తీసుకుంటున్నాం. ఇతర రాష్ట్రాల వాళ్లు మన రాష్ట్రానికి వచ్చి మనల్ని మోడల్‌గా తీసుకుంటున్నారు.

గడచిన ఐదేళ్లలో యూనివర్సిటీలు తెచ్చాం. మెడికల్ కాలేజీలు పెట్టాం. రాజీవ్ ట్రిపుల్ ఐటీ పెట్టాం. ప్రత్యేకంగా గ్రామాల్లో ఉన్న పేద విద్యార్థులకు పోటీ పరీక్షల్లో అవకాశాలు రాకుండా పోతున్నాయి. సరైన శిక్షణ లేకపోవడం వల్ల ఎంసెట్ వంటి పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేకపోతున్నారు. గ్రామీణ పిల్లలకూ కార్పొరేట్ విద్యనందించాలని భావించే రాష్ట్రంలో మూడు చోట్ల ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశాం. ప్రతి సంవత్సరం ఒక్కో ట్రిపుల్ ఐటీలో 2200 మంది పిల్లలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు పైగా ఖర్చు పెట్టి విద్య నేర్పుతున్నాం. రాష్ట్రంలో 'రాజీవ్ ట్రిపుల్ ఐటీ'ల్లో ఏటా 6600 మంది విద్యార్థులు చదువుతున్నారు.

వ్యవసాయరంగంలో మరిన్ని వేగవంతమైన ఫలితాలు సాధించాలి. ఇందుకు అనుగుణంగా సహకార వ్యవసాయ విధానాన్ని తీసుకువస్తాం. చైనా, ఇజ్రాయిల్‌లో సహకార వ్యవసాయ విధానం చేపట్టి విజయాలు సాధించారు. మనం కూడా వాటి ద్వారా సత్ఫలితాలు పొందాలి. ప్రయోగాత్మకంగా 40 నుంచి 50 గ్రామాల్లో సహకార వ్యవసాయ విధానం అమలు చేస్తాం. ఈ ప్రైవేట్ ప్రాజెక్టుల్లో భాగంగా ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఐదు నుంచి పది కోట్ల రూపాయలు సాయం అందజేస్తుంది. ఈ ప్రాజెక్ట్ అమలపై అన్ని పార్టీలతో చర్చిస్తాం.

సేద్యపు నీటి రంగానికి ప్రాధాన్యం ఈసారి కొనసాగిస్తాం. 1.76 లక్షల కోట్ల వ్యయంతో 81 ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించాం. ఈసారి కూడా భగవంతుడు కరుణిస్తాడు.

సత్యమేవజయతే. . . అంటే సత్యం ఒకటే జయిస్తుందని కాదు. ఇంకొంచెం గట్టిగా ఆలోచిస్తే సత్యం మటుకే జయిస్తుందని అనుకోవాలి.

Ultimately truth prevails ఎవరు ఎన్ని రకాలుగా మాట్లాడినా, truth prevails".

మీడియా మిత్రుడు వై.యస్.

ముఖ్యమంత్రిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి ఐదేళ్లలో మీడియా మిత్రుడిగా ఎదిగారు. పత్రికలకు, న్యూస్ ఛానళ్లకు ఎంతో విలువనిచ్చే డాక్టర్ రాజశేఖరరెడ్డి... వార్తలను క్షుణ్ణంగా చదివేవారు. నేటి యుగంలో మీడియాకు ఎంత ప్రాధాన్యం ఉందో గుర్తించిన డాక్టర్ రాజశేఖరరెడ్డి. . ప్రతి విషయాన్ని పంచుకునేవారు. తన ప్రాధాన్యతలను, సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాల్సిందిగా కోరే అలవాటు డాక్టర్ వైయస్‌ది.

ముఖ్యమంత్రిగా డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి ఎంత చిత్తశుద్ధి గలవారో ఆయన చివరి రోజులు షెడ్యూలు గమనిస్తే అర్థమవుతుంది. రెండోసారి అధికారం చేపట్టాక తొలిసారి జరుగుతున్న శాసనసభ సమావేశాలు దాదాపు నెలరోజులపాటు సుదీర్ఘంగా జరిగాయి. ఈ కాలంలో ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి డాక్టర్ వైయస్‌ది. "ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టాం. . ప్రజలందరికీ చేరుతున్నాయా. . .?" ఇదే ప్రశ్న అధికారులను తరచుగా అడిగేవారు ఆయన. అవకాశం వచ్చిన ప్రతీసారి గ్రామాల్లోనే నేరుగా పర్యటించి ప్రజల బాగోగులు, కార్యక్రమాల అమలు గురించి తెలుసుకునేవారు. అటువంటి ముఖ్యమంత్రి నెల రోజుల శాసనసభ సమావేశాల కారణంగా ఎక్కడికి వెళ్లలేకపోయారు. అందుకే సుదీర్ఘ కాలం పాటు జరిగిన సమావేశాలు ముగిసిన తెల్లవారే రచ్చబండ కార్యక్రమానికి బయలుదేరారు. సాధారణంగా ఊపిరి సలుపని సమావేశాల తర్వాత ఎవరైనా విశ్రాంతి తీసుకోవాలని భావిస్తారు. కానీ, డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి మాత్రం అందుకు భిన్నం. ప్రతీ క్షణం ప్రజల మధ్యలోనే గడపాలనీ భావించే ఆయన. . ., మంత్రివర్గ సహచరులు, సీనియర్లు విశ్రాంతి తీసుకోవాలని కోరినా. . . ఆగలేదు. ప్రజల మధ్యలోనే తనకు తృప్తి లభిస్తుందని చెప్పి ముందుకు వెళ్లారు.

చివరిసారిగా డాక్టర్ రాజశేఖరరెడ్డి ఆగష్టు 27న శాసనసభలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వేర్వేరు విషయాలను ప్రస్తావించారు. సంక్షేమ కార్యక్రమాలను, రాజకీయాలను, ఎన్నికలను ఇలా చాలా అంశాలపై మాట్లాడారు. ఆయన చివరి మీడియా సమావేశం వివరాలివి. విలేకరులతో సరదాగా మాట్లాడిన డాక్టర్ రాజశేఖరరెడ్డి. . . అన్ని విషయాలపై నవ్వుతూ స్పష్టంగా, సూటిగా జవాబిచ్చారు. తన అభిప్రాయాలను నిర్మోహమాటంగా వివరించారు.

మంత్రివర్గ విస్తరణపై

"మంత్రివర్గ విస్తరణ నవంబర్‌లో ఉంటుందని నేను అనలేదు. విస్తరణ ఉండొచ్చని మాత్రమే నేను అన్నాను. మంత్రివర్గంలో ఎమ్మెల్సీలకు అవకాశం ఉండదు. ఇందులో రోశయ్య వంటి వారికి మాత్రం మినహాయింపు ఉంటుంది. వై.యస్. వివేకానందరెడ్డి సమర్థుడు మంత్రి పదవి ఇవ్వాలని జగన్మోహన్‌రెడ్డి కోరినా. . . మేం సమ్మతించలేదు. అందరికి ఒకే రూలు. ఒకే ఇంట్లో అన్ని పదవులు కేటాయించడం బాగుండదు కదా."

తిరుమల తిరుపతి దేవస్థానంపై

"తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో అంత సమస్య ఏమీ లేదు. ఒకటి రెండు సంఘటనలను మొత్తం వ్యవస్థకు ఆపాదించలేం. టిటిడి బోర్డును రద్దు చేసే అవకాశం లేదు. దీనిపై ఎవరూ మాట్లాడవద్దని చెప్పా"

ఎన్నికలపై

"ఈ సారి ఎన్నికలు ముగిసిన వెంటనే రాజకీయాలపై దృష్టి సారిస్తాం. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాం. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ 273 సీట్లను గెలుస్తుంది. మన రాష్ట్రం నుంచి 42 ఎంపీ సీట్లలో కాంగ్రెస్‌దే విజయం. ఎంఐఎం పార్టీ మాతోనే ఉంటుంది. ఇందులో ఒకటి రెండు సీట్లు వారికి వస్తాయి. ఆ పార్టీకి వస్తే మాకు వచ్చినట్టే. ఇందులో అనుమానం ఏమీ లేదు. ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన లోటుపాట్ల కారణంగా కొన్నిచోట్ల ప్రతికూల ఫలితాలు వస్తాయి."

ఇతర రాష్ట్రాలపై

"పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మాకు ఆదర్శం కాదు. అక్కడున్నది నిరంకుశత్వం లాంటిది. ఆ విధానాలు సరైనవి కావు. మా ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం. పేదల అభివృద్ధికి పాటు పడే ప్రభుత్వం".

వందరోజుల పాలనపై

"రెండోసారి అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తయింది. అయినా వందరోజుల పండుగ చేసుకోడానికి మేం ఏమైనా సినిమా వాళ్లమా..?"

మహిళా రిజర్వేషన్లపై

"పంచాయితీల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ ప్రకటించిన నిర్ణయం స్వతంత్ర భారతావని చరిత్రలో ఓ సంచలనం. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నేను స్వయంగా సిఫార్సులు పంపించాను. అవి సద్వినియోగం కావడం సంతోషకరం. పంచాయితీల్లో ప్రస్తుతమున్న 33 శాతం రిజర్వేషన్లను 50 శాతానికి పెంచడానికి శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగంలోని 243డి అధికరణను సవరిస్తారు"

రచ్చబండ కార్యక్రమంపై

"సెప్టెంబర్ రెండో తేదీ నుంచి రచ్చబండ కార్యక్రమం ద్వారా ఆకస్మికంగా గ్రామాల్లో పర్యటిస్తా. ఏ జిల్లాకు వెళ్లేది ముందురోజు చెబుతా. ఊరి పేరును మాత్రం ఉదయం ఐదు గంటలకు వెల్లడిస్తా. అక్కడ అమలవుతున్న కార్యక్రమాల గురించి తెలుసుకుంటా. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షిస్తా"

దొడ్డుబియ్యంపై

"జనాభాలో 80 శాతం మంది తినే అన్నం అందరూ తినడం నామోషీ కాదు. పైగా ఆరోగ్యానికి కూడా మంచిది. నేను స్వయంగా పాటిస్తున్నా. ముఖ్యమంత్రి, మంత్రులు కూడా తింటున్నారు అని చెప్పేందుకు ప్రయత్నిస్తా. దాన్ని కూడా తప్పుపడుతున్నారు. అది సరైంది కాదు. ఒక మంచి పనిని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలి."

మీడియాతో వైయస్ చివరి మాట

సెప్టెంబర్ 2, 2009న ఆయన చిత్తూరు జిల్లాలో తలపెట్టిన రచ్చబండ కోసం ఉదయం హెలికాప్టర్‌లో బయలుదేరారు. చివరిక్షణంలో ఎదురొచ్చిన ఒక మీడియా ప్రతినిధితో రచ్చబండ కార్యక్రమం ఉద్దేశ్యమేంటో వివరించారు. ఆయన చివరి క్షణం వరకు ప్రజాసంక్షేమానికే పాటుపడ్డారన్న దానికి ఈ వాక్యాలే అక్షర రుజువులు.

"నేను ఏ గ్రామానికి వస్తున్నానో ముందే చెబితే అక్కడి అధికారులు లోపాలు సరిచేసి జాగ్రత్త పడతారనే ఉద్దేశ్యంతో పర్యటన రోజు ఉదయం మాత్రమే నేను వెళ్లే గ్రామం పేరు తెలియజేస్తా. ఆయా గ్రామాల్లో ప్రజలతో నేరుగా సమావేశమవుతా. గ్రామాల్లో సరఫరా వ్యవస్థలు సరిగా పని చేస్తున్నాయా...? లేదా..? అన్నది స్వయంగా తెలుసుకుంటా. ఇప్పుడొచ్చిన కరవుకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉన్నాయా అన్నది వాకబు చేస్తాను. సమస్యలు అంటే... పనులు లేకపోవడం గానీ, రైతులకు సంబంధించి వర్షాలు లేకపోవడం వంటివి. రేషన్‌కార్డులు అందరికీ ఉన్నాయా..? అర్హులకు పింఛన్లు అందుతున్నాయా..? ఇళ్లు రాని వారు ఎవరైనా ఉన్నారా..? అన్నది తెలుసుకుంటా. ఎవరికైనా పథకాలు అందుకుంటే వారి కి అందేలా చూస్తాను. రాష్ట్రంలోని 20 వేల గ్రామాలకు నేను వెళ్లలేను కాబట్టి నెలలో రెండు, మూడు

రోజులు... మూడు, నాలుగు గ్రామాల్లో పర్యటిస్తే వారి సమస్యలేంటన్నది తెలుసుకునే అవకాశముంది. ఇంత పెద్ద ఎత్తున చేపడుతున్న కార్యక్రమాల్లో ఏమైనా లోపాలుంటే తెలుసుకుని వాటిని సరిదిద్దడానికి చర్యలు తీసుకుంటాం."

(ఈ మాటలు పూర్తి చేనస్తానే కారెక్కిన ముఖ్యమంత్రి బేగంపేట ఎయిర్‌పోర్టుకి వెళ్లి 'రచ్చబండ' కార్యక్రమం కోసం హెలికాప్టర్‌లో చిత్తూరు జిల్లాకు బయలు దేరారు. ఆ హెలికాప్టర్ ప్రమాదానికి గురికావడంతో ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి, వెంట ప్రయాణిస్తున్న ఆయన కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం, సిఎస్ఓ శ్రీ వెస్లీ, పైలట్ శ్రీభాటియా, కోపైలట్ ఎస్. ఎన్. రెడ్డి దుర్మరణం పాలయ్యారు.)



రాజశేఖర ప్రస్థానం